




# తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






హైదరాబాద్ సంపుటి:05 సంచిక :242 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 08 - మార్చి - 2026

## క్రికెట్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్ - టీ20 వరల్డ్ కప్ ఫైనల్ కోసం ప్రత్యేక రైలు



అహ్మదాబాద్‌లో టీ20 ఫైనల్ మ్యాచ్

భారత్ య్యూ న్యూజిలాండ్ మ్యాచ్‌ను చూడటానికి ఆసక్తి కనబరుస్తున్న క్రికెట్ అభిమానులు

ప్రత్యేక రైలు నడపనున్న రైల్వే శాఖ

ఢిల్లి : అహ్మదాబాద్ వేదికగా టీ20 వరల్డ్‌కప్ ఫైనల్‌లో టీమిండియా , న్యూజిలాండ్ తలపడబోతున్నాయి. ఆదివారం జరగనున్న ఈ నిర్ణయాత్మక పోరును చూడటానికి క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఫైనల్ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించడానికి అహ్మదాబాద్ వెళ్లేందుకు సిద్ధమౌతున్నారు క్రికెట్ అభిమానులు. మిగతా..2లో

## లొంగిపోయిన 130 మంది మావోయిస్టులు..



తెలంగాణ పోలీసులు ముందు 721 మంది మావోయిస్టులు లొంగిపోయారు.

ప్రస్తుతం తెలంగాణ నుంచి 7 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

హైదరాబాద్, మార్చి 7: తెలంగాణలో మావోయిస్టుల లొంగుబాటు పరంపర కొనసాగుతోంది. ఇప్పటి వరకు తెలంగాణ పోలీసులు ముందు 721 మంది మావోయిస్టులు లొంగిపోయారు. మిగతా..2లో

## దంచికొడుతున్న ఎండలు..



- ఎండల తీవ్రత, ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్న పరిస్థితి.
- పలు జిల్లాల్లో 36 నుంచి 40 డిగ్రీల మధ్య గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

హైదరాబాద్, మార్చి 7: తెలంగాణలో మార్చి మొదటి వారం నుంచే ఎండలు దంచికొడుతున్నాయి. ఎండల తీవ్రత, ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్న పరిస్థితి. ఉదయం11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయట తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని భారత వాతావరణ విభాగం అధికారులు కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 34 నుంచి 40 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. పలు జిల్లాల్లో 36 నుంచి 40 డిగ్రీల మధ్య గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఈరోజు భద్రాచలం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## సోషల్ మీడియా వల్ల మహిళలపై

# వేధింపులు పెరిగాయి

- మహిళల భద్రత కోసం చట్టాలు చేయడమే కాదు అమలు చేయాలన్న ముఖ్యమంత్రి
- ప్రజా ప్రభుత్వంలో అన్ని పథకాలు మహిళల పేరు మీదే అమలు చేస్తున్నామని వెల్లడి
- రాష్ట్ర అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమన్న రేవంత్ రెడ్డి



వివరాలు 2లో..

హైదరాబాద్: సోషల్ మీడియా వల్ల మహిళలపై వేధింపులు పెరిగాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల భద్రత కోసం కేవలం చట్టాలు చేయడం మాత్రమే కాదని వాటిని అమలు చేసి తీరాలని అన్నారు. మహిళల భద్రత కోసం పురుషులు ముందుకు రావాలనే సందేశంతో తెలంగాణ పోలీసు మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి మాట్లాడుతూ,

## కర్ణుడు కాదు

## కుంభకర్ణుడు,మహాక్రూరుడు

- రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఆగ్రహం
- పేదల గుండెల మీద తన్నే దుర్మార్గుడని ఆగ్రహం
- రేవంత్ రెడ్డి కర్ణుడే అయితే రైతుబంధు ఎందుకు వేయడం లేదని ప్రశ్న
- హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చుతున్నారన్న హరీశ్ రావు

హైదరాబాద్: తాను కర్ణుడిలాంటి వాడినన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. చొప్పదండి నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కర్ణుడు కాదని, కుంభ కర్ణుడని ఎద్దేవా చేశారు. తనను తాను కర్ణుడితో పోల్చు కుంటున్న ముఖ్యమంత్రి



2లో

మహాక్రూరుడు అని మండిపడ్డారు. కర్ణుడు మాటతప్పని వాడని, తన కవచ కుండలాలను కూడా దానం చేసిన త్యాగధనుడని అన్నారు.

## బెంగాల్ పర్యటనలో ప్రొటోకాల్ వైఫల్యం.. మమత ప్రభుత్వంపై రాష్ట్రపతి అసంతృప్తి



2

- పశ్చిమ బెంగాల్ పర్యటనలో తనకు ఎదురైన చేదు అనుభవాలపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.
- బెంగాల్ పర్యటనలో ప్రొటోకాల్ వైఫల్యం.. మమత ప్రభుత్వంపై రాష్ట్రపతి అసంతృప్తి

## సరైన పాలసీలు, విజన్‌తో- ఎలక్ట్రిక్ మొబిలిటీలో

## చైనాతో భారత్ పోటీ పడగలదు

- చైనా గురించి కీలక వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ
- ఎలక్ట్రిక్ మొబిలిటీలో చైనాతో భారత్ పోటీ పడగలదన్న కాంగ్రెస్ అగ్రనేత



ఢిల్లి : సరైన విధానాలు, విజన్‌తో భారత్ ఎలక్ట్రిక్ మొబిలిటీలో చైనాతో పోటీ పడగలదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలిపారు. యుద్ధాలు ఎక్కువగా చైనా ఆధిపత్యం చెలాయించే బ్యాటరీ ఆప్టిక్స్, ఎలక్ట్రిక్ మోటార్లు (సాంకేతికత) వైపునకు వేగంగా మారుతున్నాయని అన్నారు. కేరళ తిరువనంతపురంలోని టెక్నో పార్క్‌లో ఐటీ ఉద్యోగులతో జరిగిన సమావేశంలో ఈ మేరకు రాహుల్ వ్యాఖ్యానించారు. అలాగే రష్యా- ఉక్రెయిన్ యుద్ధం, ఇరాన్- యూఎస్, ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న వివాదాలను ఈ సందర్భంగా రాహుల్ ప్రస్తావించారు. "మీరు ఉక్రెయిన్‌కు వెళ్లి యుద్ధభూమిలో ఏమి జరుగుతుందో చూస్తే అసలు విషయం తెలుస్తుంది. సర్క్యులర్ మోషన్‌లో డ్రోన్లు విరుచుకుపడుతున్నాయి. ఇరాన్‌లో సైనికులు బ్యాటరీ ఆప్టిక్స్, ఎలక్ట్రిక్ మోటారుపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. ఈ సాంకేతికతలపై చైనా ఆధిపత్యం చెలాయిస్తోంది. అయితే సరైన విధానాలు, విజన్‌తో భారత్ ఎలక్ట్రిక్ మొబిలిటీ సర్క్యులర్ మోషన్‌లో చైనాతో పోటీ పడగలదు" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మిగతా..2లో

## శ్రీలంకలో ఇరాన్ నౌకపై అమెరికా దాడి

## భారత్‌ది సరైన నిర్ణయమేనన్న జైశంకర్

- ఢిల్లీలోని రైసినా డైలాగ్‌లో పాల్గొన్న కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్
- ఆ విషయంలో భారత్ సరైన నిర్ణయమే తీసుకుందన్న జైశంకర్



ఢిల్లి : ఇటీవల శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధ నౌక ఐరిస్- దేనా జలాంతర్గామిపై అమెరికా దాడి చేసి దానిని ముంచేసింది. ఈ ఘటనపై కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ తొలిసారి స్పందించారు. దిల్లీలోని రైసినా డైలాగ్‌లో జైశంకర్ మాట్లాడుతూ విశాఖపట్నంలో జరిగిన ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్), మిలాన్ 2026కు వచ్చిన పలు ఇరాన్ యుద్ధ నౌకలు అనుకోకుండా యుద్ధ ప్రభావానికి గురయ్యాయని ఆయన అన్నారు. అవి యుద్ధంలో పాల్గొనడానికి రాకపోయినా ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వల్ల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయని ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే తిరిగి వెళ్తుండగా ఐరిస్ లావన్ అనే మరో నౌకలో సాంకేతిక సమస్య తలెత్తిందని పేర్కొన్నారు.

### మానవతా దృక్పథంతో

అదే సమయంలో ఐరిస్ లావన్ అనే మరో నౌక తిరిగి వెళ్తుండగా మిగతా..2లో

## జగన్ మద్య నిషేధం హామీ వెనుక కథ వేరే ఉంది



2

- ప్రజలను వంచించడానికే ఆ హామీ అన్న లోకేశ్
- ప్రతి నెల రూ. 100 కోట్ల ముడుపులు అందాయని ట్వీట్
- రూ. 3,500 కోట్ల లాండరింగ్ జరిగిందన్న లోకేశ్

అమరావతి : గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై ఏపీ మంత్రి నారా లోకేశ్

## అనేక దేశాల అభివృద్ధిలో

# భారతీయుల పాత్ర ఉంది

## ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం

- భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దిల్లీలో 'రైసినా డైలాగ్' సదస్సు
- భవిష్యత్తులో అనేక దేశాలకు విద్యుత్ ఇస్తాం:
- ప్రపంచ అత్యుత్తమ కంపెనీల్లో పనిచేసే వారిలోనూ మన వాళ్లే ఎక్కువగా ఉన్నారని సీఎం అన్నారు.



అమరావతి : సంస్కరణల వల్లే మన దేశం అభివృద్ధి చెందుతుందని, ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు కనిపిస్తారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దిల్లీలో భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ- అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రైసినా డైలాగ్-2026' సదస్సులో ఆయన పాల్గొన్నారు. 'సాంకేతికత -సుపరిపాలన' భవిష్యత్తు అంశాలపై చంద్రబాబు కీలక ఉపన్యాసం చేశారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ అనేక విషయాల్లో కేంద్రంతో కలిసి ముందుకెళ్తున్నట్లు తెలిపారు. మిగతా..2లో

## చంద్రబాబు పాపులేషన్ పాలసీపై షర్మిల సెటైర్

- చంద్రబాబు జనాభా విధానంపై వైఎస్ షర్మిల వ్యంగ్యం
- ఉన్న పిల్లలకే దిక్కులేదు.. ఇప్పుడు ముగ్గురు ఎందుకని ప్రశ్న
- నిరుద్యోగులు ఆటోలు, ట్యాక్సీలు నడుపుకుంటున్నారని ఆవేదన
- రాష్ట్ర అప్పులు 12 లక్షల కోట్లకు చేరాయని మండిపాటు



2లో

మొదటి పేజి తరువాయి

## జగన్ మద్య నిషేధం హామీ వెనుక కథ వేరే ఉంది

ఎక్స్ వేదికగా విరుచుకుపడ్డారు. 2019 ఎన్నికల సమయంలో జగన్ ఇచ్చిన 'మద్య నిషేధం' హామీ వెనుక అసలు కథ వేరే ఉందని, ఆ హామీ కేవలం ప్రజలను వంచించడానికేనని లోకేశ్ ఆరోపించారు. ఒక ప్రముఖ ఆంగ్ల పత్రికలో వచ్చిన కథనాన్ని ఆధారంగా చేసుకుని, గత ఐదేళ్లలో జరిగిన అవినీతి చిట్టాను ఆయన బయటపెట్టారు. ఈ మేరకు జాతీయ మీడియాలో వచ్చిన కథనాల క్లిప్పింగ్ లను కూడా లోకేశ్ తన ట్వీట్ లో పంచుకున్నారు. మద్యం వ్యాపారం ద్వారా ప్రతి నెలా సుమారు వంద కోట్ల రూపాయల మేర ముడుపులు అందాయని, మొత్తంగా 3,500 కోట్ల రూపాయల మేర మనీ లాండరింగ్ జరిగిందని లోకేశ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇప్పటికే 1,048 కోట్ల రూపాయల నగదు లావాదేవీల జాడను వెలికితీసిందని గుర్తుచేశారు. ఒకవైపు ముఖ్యమంత్రి హోదాలో జగన్ మద్య నిషేధం గురించి ప్రసంగాలు చేస్తుంటే, మరోవైపు ఆయన అనుచరులు అక్రమ మద్యం ద్వారా వేల కోట్లు గడించారని మండిపడ్డారు. ఈ క్రమంలో వేలాది పేద కుటుంబాలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా చితికిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ ప్రజలకు ఈ దోపిడీపై సమాధానం చెబుతారా లేక మౌనంగా ఉండిపోతారా అంటూ జగన్‌కు లోకేశ్ సూటి ప్రశ్న సంధించారు.

## చంద్రబాబు పాపులేషన్ పాలసీపై షర్మిల సెటైర్

అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు జనాభా నియంత్రణ ఎత్తివేత, ఎక్కువ మంది పిల్లలను కనడంపై అసెంబ్లీలో చేసిన ప్రకటన పట్ల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యంగ్యంగా స్పందించారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న యువతకు సరైన ఉపాధి అవకాశాలు లేక ఇబ్బంది పడుతుంటే, ఇప్పుడు ముగ్గురు పిల్లలను కనమని చెప్పడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. "చంద్రబాబు పాపులేషన్ పాలసీ హాస్యాస్పదం. ఉన్న బిడ్డలకే దిక్కులేదు... ఇప్పుడు ముగ్గురు పిల్లలను కనాలా మీరిచ్చే బోడి 25 వేల కోసం మూడో బిడ్డను కనమంటారా ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆటోలు తోలుకుంటూ, ట్యాక్సీ డ్రైవర్లుగా బ్రతుకుతున్నారు. రాష్ట్రంలో మీరిచ్చిన హామీలు అమలు కాలేదు. మీరు, జగన్ గారు కలిసి రాష్ట్రాన్ని 12 లక్షల కోట్ల అప్పుల కుప్ప చేశారు. సంక్షేమ పథకాలకు నిధులు లేవు. ఉద్యోగుల జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. ఆరోగ్య శ్రీ పథకానికి 3 వేల కోట్లు, ఫీజు రీయింబర్స్ పథకానికి 6 వేల కోట్లు బకాయిలు పెట్టారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో 15 వేల కోట్ల విద్యుత్ చార్జీల భారం మోపారు. మాఫియాలు చేసుకుంటూ, రాష్ట్రాన్ని దోచుకుంటూ... బిడ్డలను కనమని చెబితే ఎలా చంద్రబాబు గారూ" అంటూ షర్మిల ధ్వజమెత్తారు.

### బెంగాల్ పర్యటనలో ప్రొటోకాల్ వైఫల్యం..
## మమత ప్రభుత్వంపై రాష్ట్రపతి అసంతృప్తి

ఢిల్లీ : పశ్చిమ బెంగాల్ పర్యటనలో తనకు ఎదురైన చేదు అనుభవాలపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బెంగాల్‌లో నిర్వహించాల్సిన అంతర్జాతీయ ఆదివాసీ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై ఆమె మండిపడ్డారు. శనివారం సిలిగురిలో జరిగిన 9వ అంతర్జాతీయ సంతాల్ మహాసభలో పాల్గొన్న సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

**అధికారిక స్వాగతం కరువు..**

రాష్ట్రపతి హోదాలో పర్యటనకు వచ్చినప్పుడు నియమావళి (ప్రొటోకాల్) ప్రకారం ముఖ్యమంత్రి లేదా రాష్ట్ర కేబినెట్‌లోని సీనియర్ మంత్రులు స్వాగతం పలకాల్సి ఉంటుంది. అయితే, శనివారం సిలిగురి చేరుకున్న రాష్ట్రపతికి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నుంచి గానీ, ఇతర మంత్రుల నుంచి గానీ ఎలాంటి అధికారిక స్వాగతం లభించలేదు. కనీసం ఒక్క మంత్రి కూడా అక్కడ హాజరు కాకపోవడం గమనార్హం. అలాగే తాను ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిన అంతర్జాతీయ ఆదివాసీ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై రాష్ట్రపతి ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, సభా ప్రాంగణానికి వస్తున్న ప్రజలను అడ్డుకోవడంపై ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుపై అసంతృప్తి ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై తనకు ఎలాంటి వ్యక్తిగత ద్వేషం లేదని ముర్ము స్పష్టం చేశారు. మమతను తన 'సోదరి'గా అభివర్ణిస్తూ, ఈ విషయంలో తాను ఎటువంటి పంతాలకు పోవడం లేదని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తి పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## లొంగిపోయిన 130 మంది మావోయిస్టులు..

మావోయిస్టుల నుంచి పోలీసులు ఇప్పటి వరకు 266 ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి 7 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట 130 మంది మావోయిస్టులు లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. 124 తుపాకులు, 5205 తూటాలతో సహా మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. మావోయిస్టులు సరెండర్ చేసిన ఆయుధాలలో 20, 303 రైఫిళ్లు18, 33 ఇతర తుపాకులు ఉన్నాయి. లొంగిపోయిన వారిలో దేవ్‌జీ, బడే చొక్కారావు గన్‌మెన్లు కూడా ఉన్నారు. ఇక, లొంగిపోయిన వారికి తెలంగాణ ప్రభుత్వం నగదు బహుమతి ఇస్తోంది.

**తెలంగాణ ప్రభుత్వ పునరావాస విధానం**

తెలంగాణ ప్రభుత్వం జనజీవన స్రవంతిలో కలిసిపోయిన డివిజనల్ కమిటీ సభ్యులకు ఐదు లక్షల రూపాయలు, ఏరియా కమిటీ సభ్యుల కు నాలుగు లక్షల రూపాయలు, పార్టీ సభ్యుల కు లక్ష రూపాయలు నగదు బహుమతి ప్రకటించింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం ఆయుధాలతో సహా జనజీవన స్రవంతిలో కలుస్తున్న క్యాడర్లకు అదనంగా ప్రోత్సాహకాలు అందనున్నాయి.

### సోషల్ మీడియా వల్ల మహిళలపై
## వేధింపులు పెరిగాయి: సీఎం రేవంత్ రెడ్డి

గతంలో మహిళలపై వేధింపులు పట్టణాలకే పరిమితమయ్యేవని ఇప్పుడు వాటి పరిధి పెరిగిందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని పథకాలు మహిళల పేరు మీదే అమలు చేస్తున్నామని వెల్లడించారు. మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీలో వెయ్యి బస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, అందుకే వారి ప్రతిభను గుర్తించి తమ ప్రభుత్వం మహిళలకు తగిన ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. హైటెక్ సిటీ వంటి ఖరీదైన ప్రాంతం పక్కన మహిళా ఉత్పత్తుల విక్రయం కోసం ఇందిరా మహిళా స్టాల్స్‌కు స్థలం కేటాయించినట్లు తెలిపారు. గ్రామీణ మహిళల ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేస్తూ, వారి ఉత్పత్తులను ఈ-కామర్స్ సంస్థ అమెజాన్ ద్వారా విక్రయించేలా ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. తెలంగాణను అగ్రస్థానంలో నిలపడంలో మహిళల కృషి ఎంతో ఉందని అన్నారు. మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వారికి అన్ని వేళలా అండగా ఉంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

## కర్ణుడు కాదు కుంభకర్ణుడు,మహాక్రూరుడు

కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల గుండెల మీద తన్నే దుర్మార్గుడని అన్నారు. రేవంత్ రెడ్డి కర్ణుడిలాంటి వాడే అయితే రైతు బంధు ఏది, ఇళ్లు కూలగొట్టి విధ్వంసం సృష్టించడం ఎందుకని నిలదీశారు. కేసీఆర్ వ్యవసాయాన్ని పండుగలా మారిస్తే రేవంత్ రెడ్డి రైతుబంధు ఎగ్గొట్టారని మండిపడ్డారు. 24 గంటల విద్యుత్, ఆరు గ్యారెంటీ హామీల అమలు ఎక్కడ అని ప్రశ్నించారు. కేసీఆర్ అభివృద్ధికి కేరాఫ్ అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం విధ్వంసానికి కేరాఫ్ అని విమర్శించారు. రేవంత్ రెడ్డికి విమర్శలు చేయడంపై ఉన్న దృష్టి రైతుల కష్టాల మీద లేదని అన్నారు. తొమ్మిదిన్నరేళ్ల పాలనలో అభివృద్ధి అంటే ఏమిటో చూపించామని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక చేసిందేమీ లేదని విమర్శించారు. హైడ్రా పేరుతో, మూసీ సుందరీకరణ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం పేదల ఇళ్లను కూల్చుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డిని కుంభకర్ణుడితో పోల్చవచ్చని హరీశ్ రావు అన్నారు. ఎందుకంటే ఎన్నికలు రాగానే ఆయన నిద్రలేస్తారని, ఎన్నికలయ్యాక కేసీఆర్, బీఆర్ఎస్ మీద నిందలు వేయడమే రేవంత్ రెడ్డికి తెలుసని అన్నారు. కరోనా సమయంలోనూ కేసీఆర్ ప్రభుత్వం రైతు బంధు వేసిందని గుర్తు చేశారు.

## దంచికొడుతున్న ఎండలు.. మార్చి మొదటి వారంలోనే



ఆదిలాబాద్, ఖమ్మంలో 38 డిగ్రీలు.. రామగుండెం, నిజామాబాద్, హైదరాబాద్, దుండిగల్, హకీంపేట్ ప్రాంతాల్లో 37 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు రికార్డు అయ్యాయి. శనివారం(మార్చి 7) నుంచి సోమవారం(మార్చి 9) వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు ఐఎండీ అధికారులు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఎండల తీవ్రత ఎక్కువగా ఉండనుందని అధికారులు అంచనా వేస్తున్నారు. సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు అధికంగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. హైదరాబాద్‌లోనూ గత రెండు రోజుల్లో 2 డిగ్రీలు పెరిగాయని అధికారులు తెలిపారు. పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5 డిగ్రీలు పైబడితే వడగాలుల అలర్ట్ జారీ చేస్తామని ఐఎండీ అధికారులు వెల్లడించారు.

## 15ఏళ్ల యువతిపై లైంగిక వేధింపులు ఎప్ స్టీన్ ఫైల్స్ లో ట్రంప్‌పై ఆరోపణలు!

మొదటి పేజి తరువాయి

భవిష్యత్తులో గ్లోబల్ కమ్యూనిటీకి సేవ చేసే సామర్థ్యం భారత్‌కే ఉందని సీఎం అన్నారు. భవిష్యత్తులో అనేక దేశాలకు విద్యుత్ ఇస్తాం: ఐటీలో భారతీయుల పరిజ్ఞానం అందరికీ తెలిసిందేని ఆయన వ్యాఖ్యానించారు. అనేక దేశాల అభివృద్ధిలో భారతీయుల పాత్ర ఉందన్నారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి దిశగా భారత్ దూసుకెళ్తోందన్న సీఎం చంద్రబాబు, మన దేశం భవిష్యత్తులో అనేక దేశాలకు విద్యుత్ ఇస్తుందన్నారు. డిప్లొమసీ, ఫ్లెక్సిబిలిటీ విషయాల్లో భారతీయులకు మంచి పేరుందని తెలిపారు. అమరావతిలో క్రియేటివ్ సిటీ: విదేశాలకు వెళ్లే విద్యార్థుల్లో ఎక్కువ శాతం ఏపీ వాళ్లే ఉన్నారని, ప్రపంచ అత్యుత్తమ కంపెనీల్లో పనిచేసే వారిలోనూ మన వాళ్లే ఎక్కువగా ఉన్నారని సీఎం అన్నారు. విభిన్నంగా ఆలోచించే వారి కోసం అమరావతిలో క్రియేటివ్ సిటీ నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏపీలో డ్రోన్ సిటీ, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్ సిటీ నిర్మిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఆరోగ్యరంగంలో పెనుమార్పులు వస్తాయని సీఎం చంద్రబాబు తెలిపారు. త్వరలో డ్రోన్ అంబులెన్స్‌లు కూడా వస్తున్నాయని వివరించారు. '3 దశాబ్దాల క్రితమే ఐటీ విస్తరణ గురించి చెప్పాను. 1995లో సీఎం అయ్యాక ఐటీ రంగానికి ప్రాధాన్యత ఇచ్చాను. హైటెక్ సిటీని, సైబరాబాద్‌ను అభివృద్ధి చేశా.



ఇప్పుడు నేడు అమరావతిలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. పెట్టుబడులతో వచ్చేవారికి జాప్యం లేకుండా అనుమతి ఇస్తున్నాం.' - చంద్రబాబు, ముఖ్యమంత్రి పాపులేషన్ మేనేజ్‌మెంట్ చాలా కీలకం: ప్రస్తుతం అనేక దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతుందని దీనికోసం, పాపులేషన్ మేనేజ్‌మెంట్ చాలా కీలకమని సూచించారు. దక్షిణాదిలో సంతానోత్పత్తి రేటు 1.5 శాతమే ఉందని, 30 ఏళ్ల క్రితం కుటుంబ నియంత్రణ పాటించాలని చెప్పిన వాళ్లే ఇప్పుడు ఇద్దరు, అంతకంటే ఎక్కువమంది పిల్లలు ఉండాలని చెబుతున్నామని వివరించారు. ఇద్దరి కంటే ఎక్కువమంది ఉన్నవారికి అనేక ప్రయోజనాలు కల్పిస్తామని సీఎం పునరుద్ఘాటించారు.

### శ్రీలంకలో ఇరాన్ నౌకపై అమెరికా దాడి
# భారత్‌ది సరైన నిర్ణయమేనన్న జైశంకర్

మొదటి పేజి తరువాయి

అందులో సాంకేతిక సమస్య తలెత్తిందన్నారు. దీంతో కొచ్చిలో ఆ నౌకను అత్యవసరంగా నిలపడానికి ఇరాన్ విజ్ఞప్తి చేసిందని తెలిపారు. ఆ విషయంలో చట్టపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ మానవతా దృక్పథంతో భారత్ ఈ నెల 1న అనుమతి మంజూరు చేసిందన్నారు. దీంతో ఈ నెల 4న నౌకను ఇరాన్ కొచ్చిలో నిలిపిందని చెప్పారు. అందులోని 183 మంది సిబ్బందికి కొచ్చిలోనే ఆశ్రయమిచ్చినట్లు తెలిపారు. ఈ విషయంలో భారత్ సరైన నిర్ణయమే తీసుకుందని జైశంకర్ తెలిపారు.

**ఇండియన్ నేవీ సైతం సహాయక చర్యల్లో**

హిందూ మహా సముద్రంలో దాడికి గురైన ఐరిస్ దేనా ఇరాన్ యుద్ధ నౌక నుంచి తొలుత శ్రీలంక నేవీకి ప్రమాద హెచ్చరిక వచ్చిందని తెలిపారు. తరువాత ఇండియన్ నేవీ సైతం సహాయక చర్యల్లో పాల్గొందని తెలిపారు. శ్రీలంక జలాల్లో ఇరాన్ యుద్ధ నౌక ఐరిస్ దేనా నౌకను అమెరికా ముంచేసిన ఘటనలో 150 మంది గల్లంతయ్యారన్నారు. ఆ సమయంలో తొలుత లాంగ్-రేంజ్ మెరైన్ పెట్రోలింగ్ విమానాన్ని మన నావి పంపిందని తెలిపారు. తరువాత ఎయిర్-డ్రాపబుల్ లైఫ్ రాఫ్ట్‌లతో కూడిన రెండో విమానాన్ని కూడా మన నావి సిద్ధం చేసిందని వెల్లడించారు. ఐఎన్ఎస్ తరంగిణి నౌక ఆ రోజు సాయంత్రం అక్కడకు చేరుకోగానే తర్వాత కొచ్చి నుంచి ఐఎన్ఎస్ ఇక్షక్ బయలుదేరి వెళ్లిందన్నారు. "శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధ నౌక ఐరిస్-దేనా జలాంతర్గామిపై అమెరికా దాడి చేసి దానిని ముంచేసింది. దీనిపై సోషల్ మీడియాలో చాలా చర్చ జరుగుతోంది. హిందూ మహా సముద్రం ఒక మంచి పర్యావరణం కలిగిన ప్రదేశం. ప్రపంచంలోని ఇతర ప్రాంతాల కంటే హిందూ మహాసముద్రం చాలా విభిన్నమైన పర్యావరణం కలిగిన ప్రదేశం, ఇది భారతదేశానికి వాణిజ్యం పరంగా కీలకమైనది. భారతదేశం అభివృద్ధి చెందితే దాని వల్ల హిందూ మహాసముద్రంతో కలిసి ఉన్న ఇతర దేశాలు అభివృద్ధి చెందుతాయి. భారత దేశంలో వ్యాపార నౌకలను చాలా మంది నడుపుతారు. వస్తువులను తీసుకెళ్లే నౌకలపై దాడి జరిగిన ప్రతిసారి నష్టం జరుగుతుంది. మన దేశ ప్రజలకు ఏది ఉపయోగపడుతుందో దాని గురించి మనం ఆలోచించాలి. గల్ఫ్ దేశాల్లో 9-10 మిలియన్ల



మంది ప్రజలు నివసిస్తున్నారు. ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లో మనవారు కొంత మంది చిక్కుకున్నారు. మనకు నౌకలను నడిపే వ్యాపారులు ముఖ్యమే కానీ వారి కంటే ప్రజల ప్రయోజనాలనే మన ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుంది"

## సరైన పాలసీలు, విజన్‌తో- ఎలక్ట్రిక్ మొబిలిటీలో చైనాతో భారత్ పోటీ పడగలదు

మొదటి పేజి తరువాయి



**చైనా దూసుకుపోతోంది!**

చైనా ప్రపంచంలోనే అద్భుతమైన పారిశ్రామిక వ్యవస్థను నిర్మించిందని, కానీ ఆ పనిని బలవంతంగా, ప్రజాస్వామ్య విరుద్ధంగా చేసిందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అమెరికా, భారత్, ప్రపంచంలోని చాలా దేశాలు వినియోగ రంగంలో దూసుకెళ్తున్నాయని అన్నారు. చైనా పారిశ్రామిక ఉత్పత్తి వైపు దృష్టి సారించిందని తెలిపారు. నిజమైన ఉద్యోగాలు పారిశ్రామిక ఉత్పత్తి రంగంలో ఉన్నాయని అభిప్రాయపడ్డారు. "చైనా ప్రపంచంలోనే అద్భుతమైన పారిశ్రామిక వ్యవస్థను నిర్మించింది. వారు బలవంతంగా ఆ వ్యవస్థను నిర్మించారు. ప్రజాస్వామ్యబద్ధంగా లేరు. భారత్ తన ప్రజాస్వామ్య విలువలను కొనసాగిస్తూ పారిశ్రామిక ఉత్పత్తి వ్యవస్థను నిర్మించగలిగితే అది దేశ ప్రజలకు, ప్రపంచానికి ఒక గొప్ప సేవ అవుతుంది. సైనిక శక్తి ఎక్కువగా విద్యుత్ మోటార్లు, బ్యాటరీలపై ఆధారపడుతోంది. ఈ సాంకేతికతలో భారత్, అమెరికా, యూరప్ కాకుండా చైనా ఆధిపత్యం కొనసాగిస్తోంది. ఇది ఆందోళన కలిగించే అంశం. చైనా ప్రస్తుతం పారిశ్రామిక వ్యవస్థలో స్వేచ్ఛగా ఉంది. కానీ ఆ రంగంలోకి భారత్ ప్రవేశిస్తే వారు ఆందోళన చెందుతారు. దేశంలో చాలా తక్కువ వ్యాపారాలు పారిశ్రామిక ఉత్పత్తిలో నిమగ్నమై ఉన్నాయి. అదానీ, అంబానీ వంటి బడా బిజినెస్‌మ్యాన్‌ల వ్యాపారాలు మన స్థానిక ఉత్పత్తిని దెబ్బతీసే ప్రొడక్ట్స్‌ను విక్రయిస్తాయి. జీఎస్టీని ఉత్పత్తిదారులకు హాని కలిగించే విధంగా రూపొందించారు. "

**- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత**

**నేను చాలా ఇతర పనులు చేస్తాను!**

తాను రాజకీయాల్లో లేకుంటే బహుశా ఏరోస్పేస్ ప్రపంచంలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ చేసి ఉండేవాడిని రాహుల్ గాంధీ అన్నారు. తాను, తన తండ్రి రాజీవ్ గాంధీ, మామయ్య కూడా పైలట్లమని, అందుకే తనకు ఏరోస్పేస్‌పై కాస్త ఆసక్తి ఉంటుందన్నారు. తనను చాలా మంది రాజకీయ నాయకుడిగా భావిస్తారని, కానీ వాస్తవానికి తాను చాలా ఇతర పనులు చేస్తానని తెలిపారు.

**ట్రేడ్ డీల్ గురించి ఏమన్నారంటే?**

అలాగే భారత్- అమెరికా ట్రేడ్ డీల్ గురించి కూడా రాహుల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇండియా-యూఎస్ వాణిజ్య ఒప్పందం భారతదేశ డేటాను అమెరికాకు అప్పగించిందని ఆరోపించారు. తాను తప్ప మరెవరూ ఈ విషయం గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదని అన్నారు. భారతదేశ డేటా ప్రపంచంలోనే అత్యంత విలువైనదని చెప్పి ఉంటే వ్యవసాయం, చిన్న, మధ్యతరహా వ్యాపారాలపై ఎటువంటి పన్నులు ఉండేవి కాదని అభిప్రాయపడ్డారు.

**'రాజకీయ ప్రచారం కోసమే ఆ సినిమా'**

రాహుల్ గాంధీ ఇడుక్కిలోని మరియన్ కళాశాల విద్యార్థులతో సంభాషించారు. ఈ సందర్భంగా 'ది కేరళ స్టోరీ 2' సినిమా గురించి ప్రస్తావించారు. రాజకీయ ప్రచారం కోసం సినిమా, మీడియాను ఉపయోగించడంపై మండిపడ్డారు. సమాజంలో విద్వేషాలు పెంచడానికి, కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకోవడానికి కొందరు వ్యక్తులు సినిమాలను, మీడియాను ఆయుధంలా వాడుకుంటున్నారని ఆరోపించారు. సినిమా, మీడియా ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావాలని కోరారు.

## క్రికెట్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్ - టీ20 వరల్డ్ కప్ ఫైనల్ కోసం ప్రత్యేక రైలు

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో అహ్మదాబాద్ వెళ్లే రైల్వే టికెట్లకు భారీ డిమాండ్? పెరిగిపోయింది. మరోవైపు విమాన ఛార్జీలు కూడా పెరిగిపోయాయి. ఈ క్రమంలో భారత రైల్వే ఓ కీలక ప్రకటన చేసింది. ప్రయాణీకుల కోసం ఢిల్లీ నుంచి సబర్మతికి ప్రత్యేక రైలును నడుపుతున్నట్లు ప్రకటించింది. దీంతో అహ్మదాబాద్ వెళ్లాలనుకునే క్రికెట్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**ఈ రైలు ఎప్పుడు బయలుదేరుతుంది!**

ఇక రైలు విషయానికొస్తే, 04062 నంబర్ గల రైలు శనివారం రాత్రి 11:45 గంటలకు ఢిల్లీ రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరుతుంది. ఢిల్లీ కాంట్, గురుగ్రామ్, జైపూర్ వంటి ప్రధాన స్టేషన్లలో ఆగుతుంది. అలాగే, ఆదివారం మధ్యాహ్నం 2:30 గంటలకు సబర్మతి స్టేషన్‌కు చేరుకుంటుంది. ఈ మేరకు నార్త్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ హిమాన్షు శేఖర్ ఉపాధ్యాయ్ పేర్కొన్నారు.



**సెకండ్, థర్డ్‌ఏసీ కోచ్‌లు కూడా!**

ఈ రైలులో మొత్తం 19 కోచ్‌లు ఏర్పాటు చేశామని రైల్వే అధికారులు పేర్కొన్నారు. ప్రయాణీకుల సౌలభ్యం కోసం సెకండ్, థర్డ్? ఏసీ కోచ్‌లు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. సాధారణ రైళ్లలో ఎక్కువ టిక్కెట్లకు బుకింగ్ అవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మరోవైరు టీ 20 ఫైనల్ మ్యాచ్ కారణంగా, అహ్మదాబాద్‌కు వెళ్లే సాధారణ రైళ్లలో సైతం టిక్కెట్లకు అధిక డిమాండ్ ఉందని అధికారులు తెలిపారు.

**ముందస్తుగా టిక్కెట్ బుక్ చేసుకోవాలని విజ్ఞప్తి**

ఈ ప్రత్యేక రైలులో ప్రయాణించేందుకు ముందుగానే టిక్కెట్? బుక్ చేసుకోవాలని రైల్వే అధికారులు ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రయాణ సమయంలో రైల్వే నియమాలను తప్పనిసరి పాటించాలని సూచించారు.

## పొరుగు దేశాలకు ఇరాన్ లొంగిపోయింది: ట్రంప్

దాడుల విషయంలో గల్ఫ్ దేశాలకు ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ క్షమాపణలు చెప్పిన వ్యవహారంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. పశ్చిమాసియాలో ఓటమి పాలైన దేశంగా ఇరాన్‌ను పేర్కొన్నారు. ఆ దేశం దాని పొరుగు దేశాలకు క్షమాపణలు చెప్పి లొంగిపోయిందన్నారు. ఇకపై దాడులు చేయబోమని కూడా హామీ ఇచ్చిందని గుర్తుచేస్తూ.. అమెరికా, ఇజ్రాయెల్ నిరంతర దాడుల వల్లే ఇది సాధ్యమైందన్నారు. పశ్చిమాసియాను ఇరాన్ ఇక బెదిరించలేదని 'ట్రూత్ సోషల్' వేదికగా పోస్టు పెట్టారు. "పశ్చిమాసియాను గుప్పిట్లో పెట్టుకుని, పాలించాలని ఇరాన్ ) చూసింది. కానీ, ఓటమి పాలైంది. ఆ దేశం లొంగిపోవడమో, లేదా కుప్పకూలిపోవడమో జరిగేవరకు.. దశాబ్దాలపాటు పరిస్థితి ఇలాగే కొనసాగుతుంది. ఈ రోజు ఇరాన్‌పై భీకర దాడులు జరగనున్నాయి. ఆ దేశ దుష్ప్రవర్తన కారణంగా.. అక్కడి ప్రాంతాలను సర్వనాశనం చేసే అంశం కూడా పరిశీలనలో ఉంది" అని ట్రంప్ హెచ్చరించారు.



నేడు ఇరాన్‌పై అతిపెద్ద దాడి: అమెరికా మంత్రి సంచలన వ్యాఖ్యలు

ఇజ్రాయెల్, అమెరికా దాడులతో ఇరాన్ ప్రతిదాడులు మొదలుపెట్టిన విషయం తెలిసిందే. అమెరికా స్థావరాలపై దాడుల పేరిట పశ్చిమాసియా దేశాలపై పెద్దఎత్తున క్షిపణులు, డ్రోన్లను ప్రయోగిస్తోంది. ఈ క్రమంలోనే ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. గల్ఫ్ దేశాలకు క్షమాపణలు చెప్పారు. ఈ దేశాలపై ఇకపై దాడులు చేయబోమన్నారు. అయితే, అవి తమపై ప్రత్యక్ష దాడికి దిగితే మాత్రం.. స్పందించే హక్కు ఉందని స్పష్టం చేశారు.

# సమస్యలపై సిపిఐ నిరసన




**విజేత,ప్యాపిలి :** పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.మండలానికి హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా సాగునీరు, తాగునీరు అందించాలని, టమాటో జ్యూస్,ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని సిపిఐ నాయకులు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జె. మహేష్ మాట్లాడుతూ,మండల ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని,రైతులు ఎక్కువగా వర్షాధార పంటలపై ఆధారపడి తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. హంద్రీనీవా ప్రాజెక్టు నీరు అందితే వేల ఎకరాల భూమి సాగులోకి వచ్చి రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు.మండలంలో విస్తృతంగా టమాటా సాగు జరుగుతున్నప్పటికీ సరైన మార్కెట్ లేక రైతులు నష్టపోతున్నారని,అందువల్ల ప్యాపిలిలోనే టమాటో జ్యూస్ లేదా ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే రైతులకు మంచి ధర లభించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయనిన్నారు. అలాగే విస్తీర్ణపరంగా పెద్దదైన మండలాన్ని పరిపాలనా సౌలభ్యం కోసం విభజించి జలదుర్గం పేరుతో కొత్త మండలంగా ప్రకటించాలని సిపిఐ డిమాండ్ చేసింది. ప్రభుత్వం ఈ సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వెంకటేష్, నాగన్న, ఏఐటీయూసీ నాయకులు నాగన్న, చంద్రశేఖర్, రాజు, రామంజి, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

### జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** మార్చ్ 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా జిల్లా లోని మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు .ఇట్టి సంధార్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలకు గౌరవం, సమాన అవకాశాలు లభించే సమాజంలోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. నేటి తరం మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, క్రీడలు, రాజకీయ రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ సమాజ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఎస్పీ అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో మరింత మంది మహిళలు ఆత్మవిశ్వాసం, పట్టుదల, సంకల్పంతో ముందుకు రావాలని ఎస్పీ ఆకాంక్షించారు. మహిళల భద్రత, రక్షణ విషయంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అవసరమైనప్పుడు మహిళలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, వారి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం, పోలీస్ శాఖ అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలలు గ్రామాల్లో షీ టీమ్, కళాజాత బృందం ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మహిళలు తమ హక్కులు, చట్టాలు, భద్రతకు సంబంధించిన సేవలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రతి మహిళా తన హక్కులపై అవగాహన పెంపొందించుకుని ధైర్యంగా ముందుకు సాగుతూ తన లక్ష్యాలను సాధించాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

## మహిళలు ఆర్థికంగా ఎదిగితే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది

### నేటి విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి.

### అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సబ్ ఇన్స్పెక్టర్ సుమలత.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడు వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది అని సబ్ ఇన్స్పెక్టర్ సుమలత అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సబ్ ఇన్స్పెక్టర్ సుమలత నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడు వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్క రంగంలో మహిళలు ఉన్నారు, అలా ఉండడం వల్ల వారిలో వారికి ఆత్మవిశ్వాసం పెరిగి ఏదైనా



చేయగలుగుతారు. నేను ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇంటర్మీడియట్ తో పాటు, డిగ్రీ కూడా ప్రభుత్వ కళాశాలలో పూర్తి చేశాను. నాకు చిన్నప్పటి నుండి కూడా పోలీస్ కావాలని ఒక ఆశయం ఉండేదని ఇప్పుడు అది సాధించాను మీరు కూడా ఇప్పటి నుండే ఒక ఆశయం పెట్టుకుని దాని సాధన దిశగా కృషి చేయాలన్నారు. మా తల్లిదండ్రులు కూడా నా ఆశయానికి అడ్డు రాలేదని వారు కూడా చాలా సహకరించారని, ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా ఫ్రీ కోచింగ్ ల ద్వారా చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాను అన్నారు. ఇప్పుడున్న విద్యార్థులు చదువు మీద కాకుండా ఇతర విషయాలపై ఎక్కువ ఆసక్తి చెబుతున్నారని, విద్యార్థులు ముఖ్యంగా చదువుపై శ్రద్ధ వహిస్తే జీవితంలో మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్న తర్వాత వాటి అంతలా అవే మన ముందుకు వస్తాయని తెలిపారు.

## చింతలపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్లో ఆరోగ్య కమిటీ ఎన్నిక..

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ కుమారి నరేష్..



**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం చింతలపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్లో ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత ఆధ్వర్యంలో ఆరోగ్య కమిటీని ఎన్నుకున్నారు మరియు అన్న ప్రసనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కుమ్మారి నరేష్ పాల్గొన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించడమే అంగన్వాడీల ముఖ్య ఉద్దేశం అని గర్భిణీలు బాలింతలు చిన్నారుల కోసం ప్రభుత్వం అందిస్తున్న పాలు గుడ్లు బాలామృతం వంటి పౌష్టికాహారన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, మంద కార్తిక్ అంగన్వాడి టీచర్లు మేకల ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# నూనె ముంతల గూడెం అభివృద్ధికి బాటలు: 20 లక్షల అంగన్‌వాడీ నిధుల మంజూరు

**విజేత రఘునాథ్ పల్లి :** రఘునాథ్ పల్లి మండలం లోని అశ్వరావు పల్లి అనుబంధ గ్రామం వెంకటాపాలెం గ్రామస్తుల చిరకాల వాంఛ అయిన అంగన్‌వాడీ భవన నిర్మాణానికి రూ. 20 లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు ప్రకటించారు. శనివారం నూనె ముంతల గూడెంలో పర్యటించిన ఆయన, గ్రామస్తులతో ముఖాముఖి నిర్వహించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**గ్రామాభివృద్ధిపై వరాల జల్లు:**

ఈ సందర్భంగా రాంబాబు గారు మాట్లాడుతూ, గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు:

**మౌలిక సదుపాయాలు:** వైకుంఠధామం, కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ (మోరీలు) పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.

**ప్రజా రవాణా & రేషన్:** గ్రామానికి రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటుతో పాటు, రేషన్ బియ్యం మరియు ఇది ఊరిలో ఇచ్చేటట్టుగా ప్రయత్నం చేస్తామని పెన్షన్లు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



**ఎమ్మెల్యే దృష్టికి సమస్యలు:** ఈ సమస్యలన్నింటినీ స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారి దృష్టికి తీసుకెళ్లి, ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూస్తామన్నారు.

**అండగా ఉంటామన్న ప్రజాప్రతినిధులు**

సర్పంచ్ పొన్నగంటి చైతన్య రాజ్ మాట్లాడుతూ.. గ్రామానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఉప సర్పంచ్ జవహర్లాల్ నాయక్ మాట్లాడుతూ, గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ ప్రాధాన్యత క్రమంలో



పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

**వార్డు మెంబర్ దాతృత్వం**

వెంకటాపాలెం గ్రామానికి చెందిన 10వ వార్డు మెంబర్ నూనె ముంతల శారద సంతోష్ తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి అవసరమైన బీరువా మరియు కుర్చీలను వారు విరాళంగా అందజేశారు. వారి సేవలను గ్రామస్తులు మరియు చైర్మన్ రాంబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, యువత మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళల శక్తి --సమాజ ప్రగతికి మార్గదర్శకం



ప్రతి సంవత్సరం మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా జరుపుకుంటారు. మహిళల హక్కులు, సమానత్వం మరియు సమాజ అభివృద్ధిలో వారి పాత్రను గుర్తించి గౌరవించేందుకు ఈ రోజు ప్రత్యేకంగా నిలుస్తుంది. ప్రపంచవ్యాప్తంగా మహిళల సాధికారత, సమాన అవకాశాలు మరియు గౌరవప్రదమైన స్థానం కోసం జరిగిన పోరాటానికి గుర్తుగా ఈ దినోత్సవం కొనసాగుతోంది. మహిళ అనేది కేవలం కుటుంబాన్ని నడిపించే వ్యక్తి మాత్రమే కాదు; ఆమె సమాజాన్ని ముందుకు నడిపించే శక్తి. ఒక కుటుంబంలో తల్లి, చెల్లెలు, భార్య, కుమార్తెగా అనేక పాత్రలను పోషిస్తూ కుటుంబాన్ని సక్రమంగా నడిపించే బాధ్యతను తీసుకుంటుంది. అదే సమయంలో విద్య, వైద్యం, వ్యవసాయం, శాస్త్ర సాంకేతిక రంగం, క్రీడలు, రాజకీయాలు, వ్యాపార రంగాల్లోనూ మహిళలు విశేష ప్రతిభను కనబరుస్తున్నారు. చరిత్రను పరిశీలిస్తే మహిళలు ఎన్నో సవాళ్లు, వివక్షలు ఎదుర్కొన్నప్పటికీ తమ ప్రతిభతో ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచారు. ఒకప్పుడు మహిళలకు విద్య, ఉద్యోగం వంటి అవకాశాలు చాలా పరిమితంగా ఉండేవి. కానీ కాలక్రమేణా పరిస్థితులు మారాయి. నేడు మహిళలు ఉన్నత విద్యను అభ్యసిస్తూ, దేశ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారు. మహిళలు స్వయం ఉపాధి, వ్యాపార రంగాల్లో కూడా ముందుకు వచ్చి ఆర్థికంగా స్వావలంబన సాధిస్తున్నారు. భారతదేశంలో అనేక మంది మహిళలు తమ కృషితో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారు. భారతదేశానికి తొలి మహిళా ప్రధానమంత్రిగా సేవలందించిన ఇందిరా గాంధీ దేశ రాజకీయాల్లో మహిళల నాయకత్వానికి నిదర్శనంగా నిలిచారు. భారతదేశంలో తొలి మహిళా ఐపీఎస్ అధికారిగా గుర్తింపు పొందిన కిరణ్ బేడీ మహిళల ధైర్యానికి, న్యాయస్ఫూర్తికి చిహ్నంగా నిలిచారు. బాక్సింగ్లో ఐదు సార్లు ప్రపంచ ఛాంపియన్గా నిలిచిన మేరీ కోమ్ మహిళల ధైర్యం, పట్టుదలకు ప్రతీకగా నిలిచారు. మహిళా విద్యకు మార్గదర్శకురాలు భారతదేశంలో బాలికల విద్యకు పునాది వేసిన సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే మహిళా సాధికారతకు ఒక గొప్ప ఉదాహరణ. అంతరిక్ష రంగంలో విశిష్ట స్థానం సంపాదించిన కల్పనా చావ్లా ప్రపంచవ్యాప్తంగా మహిళలకు స్ఫూర్తిగా నిలిచారు. ఆమె సాధన మహిళలు విజ్ఞాన శాస్త్రంలో కూడా అద్భుతాలు చేయగలరని నిరూపించింది. ప్రపంచ స్థాయిలో విజయాలు సాధించిన బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు యువతకు స్ఫూర్తిగా నిలిచారు. ప్రపంచ వ్యాపార రంగంలో ప్రముఖ స్థానం సంపాదించిన ఇంద్ర నోయి భారత మహిళల ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పారు. అంతరిక్ష మిషన్లలో కీలక పాత్ర పోషించిన టిఈఎస్ఎస్ వై థామస్ "మిసైల్ ఉమెన్ ఆఫ్ ఇండియా"గా ప్రసిద్ధి పొందారు. భారతీయ సాహిత్యంలో విశిష్ట స్థానం సంపాదించిన మహా శ్వేతా దేవి సమాజంలోని అణగారిన వర్గాల కోసం తన రచనల ద్వారా గొప్ప సేవ చేశారు. మహిళ విద్యావంతురాలైతే ఒక కుటుంబం మాత్రమే కాదు, సమాజం మొత్తం అభివృద్ధి చెందుతుంది. అందుకే మహిళల విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా అనేక మంది బాలికలు విద్యకు దూరమవుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితులను మార్చడానికి ప్రభుత్వం, విద్యాసంస్థలు, సామాజిక సంస్థలు కలిసి పనిచేయాలి. బాలికల విద్యను ప్రోత్సహించడం ద్వారా సమాజంలో సమానత్వం పెరుగుతుంది. అయితే ఆధునిక సమాజంలో కూడా మహిళలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఉద్యోగాల్లో అసమాన వేతనం, మహిళలు ఆత్మహత్యలు చేసుకోవడం, సామాజిక వివక్ష, మహిళలపై హింస వంటి సమస్యలు ఇప్పటికీ పూర్తిగా తొలగిపోలేదు. ఈ సమస్యలను ఎదుర్కొనేందుకు సమాజంలో అవగాహన పెరగాలి. మహిళలకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలి. మహిళ రక్షణ చట్టాలు సమర్థవంతంగా అమలు చేయాలి. మహిళల సాధికారతకు కుటుంబం నుంచి ప్రోత్సాహం చాలా అవసరం. తల్లిదండ్రులు తమ కుమార్తెలకు మంచి విద్య, ప్రోత్సాహం అందిస్తే వారు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారు. అలాగే సమాజంలో మహిళల ప్రతిభను గుర్తించి వారికి నాయకత్వ అవకాశాలు కల్పించాలి. మహిళలు స్వయం నమ్మకంతో ముందుకు సాగితే వారు ఎన్నో విజయాలను సాధించగలరు. నేటి ప్రపంచంలో మహిళలు పురుషులతో సమానంగా ప్రతి రంగంలో ముందుకు సాగుతున్నారు. శాస్త్ర సాంకేతిక రంగం నుంచి క్రీడా రంగం వరకు, రాజకీయాల నుంచి వ్యాపార రంగం వరకు మహిళల ప్రతిభ వెలుగొందుతోంది. ఇది సమాజంలో మారుతున్న దృక్పథానికి నిదర్శనం. మహిళల సామర్థ్యాన్ని గుర్తించి వారికి సమాన అవకాశాలు కల్పించడం ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది.

**"ఆత్మవిశ్వాసమే మహిళకు అత్యంత పెద్ద ఆభరణం."**

బంగారం, వజ్రాలు కాదు... నిజమైన అందం ఆమె ధైర్యం, ఆత్మవిశ్వాసం. ఒక మహిళ తనపై నమ్మకం ఉంచుకుంటే ఎలాంటి అడ్డంకులైనా అధిగమించగలదు. ఇప్పటి యువ మహిళలకు అవకాశాలు విస్తారంగా ఉన్నాయి. సాంకేతిక విజ్ఞానం, స్టార్టప్లు, పరిశోధన, కళలు, క్రీడలు---ఎక్కడ చూసినా మహిళల ప్రతిభ కనిపిస్తోంది. అందుకే యువతులు పెద్ద కలలు కనాలి. కలలు కనడమే కాదు వాటిని నిజం చేయడానికి కృషి చేయాలి. "ధైర్యంగా ముందడుగు వేసే మహిళే విజయాన్ని అందుకుంటుంది." సమాజం కొన్నిసార్లు అడ్డంకులు సృష్టించవచ్చు. కానీ పట్టుదల, క్రమశిక్షణ, కష్టపడి పనిచేసే మనస్తత్వం ఉంటే విజయం తప్పదు. యువ మహిళలు తమ లక్ష్యాల కోసం పోరాడాలి. మహిళను గౌరవించే సమాజమే నిజమైన అభివృద్ధిని సాధిస్తుంది కాబట్టి నేటి యువ మహిళలు తమ ప్రతిభను విశ్వసించి ముందుకు సాగాలి. చదువు, ఆత్మవిశ్వాసం, కష్టపడి పని చేసే స్వభావం ఉంటే వారు ప్రపంచాన్ని మార్చగలరు.

**నీవు బలంగా ఉంటే ప్రపంచం నీకు దారి ఇస్తుంది."**

మహిళలు బలంగా ఉంటే కుటుంబం బలంగా ఉంటుంది. కుటుంబం బలంగా ఉంటే సమాజం బలంగా ఉంటుంది. అదే నిజమైన మహిళా సాధికారత.డాక్టర్ కోమల్ల ఇంద్రసేనారెడ్డి, లైబ్రేరియన్ కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్. 9849375829

# మధ్యవర్తిత్వం ద్వారా కేసులు సత్వర పరిష్కారం







### రాష్ట్ర హైకోర్టు జడ్జి, తెలంగాణ మీడియేషన్ ఆర్బిట్రేషన్ కేంద్ర మెంబర్, బోర్డ్స్ ఆఫ్ గవర్నర్స్ సూరేపల్లి నంద.

### మీడియేటర్లు నిష్పక్షపాతంగా, గోప్యంగా వ్యవహరించాలి

### సెక్షన్ 89 సిపిసి ద్వారా కోర్టులు మీడియేషన్ కు కేసులు రిఫర్ చేయాలి

### ఖమ్మం న్యాయ సేవా సదన్ లో న్యాయవాదులకు నిర్వహిస్తున్న 40 గంటల మీడియేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన హైకోర్టు జడ్జిలు

**విజేత ఖమ్మం ప్రతినిధి :** మధ్యవర్తిత్వం ద్వారా కేసులు సత్వర పరిష్కారం లభిస్తుందని, ఇరుపక్షాలకు ఆమోదయోగ్యంగా సమస్యలు పరిష్కారం అవుతాయని రాష్ట్ర హైకోర్టు జడ్జి, తెలంగాణ మీడియేషన్ అండ్ ఆర్బిట్రేషన్ కేంద్ర మెంబర్, బోర్డ్స్ ఆఫ్ గవర్నర్స్ సూరేపల్లి నంద తెలిపారు. రాష్ట్ర హైకోర్టు జడ్జిలు, తెలంగాణ మీడియేషన్ అండ్ ఆర్బిట్రేషన్ కేంద్ర మెంబర్, బోర్డ్స్ ఆఫ్ గవర్నర్స్ సూరేపల్లి నంద, కె. శరత్, ఖమ్మం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ ఆ సెషన్స్ జడ్జ్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ జి. రాజగోపాల్, తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ సిహెచ్. పంచాక్షరి లు శనివారం ఖమ్మం జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవా సదన్ లో న్యాయవాదుల కోసం నిర్వహిస్తున్న 40 గంటల మీడియేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద మాట్లాడుతూ**

కోర్టులలో పెరిగిపోతున్న పెండింగ్ కేసుల దృష్ట్యా మీడియేషన్ ద్వారా కొన్ని సమస్యలను ఇరు పక్షాలు స్నేహ పూరిత వాతావరణంలో పరిష్కరించుకోవడం చాలా కీలకమని అన్నారు. మీడియేషన్ ద్వారా త్వరగా న్యాయం లభించడంతో పాటు ఇరు పక్షాల మధ్య ఉన్న సంబంధాలు పాడవకుండా ఉంటాయని చెప్పారు. మీడియేషన్ యాక్ట్ ద్వారా ఈ ప్రక్రియకు చట్టబద్ధత కల్పించడం జరిగిందని అన్నారు. న్యాయవాదులకు మీడియేషన్ పై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో 40 గంటల కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. మీడియేషన్ లో ఇరు పక్షాలు స్వచ్ఛందంగా పాల్గొనాల్సి ఉంటుందని, మీడియేటర్ తప్పనిసరిగా నిష్పక్షపాతంగా, గోప్యంగా వ్యవహరించాలని తెలిపారు. మీడియేషన్ కు అవసరమైన కమ్యూనికేషన్ స్కిల్స్, న్యాయబద్ధంగా ఉన్న అంశాలు న్యాయవాదులకు తెలిపేందుకు ఈ శిక్షణ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, వ్యాపార విభేదాలు, సేవలకు సంబంధించిన కేసులు, చైల్డ్ కస్టడీ, తల్లితండ్రుల మేయింటెనెన్స్ కేసుల వివాదాలు మీడియేషన్ ద్వారా వేగంగా పరిష్కరించుకునే ఆస్కారం ఉంటుందని, క్రిమినల్ కేసులు, తీవ్రమైన ఆరోపణలు ఉన్న కేసులు మీడియేషన్ చేయరాదని అన్నారు. మీడియేటర్లు చాలా ఓపికతో ఇరుపక్షాల వాదనలు పూర్తిగా విని, ఇరు పక్షాలకు విన్ విన్ పొజిషన్ ఉండే విధంగా, ఇరు పక్షాలు అంగీకరించేలా సమస్య పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. సెక్షన్ 89 సిపిసి ప్రకారం మీడియేషన్ ద్వారా పరిష్కృతం అయ్యే కేసులను కోర్టులు రిఫర్ చేయాలన్నారు.

**రాష్ట్ర హైకోర్టు జడ్జి కె. శరత్ మాట్లాడుతూ**

చిన్న, చిన్న కారణాలతో కేసులు చాలా రోజుల పాటు పెండింగ్ ఉంటున్నాయని, అటువంటి కేసులు లిటిగేషన్ పెంచకుండా మీడియేషన్ ద్వారా పరిష్కరించుకోవాలని అన్నారు. మీడియేషన్ ఇరు వర్గాల అంగీకారంతో జరగాలని, ఏ ఒక్కరిని బెదిరించరాదని అన్నారు. రాష్ట్రంలో 10 శాతం మేరకు కేసులు మీడియేషన్ ద్వారా పరిష్కారం అవుతున్నాయని తెలిపారు.

**తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ స్టేట్ సెక్రటరీ పంచాక్షరీ మాట్లాడుతూ**

మీడియేషన్ నిర్వహించేందుకు ఆసక్తి కల్గిన 600 మంది న్యాయవాదులకు ఇప్పటివరకు శిక్షణ అందించామని, నేడు మరో 50 మంది న్యాయవాదులకు శిక్షణ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 19 సంవత్సరాల అనుభవం గల మాస్టర్ ట్రైయినర్ లతో న్యాయ వాదులకు శిక్షణ అందుతుందని పేర్కొన్నారు. తమిళనాడు, మహారాష్ట్ర రాష్ట్రాలలో మీడియేషన్ మన కంటె చాలా ముందు ఉన్నదని తెలిపారు. మీడియేషన్ ద్వారా న్యాయవాదులకు కూడా ఆదాయం లభిస్తుందని అన్నారు.

**ప్రిన్సిపల్ జిల్లా జడ్జి జి. రాజగోపాల్ మాట్లాడుతూ**

చెన్నై నుంచి మాస్టర్ ట్రైయినర్లు న్యాయవాదులకు మీడియేషన్ కేసులు డీలింగ్ లో ప్రాక్టికల్ స్కిల్స్ అందించేందుకు వచ్చారని తెలిపారు. ఈ శిక్షణ వల్ల కుటుంబ వివాదాలు, మోటారు వెహికల్ ప్రమాదాల కేసులు, సివిల్ కేసులు లిటిగేషన్ పెంచకుండా ఏ విధంగా పరిష్కరించాలో అవసరమైన స్కిల్స్ అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్, జిల్లా న్యాయమూర్తులు, న్యాయవాదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నవవధువు వివాహానికి పుస్తే మట్టెలు అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్



### సమాజ సేవలో మ్యాకల కనకయ్య సేవలు అభినందనీయం

### సర్పంచ్ భవాని బాలకిషన్,ఉప సర్పంచ్ సుధాకర్

**విజేత గజ్వేల్ :** సమాజ సేవలో ఎప్పుడూ ముందుండే బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మర్కూక్ మండల అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మరోసారి తన ఉదారత చాటుకున్నారు.శనివారం సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన నారని నరసమ్మ శరదయ్య కుమార్తె నవవధువు సుప్రియ వివాహానికి పుస్తే మెట్టెలు అందజేసిన బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవ చేయడంలో తృప్తి ఉంటుందని ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలని అన్నారు. నూతన వధూవరులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం గ్రామ సర్పంచ్ భవాని బాలకిషన్, ఉప సర్పంచ్ జుట్టు సుధాకర్ మాట్లాడుతూ మ్యాకల కనకయ్య ముదిరాజ్ సేవలు అభినందనీయమని తన వద్దకు వచ్చిన వారికి అండగా ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని బంగారం ధర కొండెక్కిన తన మంచితనాన్ని చాటుకుని నవవధువుకు పుస్తె మెట్టెలు అందజేయడం సంతోషం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్ల మహేష్,యూత్ అధ్యక్షులు బోయిని మురళి,వార్డ్ సభ్యులు, బోయిని మల్లేష్,దండు కరుణాకర్,లక్ష్మీ కరుణాకర్ నీరుడి రాజు మన్నే నరేష్ మల్లేష్ వెంకటేష్ కనకయ్య ఆంజనేయులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి

మేకల శ్రీనివాసరావు



**విజేత...చింతలపాలెం :** ఈరోజు చింతలపాలెం మండల కేంద్రంలో ఏఐటీయూసీ అనుబంధ సంఘమైన ఆటో డ్రైవర్ యూనియన్ సర్వసభ్య సమావేశం స్థానిక రామాచారి (టెంట్ హౌస్ ) ఇంటి ఆవరణలో జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వలన ఆటో కార్మికుల వీధిన పడ్డారని ఆటో కార్మికుల తక్షణమే నెలకు 25 వేల రూపాయలు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం వారిని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు వారికి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యంతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆటో డ్రైవర్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు కేంద్రంలో పరిపాలిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం కార్మికుల హక్కులను తీసివేసే చట్టాలను రద్దు చేసుకోవాలని లేని ఎడల కార్మిక పోరాటాలతో కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి హక్కులు సాధించుకుంటామని ఆయన అన్నారు భారతదేశంలో 106 సంవత్సరాలు చరిత్ర కలిగిన ఏకైక కార్మిక సంఘం ఏఐటీయూసీ అని ఎన్నో సుదీర్ఘ పోరాటాలు నిర్వహించి సాధించుకున్న 42 రకాల చట్టాల రత్తులు విరమింపజేసేదాకా కేంద్ర ప్రభుత్వంపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించినారు ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానికంగా ఉపాధి కల్పించలేని ప్రభుత్వాలు ఉచిత పథకాలతో యువతను సోమరిపోతులుగా తయారు చేస్తున్నారని తక్షణమే ఉచిత పథకాలకుస్వస్తి చెప్పి అసంఘటితరంగా కార్మికులను ఆదుకోవాలని ఆయన అన్నారు ఈ సమావేశంలో పాల్గొన్నవారు ఏఐటీయూసీ నాయకులు అమర బోయిన శ్రీనివాస్ గంధం హనుమంతు నిమ్మలను నాగేశ్వరావు తోటి నాగరాజు దేశ గాని సతీష్ గోవిందు రోశయ్య జానీ వీరబాబు సిహెచ్ నాగరాజు రవి, వీరబాబు జాను శంభు లింగం నాగయ్య తదితరులు పాల్గొన్నారు

## బాధితులను పరామర్శించిన మల్లి బాబు యాదవ్





**విజేత ఖమ్మం ప్రతినిధి :** కామేపల్లి మండలం రాయి గూడెం గ్రామానికి చెందిన సత్తి లింగమ్మ వృద్ధాప్య అనారోగ్య కారణాలతో ఇటీవల మరణించడం జరిగింది. శనివారం నాడు జరిగిన వారి దశదిన కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సత్తి లింగమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కన్నతల్లి లేని లోటు ఆ కుటుంబానికి తీరని విషాదాన్ని మిగిల్చిందని విచారం వ్యక్తం చేశారు. ఇటువంటి సమయంలోనే ధైర్యం కోల్పోకూడదు అని, వారి కొడుకులకు, కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో రుకి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోతు రమాదేవి గుగులోతు రవి, ఉప సర్పంచ్ పరిమిశెట్టి సాంబయ్య, సత్తి సైదులు సత్తి లింగయ్య, సత్తి నరసయ్య సత్తి చిట్టిబాబు, చిన్న బోయిన సత్యం ఉబ్బని రాములు చిన్నబోయిన రామకృష్ణ, గుగులోతు మంగ, బాస్, శివుడు,గుగులోతు కిషన్ కానబోయిన బిక్షం బాధావత్ నాగరాజు, పాటిబండ్ల ప్రసాదు, ఓరుగంటి యుగంధర్ ఒట్టే బాబు ఒట్టే కోటయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## దాట్ల హై స్కూల్ లో ఘనంగా

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**విజేత ఖమ్మం ప్రతినిధి :** దంతాలపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రథమ పౌరురాలు సర్పంచి కొమ్మినేని మంజుల, గ్రామ పంచాయితీ మహిళా సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, పాఠశాల స్కావేంజర్స్ మరియు పాఠశాల ఉపాధ్యాయినులు స్వప్న, సునీత, రోషిణి,మాధవి, రిషిత తదితరులను పాఠశాల హెచ్ ఎం కృష్ణయ్య,మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్, విజయ్, ప్రేమ్ కుమార్, రామయ్య,యాకస్వామి లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎమ్ మాట్లాడుతూ ఈ రోజుల్లో పురుషులకు సమానంగా ఎదగాల్సిన అవసరం ఉందని, ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు చేయాలనీ, మహిళా సాధికారికత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ తద్వారా అన్ని రంగాల్లో ముందుంటారని, పని గంటల కోసం, సమాన వేతనం కోసం పోరాటం చేసిన ఫలితంగా ప్రతి సంవత్సరం మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామని వివరించారు.

## మంబోజిపల్లిలో

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**విజేత,పాపన్నపేట :** మంబోజిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులగా విధులను నిర్వహించారు. మండల విద్యాధికారిగా కె రితీష్ గౌడ్, ప్రధానోపాధ్యాయులుగా కె అక్షర, ఉపాధ్యాయులుగా ఎం సహస్ర, ఎం వర్షిత, ఎ అనుశ్రీ, ఎం బిందు, బి వర్షన, ఎస్ సాత్విక్ సాయి, కె అభినవ్ లు విధులను సమర్థవంతంగా నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులను మండల విద్యాధికారి ఆర్ శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి నర్సింలు, టీచర్లు పి విజయలక్ష్మి, ఎ శిల్ప లు అభినందించారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



**విజేత :తుర్కపల్లి :** తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ కర్రె మాధవి కరుణాకర్ గౌడ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకము ద్వారా 10 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దార మహేందర్, ఉపసర్పంచ్ ఆరుట్ల ఉదయ్ రెడ్డి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రాగుల శ్రీనివాస్, వార్డు సభ్యులు కొండపాక అక్షిత మహేష్ రాగుల మహేశ్వరి మల్లేష్ ,పల్లెపాటి అనిల్ గుంటి లావణ్య , జంగ విజయ్ కుమార్ నారా నరసింహులు గ్రామస్తులు పాల్గొన్నారు

## కన్నెపల్లి మండలం జజ్జరవెల్లిం

## గ్రామంలో క్రికెట్ పోటీల ముగింపు





**విజేత బెల్లంపల్లి :** కన్నెపల్లి మండలం జజ్జరవెల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ వడుగూరి శాంత--బాపుఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు--ఓటములు సహజమని, క్రీడాకారులు అందరూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. యువత క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరకంగా, మానసికంగా దృఢంగా మారుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నిరంజన్ గుప్తా, రెబ్బెన సర్పంచ్ రవి, నాయకన్ పేట సర్పంచ్ పద్మ అశోక్, జజ్జరవెల్లి ఉప సర్పంచ్ రాజ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్ రాజ్ కుమార్ యాదవ్, యువజన అధ్యక్షుడు మహేష్ గౌడ్, నాయకులు సుదర్శన్, ప్రవీణ్, అశోక్, రాజన్న, శంకర్, రవి రావు, లింగయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత

వార్డులో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక

మున్సిపల్ కార్మికులకు సన్మానం చేసిన వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి





**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక లో భాగంగా శనివారం 10 వ వార్డులో, 17 వార్డు, 23 వార్డు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పట్టణంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ రోడ్లపై వేయవద్దని కోరారు. చెత్తను రోడ్ల పైన వేస్తే ఆరోగ్య సమస్యలు వస్తాయి అని అన్నారు. ప్రజలు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని అన్నారు. వికారాబాద్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయవద్దని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలు రావనే విషయాన్ని ప్రజలు గుర్తు చేసుకోవాలని అన్నారు. అనంతరం మున్సిపల్ కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 23 వార్డు కౌన్సిలర్ విశ్వనాథం రాఘవేందర్, కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ రెడ్యానాయక్, నాయకులు కృష్ణ, శానిటరీ ఇన్స్పెక్టర్లు మెప్మా వెంకటేష్ అధికారులు ఆఫీసర్ లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీముక్తి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం





**విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని డి. పోచంపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీముక్తి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంభీపూర్ క్రిష్ణ మాట్లాడుతూ శ్రీముక్తి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. భక్తులందరికీ స్వామివారి ఆశీస్సులు లభించి గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ మహేందర్ యాదవ్, వార్డు ప్రెసిడెంట్ కొర్ర అమర్ సింగ్ నాయక్, అనిల్, ఆలయ కమిటీ సభ్యులు మహేందర్ రెడ్డి, నక్క స్వామి మరియు స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న

మార్కూక్ మండల రజక సంఘం సీనియర్ నాయకులు పాపోల్ల రాజు



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని కాశిరెడ్డి పల్లి గ్రామ నికి చెందిన చినరాజ్ రాములు రాములమ్మ ఏకైక పుత్రిక సురేఖ వివాహం తుర్కపల్లి లోని రంగ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వేడుకకు రజక సంఘం సీనియర్ నాయకులు పాపోల్ల రాజు, కర్రోళ కర్ణకర్, కర్రోళ్ల నవీన్, తులసి కర్ణాకర్, బాబు,శేఖర్ ప్రవీణ్, చింటు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో రెండో బ్యాచ్ వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం ఎంపిఓ ఉషా కిరణ్ ఆధ్వర్యంలో ఈ ఐదు రోజుల శిక్షణలో నూతన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం వార్డు సభ్యులు విధులు నిర్వర్తించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది కావున ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలన్నీ మీ మీ గ్రామాలలో గ్రామ ప్రజలకు అందరికీ సంక్షేమ పథకాలు చేరదీసేటట్లు గ్రామ సమస్యలు, గ్రామ పరిధిలోని పరిష్కరించుకునేటట్లు ప్రతి వార్డు సభ్యుడు కృషి చేయాలని ఎంపిఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ అధికారులు రాజ్ కుమార్, సురేష్ బాబు, పరాన్, వివిధ గ్రామాల వార్డు సభ్యులు పాల్గొని శిక్షణ మాకెంతో ఉపయోగమైందని ప్రతి వార్డు సభ్యులు అభినందించారు.

## ఏసిఆర్ భృంగీ విద్యాసంస్థ లో హెల్త్ క్యాంప్

స్త్రీ లేకపోతే జననం లేదు

మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

ఎసిఆర్ విద్యాసంస్థల కార్యదర్శి ఏ ప్రమీల





**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** స్త్రీ లేకపోతే జననమే లేదని ఏసీఆర్ విద్యాసంస్థల కార్యదర్శి ఏ ప్రమీల చంద్రశేఖర్ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎసిఆర్ విద్యాసంస్థలో హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఏ ప్రమీల, డాక్టర్ చంద్రప్రియ మాట్లాడుతూ ఇది కేవలం ఒక రోజు కాదనీ ,సమాజంలో మహిళల శ్రమ, త్యాగం వారి గొప్పతనాన్ని గుర్తించే ఒక గొప్ప సందర్భమని కొనియాడారు. "స్త్రీ లేకపోతే జననం లేదనీ, స్త్రీ లేకపోతే గమనం లేదనీ స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదనీ తెలిపారు. మహిళ తల్లిగా, సోదరిగా, భార్యగా, కుమార్తెగా కుటుంబానికి వెన్నుముకగా నిలవడమే కాకుండా, విద్య, వైద్యం, వ్యాపారం, అంతరిక్షం, రాజకీయం ఇలా అన్ని రంగాలలో మహిళలు తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కుమారస్వామి, శివప్రసాద్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రేశ్వర స్వామి

## జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం





**విజేత,రాయికోడ్ :** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో కొలువుదీరిన శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి జాతర మహోత్సవాన్ని వచ్చే నెల (ఏప్రిల్) 6వ తేది సోమవారం నుండి 11వ తేదీ శనివారం వరకు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ రావ్(సతీష్),కార్యనిర్వహణాధికారి శివరుద్రప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు,డైరెక్టర్లు,గ్రామ పెద్దల సమక్షంలో జాతర ఏర్పాట్లపై శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సమావేశంలో ఆలయంలో చలువ పందిళ్లు,విద్యుత్ దీపాల ఏర్పాటు,భోజనాల ఏర్పాటు, జాతర గురించి గ్రామగ్రామాన తెలియపరుచుట,నాటక ప్రదర్శన,భజన కార్యక్రమం నిర్వహణ,జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలు వాటి నిర్వహణ పై ఈసమావేశంలో చర్చించారు.

## పరీక్షా సామాగ్రి అందజేసిన

## పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్



**విజేత ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం రూరల్ మండల పరిధిలోని పెద్దవెంకటగిరి ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ పరీక్షా సామాగ్రినిఅందించారని ప్రధానోపాధ్యాయులు దొడ్డాస్రవంతి తెలిపారు. పాఠశాల నుండి పదవతరగతి పరీక్షలకు హాజరవుతున్న ముప్పై మంది విద్యార్థినీ విద్యార్థులకు అడిగినదే తడవుగా పరీక్షాసామాగ్రిని, గతంలో పాఠశాల గ్రంధాలయానికి కుర్చీలు సమకూర్చిన పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు దొడ్డా స్రవంతి తెలిపారు. విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, వరలక్ష్మి, రమేష్, కృష్ణకుమారి, లక్ష్మణ్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎదిగిన వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలి

డాక్టర్ బి మన్మోహన్



**విజేత,గణపురం :** గణపురం మండల కేంద్రంలోని పీఎంశ్రీ ఆదర్శ మోడల్ పాఠశాలలో పీఎం శ్రీ పథకంలో భాగంగా డాక్టర్ బి మన్మోహన్ ముఖ్య వక్త గా మెంటరింగ్ బై ఏమినేంట్ ఎక్స్పర్ట్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు. చదువు యొక్క ప్రాముఖ్యతను తెలుపుచూ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎదిగిన ఉన్నతమైన స్థానంలో ఉన్న వ్యక్తులను ఆదర్శంగా చూపుతూ విద్యార్థులందరూ ఎలాంటి భయం లేకుండా పరీక్షలకు సంసిద్ధులు కావాలని, మనిషి ఎదుగుదలకు విద్యే అతి ముఖ్యమైన విషయం అని, మొబైల్, ఆల్కహాల్, సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని అవిరళ కృషితో ప్రిపేర్ కావాలని,ఉన్నత విద్యావకాశాలు పొంది ఉద్యోగం సాధించి తల్లిదండ్రులను మంచి పేరున తీసుకురావాలని అన్నారు.

# వేసవిని దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాలు ఏర్పాటు




**విజేత,, పినపాక :** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని జానంపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేశామని సర్పంచ్ ఉమామహేశ్వరి తెలియజేశారు. స్థానిక సెక్రటరీ కాజా హుస్సేన్ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రధాన కూడళ్ల వద్ద, ప్రజలు ఎక్కువగా రాకపోకలు చేసే ప్రదేశాల్లో ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రయాణికులకు, గ్రామస్తులకు చల్లని తాగునీరు అందుబాటులో ఉంచామన్నారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ ఏర్పాట్లు చేసినట్లు గ్రామపంచాయతీ ప్రతినిధులు తెలిపారు. గ్రామస్తులు ఈ సేవను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పేరం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

# తిప్పాపురంలో సిఆర్పిఎఫ్ సివిక్ యాక్షన్ ప్రోగ్రాం

ముఖేష్ కుమార్ సింగ్ కామాండెంట్





**విజేత వెంకటాపురం. నూగురు :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని తిప్పాపురం గ్రామంలో బి /81 సిఆర్పిఎఫ్ ఆలుబాక క్యాంపు ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్త గుంపు. కలిపాక, పెంక వాగు, గ్రామాల నుండి అధిక సంఖ్యలో ఆదివాసీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముఖేష్ కుమార్ సింగ్ కమాండెంట్ మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామంలోని ఆదివాసీలకు అండగా ఉంటూ అణగారిన కుటుంబాలకు ఆర్థికంగా అభివృద్ధి పరుస్తూ వారికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఆదివాసి కుటుంబాలకు ఆరోగ్యం పట్ల పలు క్యాంపులు నిర్వహిస్తామని అని అన్నారు. వారి ఆధ్వర్యంలో గ్రామస్తులకు 138 కుటుంబాలకు రేడియోలు, అందించారు. అలాగే 200 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి లక్ష రూపాయల మందులు పంపిణీ చేశారు. వచ్చినవారికి నీటి సదుపాయం భోజనం ఏర్పాటు చేసి గ్రామస్తులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వెంకటాపురం. సీఐ. రమేష్ వెంకటాపురం ఎస్ఐ తిరుపతిరావు. ఆలు బాకా సిఆర్పిఎఫ్ గణేష్ కుమార్, అసిస్టెంట్ కమాండెంట్, డాక్టర్ మోహత్ పోయిచి అసిస్టెంట్ కమాండెంట్, ఆలు బాగా సిఆర్పిఎఫ్ సిబ్బంది. మరియు తిప్పాపురం గ్రామ సర్పంచ్ చంద శిరీష, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ బాడిశా,సత్యం, మిడెం రామకృష్ణ, చింత నరసింహారావు, మిడెం లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు

# పాలెం ముస్లింలతో బీసీ,ఎస్సీల ఇఫ్తార్ విందులి





**విజేత,బాల్కొండ :** ఒకవైపు శరీరమంతా వివక్షతతో కూడిన మనువాదులు అంబేడ్కర్ గారికి పై నుంచి నీళ్ళు ఇచ్చేవారు. అలాంటి సమయంలో 1949లో ప్రఖ్యాత ముస్లిం మేధావి మౌలానా హసరత్ మొహాని డాక్టర్ అంబేడ్కర్ గారిని అక్కున చేర్చుకొని "ఇఫ్తార్ విందు" ఇచ్చిన ఐతిహాసిక ఘట్టం ఉంది. చరిత్రలో జ్యోతిరావు పూలే పాఠశాలల ఏర్పాటుకు హుస్మాన్ షేక్,ఫాతిమా షేక్ లు మద్దతు చేసిన సంగతి తెల్సిందే. చరిత్ర పొడవున బీసీ ఎస్సీలకు తమ ముస్లిం సోదరులతో అవినాభావ సంబంధ ముంది. దాని కొనసాగింపే ఇలాంటి విందులని పాలెం అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షులు మల్లూరి బాబురావు చరిత్రను ఈ సందర్భంగా వల్లించారు. జుమ్మ (శుక్రవారం)న సాయంత్రం 6:31 నిమిషాలకు మహమ్మదీయులు గ్రామ మస్జిద్ లో రోజా విడిచి,ఇఫ్తార్ లో మమేకమయ్యారు. తోడుగా బీసీలు ఎస్సీలు పాల్గొని రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ఐక్యతను చాటారు. ఇందులో అంబేద్కరైట్ సీనియర్ నేత మల్లూరి రాజారాం,బీసీ ప్రముఖులు కుర్మ దేవేందర్, జామ మస్జిద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ అజ్మద్, ఉపాధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ జహీర్,కార్యదర్శి ఎం.డి సలీం,అరీఫ్,కమాల్,ముస్లిం గురువు మౌలానా,జర్నలిస్టులైన సామ్రాట్ అశోక్,అంగులి మాలజీ,మూలనివాసి మాలజీ పాల్గొన్నారు.

# కార్మిక వర్గం నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసేంతవరకు దీర్ఘకాలిక పోరాటాలకు సిద్ధం కావాలి



**విజేత బెల్లంపల్లి :** నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో గోలేటి వర్క్ షాప్‌లో కార్మికులను కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, కార్పొరేట్లకు అనుకూలంగా కాంట్రాక్టీకరణకు దారులు తెరుస్తూ కార్మికులకు ఉద్యోగ భద్రత, వేతన భద్రత లేకుండా ఈ నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయడానికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పూనుకుందని తెలిపారు. ప్రైవేటీకరణకు అడ్డంకిగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను మార్చడమే ప్రభుత్వ ధ్యేయంగా పెట్టుకుందని విమర్శించారు. ఇప్పటికే దేశంలోని నవరత్న, మినీ రత్న, మహారత్న కంపెనీలను ఆదాని, అంబానీ, జిందాల్ వంటి కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టిన కేంద్ర ప్రభుత్వం, బొగ్గు పరిశ్రమను కూడా ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా సింగరేణి సంస్థను నిర్వీర్యం చేయడానికి సింగరేణి ఎక్స్‌ప్లోరేషన్ చేసిన బొగ్గు నిల్వలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. కాబట్టి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసేంతవరకు కార్మిక వర్గం దీర్ఘకాలిక పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ పి. రాజబాబు, శివారెడ్డి, భోగె రవీందర్, టిఎన్టియుసి రాష్ట్ర జనరల్ సెక్రటరీ టి. మని రామ్ సింగ్, జి. దుర్గయ్య, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఎండి చాంద్ పాషా, బండారి తిరుపతి (ఐఎఫ్టియు జిల్లా కన్వీనర్), అంబాల మహేందర్, సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు, ఎన్నాం శంకర్ (బెల్లంపల్లి ఏరియా బాధ్యులు), నీరటి రాజన్న (టిఎస్‌యుఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్), ఏఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఎం. పోషమల్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయింది

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ఎమ్మెల్యే రంగారెడ్డి.

పోచారం గ్రామంలో అధికారులతో సమీక్ష సమావేశం.





**విజేత, ఇబ్రహీంపట్నం :-** ప్రభుత్వ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా, అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రంగారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. గ్రామాలలోని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రజా ప్రభుత్వంలో ప్రజల కోసం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం, 99 రోజులపాటు నిర్వహించే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు చేకూరేలా అధికారులు కృషి చేయాలని, ఇప్పటికే పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తూ ఇందిరమ్మ ఇల్లు అందించడం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజల వద్దకే పాలనా అందిస్తున్నాం. ప్రజా ప్రభుత్వంలో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే వ్యవస్థకు స్వస్తి పలకుతూ ఈ కార్యక్రమం ప్రభుత్వం తీసుకుంది. అలాగే రేషన్ కార్డులు, ఉచిత బస్సు ప్రయాణం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, 500/- కే గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని, ప్రభుత్వం నుంచి వచ్చే మరిన్ని సంక్షేమ పథకాలు తప్పకుండా పేదలకు అందజేస్తామని తెలిపారు. పోచారం గ్రామంలో ప్రజా సమస్యలను తెలుసుకుని తక్షణమే ప్రజలమధ్యనే పరిష్కరిస్తామన్నారు. రైస్ మిల్, ప్లై వుడ్ లనుండి వస్తున్న పొల్యూషన్ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి గ్రామస్తులు తీసుకువచ్చారు. గ్రామస్థులు పొల్యూషన్ బోర్డు అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏఎంసి చైర్మన్ కంబాలపల్లి గురునాథరెడ్డి, ఏసిపి రాజు, గ్రామ సర్పంచ్ వెంకటేష్, ఎంపీడీవో బాల శంకర్, ఎంపిఓ పలు శాఖల అధికారులు, గ్రామ సెక్రెటరీ, వార్డు మెంబర్లు, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు పరిశుభ్రంగా ఉండటం విద్యార్థుల ఆరోగ్యానికి మరియు చదువుకు ఎంతో అవసరము ఎమ్మెల్యే జీఎస్సార్...





**విజేత:మొగుళ్ళపల్లి :** మొగుళ్ళపల్లి మండలం మోట్లపల్లి గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన శుభ్రత కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులు లిశ్రీ గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాఠశాల పరిసరాలను స్వయంగా శుభ్రపరిచి, విద్యార్థులకు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాలలు పరిశుభ్రంగా ఉండటం విద్యార్థుల ఆరోగ్యానికి మరియు చదువుకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యము ఎమ్మెల్యే జీఎస్సార్... భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్ళపల్లి మండలం మొట్లపల్లి గ్రామంలో శ్రీ రామోజు బతుకమ్మ - రాములు గార్ల ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమం ఘనంగా ప్రారంభించబడింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే లిలిగండ్ర సత్యనారాయణ రావు లి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాహిత పథకాల వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా లిఇందిరమ్మ ఇళ్లు పథకంలి ద్వారా గృహం లేని నిరుపేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు గృహ నిర్మాణం కోసం ప్రభుత్వం సహాయం అందిస్తుందని, ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి లోకిలాల్ , ఎంపీడీఓ సురేందర్ , ఎమ్మార్వో సునీత కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మొగుళ్ళపల్లి మండలం లోని ఎల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కూస సుమన్ నూతన గృహ ప్రవేశానికి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్ టి గ్రామానికి చెందిన వరికెలా కృష్ణారావు కుమారుడి వివాహ విందు కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు.

# ఒకేరోజు ముగ్గురు ప్రముఖ వ్యాపారస్తుల మరణం -- పట్టణంలో తీవ్ర విషాదం







**విజేత, పినపాక :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలానికి చెందిన ముగ్గురు ప్రముఖ వ్యాపారస్తులు ఈరోజు అనారోగ్య కారణాలతో మరణించడం పట్టణ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. పట్టణ అభివృద్ధికి, వ్యాపార రంగానికి తమదైన సేవలు అందించిన ఈ ముగ్గురు వ్యక్తుల మరణం మణుగూరు ప్రజలకు తీరని లోటుగా మారింది. మణుగూరులో ప్రముఖ మద్యం వ్యాపారిగా గుర్తింపు పొందిన డిఎన్‌సి వెంకన్న అనారోగ్యంతో శనివారం కన్నుమూశారు. ఇటీవలే ఆయన కుమారుడి వివాహం రెండు రోజుల క్రితమే ఘనంగా నిర్వహించబడగా, ఈ అకస్మాత్తు మరణం కుటుంబ సభ్యులు, స్నేహితులను తీవ్ర విషాదంలో ముంచేసింది. అలాగే మణుగూరులో గిన్నెల వ్యాపారంతో అందరికీ సుపరిచితులైన బేతంచెర్ల కోటయ్య కూడా కన్నుమూశారు. ఆయనకు ఇద్దరు కుమారులు బేతంచెర్ల వెంకటేశ్వర్లు మరియు బేతంచెర్ల శ్రీనివాస్ ఉన్నారు. వ్యాపార రంగంలో నిజాయితీతో, సరళ స్వభావంతో కోటయ్య గారు ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానం సంపాదించారు. ఇంకా మణుగూరులో జెమినీ జ్యూవెలరీ బంగారు షాపు ఎదురుగా మొదటిసారిగా దంచాయ్ (టీ) ను ప్రజలకు పరిచయం చేసిన వ్యక్తిగా పేరుగాంచిన కొండ్రు సీతారామయ్య కూడా మరణించడం మరో విషాదంగా మారింది. మణుగూరు ప్రజలకు ప్రత్యేకమైన దంచాయ్ రుచిని పరిచయం చేసి మంచి గుర్తింపు పొందారు. ఆయనకు ముగ్గురు కుమారులు అశోక్, గౌతమ్, కిరణ్ ఉన్నారు. మణుగూరులో వ్యాపార రంగంలో తమదైన ముద్ర వేసిన ఈ ముగ్గురు వ్యక్తుల మరణం పట్టణ ప్రజలను, వ్యాపార వర్గాలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. వారి సేవలను, స్నేహపూర్వక స్వభావాన్ని ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని పలువురు పేర్కొన్నారు. మణుగూరు ప్రజలు, వ్యాపారస్తులు ఈ ముగ్గురు ప్రముఖుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# మహిళలు కుటుంబం, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు



మహిళా దినోత్సవ వేడుకల్లో డాక్టర్ దుర్గాభవాని

**విజేత,,పినపాక :** పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ దుర్గాభవాని కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం డాక్టర్ దుర్గాభవాని మాట్లాడుతూ మహిళలు కుటుంబం, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సమాజంలో మహిళలకు సమాన హక్కులు, గౌరవం లభించాలనే లక్ష్యంతో మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# మహిళలలో ప్రధానంగా వచ్చే సర్వేకల్ క్యాన్సర్ నివారించేందుకు హెచ్ పి వి టీకా అందజేయాలి





జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

డాక్టర్ మధుసూదన్

**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** మహిళల్లో ప్రధానంగా వచ్చే సర్వేకల్ క్యాన్సర్ నివారణ లక్ష్యంగా హెచ్ పి వి టీకాను అందించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జయశంకర్ భూపాలపల్లి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ సర్వం సిద్ధం చేశారు.గత నెల 28న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమమును ఆవిష్కరించిన సంగతి తెలిసిందే.ఈనెల 8 తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్నిపురస్కరించుకొని టీకాలువేసే కార్యక్రమాన్ని జిల్లాలో ప్రారంభంమించనున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (100 పడకల ఆసుపత్రి) సిహెచ్ సి మహదేవపూర్, సిహెచ్సి చిట్యాల నందు14సంవత్సరాల నుండి15ఏళ్ల వయసులోపు బాలికలకు ఇవ్వనున్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని పీహెచ్సీల పరిధిలో మొత్తం 2400 మంది బాలికలు ఉన్నట్లు గుర్తించారు.వీరందరికీ ఈనెల 8 నుంచి హెచ్ పి వి (హ్యూమన్ పాపిలో మా వైరస్) టీకాలు ఇచ్చేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు.ఈ మేరకు మెడికల్ ఆఫీసర్లతో పాటు సూపర్వైజర్లు ఇతర పారామెడికల్ సిబ్బందితో ఇప్పటికే ఈటీకాపంపిణీ పైశిక్షణ సైతంపూర్తి చేశారు.గతంలో ఈ టీకా ప్రధాన నగరాల్లోని కార్పొరేట్ దవఖానాలలో మాత్రమే అందుబాటులో ఉండగా ప్రస్తుతం పేద మధ్య తరగతి వర్గాలకు సైతం అందుబాటులోకి రావడం శుభ పరిణామం.హెచ్పివి టీకాతో 95% రక్షణ ఉంటుందని, ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో వచ్చే క్యాన్సర్లు 4 శాతం వరకు సర్వైకల్ క్యాన్సర్లే ఉంటున్నాయని సర్వేలు చెబుతున్నాయి.హెచ్ పి వి వైరస్ దీర్ఘకాలికంగా ఇన్ఫెక్షన్లు కలిగించి క్యాన్సర్ కు దారితీస్తుందని,చిన్న పెద్ద తేడా లేకుండా వస్తుందని డి.ఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ తెలిపారు. ముఖ్యంగా చిన్న వయసులో వివాహం జరిగి వ్యక్తిగత పరిశుభ్రత లోపిస్తే ఈ వ్యాధి సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని,సర్వేకల్ క్యాన్సర్ నివారణకు హెచ్పివి టీకా 95% వరకు రక్షణ ఇస్తుందనిఆయన తెలిపారు.ఈ టీకాను గర్భిణీలు అలర్జీ ఉన్నవారుఇప్పటికే హెచ్ పి వి టీకా తీసుకున్నతిరిగి తీసుకోవద్దని ఆయన సూచించారు.అయితే ప్రస్తుతం ఈటీకాను నెలరోజులపాటు స్పెషల్ డ్రైవ్ కింద జిల్లాలోని మూడుప్రధానఆసుపత్రులలో అమలుచేస్తామని,ఆతర్వాత మరో 60 రోజులపాటు ఎంపిక చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సైతం ఈటీకాను అందుబాటులో ఉంచుతామన్నారు.3 నెలల ప్రత్యేక కార్యక్రమం అనంతరం సాధారణ టీకాకార్యక్రమంలో భాగంగాప్రతిబుధ,శనివారంలో మాత్రమే14 నుండి 15 ఏళ్లలోపు వయసు గల బాలికలకుఈహెచ్ బివి టీకాను వేస్తారని డాక్టర్ మధుసూదన్ తెలియజేశారు.

# బంధగిరి నగరంలో మళ్లీ రగిలిన పోడు వివాదం -- ట్రెంచ్ పనులు ఆపిన గిరిజన రైతులు







**విజేత,,పినపాక :** పినపాక మండలం బోటిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని బంధగిరి నగరంలో పోడు భూముల వివాదం మరోసారి ఉద్రిక్తతకు దారితీసింది. శనివారం తెల్లవారుజామున అటవీ శాఖ అధికారులు అక్కడికి చేరుకుని పోడు భూముల్లో ట్రెంచ్ (ఽతీవఅఎష్ట) ఏర్పాట్లు చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఆ భూముల్లో సాగు చేసుకుంటున్న గిరిజన పోడు రైతులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకొని ట్రెంచ్ పనులను ఆపే ప్రయత్నం చేశారు. పొద్దుపొడవకముందే ప్రారంభమైన ఈ కార్యక్రమం క్రమంగా ఉద్రిక్తతకు దారితీసింది. అటవీ శాఖ అధికారులు తమ విధి నిర్వహణలో భాగంగా ట్రెంచ్ పనులు చేపడుతున్నామని చెప్పగా, పోడు రైతులు తమ పూర్వీకుల నుంచి సాగు చేసుకుంటున్న భూములని వాదిస్తూ పనులను అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అరుణ, బీట్ ఆఫీసర్లు సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యను చర్చల ద్వారా పరిష్కరించే ప్రయత్నం చేశారు. అయితే పోడు రైతులు తమ భూములను వదులుకునే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. తమకు వారం రోజుల సమయం ఇవ్వాలని, ఈలోగా స్థానిక ఎమ్మెల్యేను మరియు జిల్లా కలెక్టర్ను కలిసి తమ సమస్యను వివరించుకుంటామని అధికారులను వేడుకున్నారు. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారడంతో అటవీ శాఖ అధికారులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. దీంతో స్థానిక సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సురేష్ సంఘటనా స్థలానికి చేరుకుని పోడు రైతులతో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించారు. రైతులు అధికారులను కాళ్లు పట్టుకుని తమ భూములు వదిలేయాలని వేడుకోవడం అక్కడ ఉన్న వారిని భావోద్వేగానికి గురిచేసింది. ఇదిలా ఉండగా అటవీ శాఖ అధికారులు పోడు రైతులు తమ భూములపై హక్కులు ఉన్నట్లు రాతపూర్వకంగా ఆధారాలు ఇవ్వాలని కోరారు. అయితే దీనికి పోడు గిరిజనులు అంగీకరించలేదు. దీంతో వివాదం మరింత తీవ్రరూపం దాల్చింది. ఈ విషయం తెలిసిన వెంటనే సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు నిమ్మల వెంకన్న, సిపిఎం మండల కార్యదర్శి దుబ్బా గోవర్ధన్, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి మడివి రమేష్ సంఘటనా స్థలానికి చేరుకుని పోడు రైతుల పక్షాన అటవీ శాఖ అధికారులతో చర్చలు జరిపారు. చర్చల అనంతరం మంగళవారం వరకు గిరిజన రైతులకు సమయం ఇస్తామని అధికారులు తెలిపారు. ఈలోగా తమకు సంబంధించిన సరైన ఆధారాలను లిఖితపూర్వకంగా అందజేయాలని కోరారు. లేదంటే మంగళవారం నుంచి మళ్లీ ట్రెంచ్ పనులు ప్రారంభిస్తామని అటవీ శాఖ అధికారులు స్పష్టం చేశారు. ఈ పరిణామాలతో గిరిజన రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ తమ భూములను రక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. బంధగిరి నగరంలో పోడు భూముల సమస్య మళ్లీ ఉత్కంఠభరిత పరిస్థితులను సృష్టించింది

# జీవన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావు

**విజేత, ఆర్మూర్ :** బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా శనివారం పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన గులాబీ బాస్ ఆశీర్వాదం తీసుకున్నారు. కేసీఆర్ కు పుష్ప గుచ్ఛం ఇచ్చి పాదాభివందనం చేసిన జీవన్ రెడ్డి ఆయనపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డికి కేసీఆర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో నూరేళ్లు ప్రశాంత జీవనం సాగించాలని, జీవితంలో ఇంకా మరెన్నో విజయాలు సాధించాలని కేసీఆర్ ఆశ్వీరదించారు.

**జీవన్ రెడ్డికి బర్త్ డే విషెస్ తెలిపిన కేటీఆర్**

ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి శనివారం తన పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్లో బీ ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు తీసుకొన్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ జీవన్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో జీవన్ రెడ్డి ప్రజా సేవలో మరిన్ని విజయాలు అందుకోవాలని కేటీఆర్ ఆకాంక్షించారు.

**జీవన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన హరీష్ రావు**

శాసనసభలో బీఆర్ఎస్ ఉప నేత,మాజీ మంత్రి హరీష్ రావు శనివారం పుట్టిన రోజు వేడుకలను జరుపుకుంటున్న పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.తన పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్లో హరీష్ రావును మర్యాద పూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు తీసుకన్నారు.ఈ సందర్భంగా ఆయన జీవన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడమే కాకుండా భవిష్యత్తులో కూడా ప్రజా సేవలో రాణించి మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు.





# టిడ్కో కాలనీవాసులకు వైద్య సౌకర్యం కల్పిస్తాం

ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** స్థానిక టిడ్కోకాలనీ వాసులకు పూర్తిస్థాయి వైద్య సౌకర్యం కల్పిస్తామని శాసనసభ్యు లు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. టిడ్కో కాలనీ వద్ద వత్తనపల్లి కాశి, వాడపల్లి సుబ్బరాజుల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీదైన వైద్య పరీక్షలతో సహా పేదలందరికీ ఉచిత వైద్యం, మందులు ఇచ్చే విధంగా ఏర్పాటు చేశారని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేద మధ్యతరగతి ప్రజలు ఉండే ఈ ప్రాంతంలో పూర్తిస్థాయి వైద్య సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీలో అనేక ఫిర్యాదులు వస్తున్నాయ ని వాటిని పరిష్కరిస్తామ న్నారు. పారిశుద్ధ్య విషయంలో కాలనీవాసులు వ్యక్తిగత శ్రద్ధ వహించాలన్నారు. తమ ఇంటితోపాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత చాలా ముఖ్యమ న్నారు. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు పేదలందరూ ఆధునిక గృహాల్లో ఉండాలనే లక్ష్యంతో ఇక్కడ 5340 గృహాలను నిర్మించారని తరువాత వచ్చిన జగన్ ప్రభుత్వ నిర్వాకంతో అనేక ఇబ్బందులు వచ్చాయని అన్నారు. జగన్ ఇల్లు అంటూ ఒక పద్ధతి లేకుండా రోడ్లు,డ్రైనేజీలు, విద్యుత్తు వంటి మౌలిక సౌకర్యాలు కల్పించకుండా ఇల్లు నిర్మించి నివాసయోగ్యం కాకుండా చేశారని విమర్శించారు.టిడ్కో గృహాలకు సంబంధించి బ్యాంకు రుణాల సమస్యను మంత్రి దృష్టికి తీసుకువెళ్లామని, త్వరలో పరిష్కారం అవుతుందని చెప్పారు. అందరికీ సొంత ఇల్లు ఉండాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇచ్చిన ఈ గృహాలను కొందరు అమ్ముకోవడం సరికాదన్నారు. పక్కా రిజిస్ట్రేషన్ చేసి ప్రభుత్వం మీకు ఇచ్చిన ఈ ఇంటిని మీ హక్కుగా భావించి, సంరక్షించుకోవాలని కోరారు. ఉగాది నాటికి గృహప్రవేశాలు చేయించటానికి చర్యలు చేపట్టినట్టు తెలిపారు. కాలనీలో క్రికెట్ మైదానం, దేవాలయం నిర్మించడానికి ప్రయత్నాలు చేస్తున్నామ న్నారు. వైద్య శిబిరం నిర్వహణకు సహకరించిన ప్రభుత్వ వైద్య సిబ్బందికి, ఆకాశం ఆసుపత్రి వారికి ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ ఎంతో దానగుణం ఉన్న బొలిశెట్టి శ్రీనివాస్ శాసన సభ్యునిగా ప్రజా సంక్షేమానికి, తాడేపల్లిగూడెం అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఆయన ఎమ్మెల్యే కావడం ప్రజల అదృష్టంగా తాను భావిస్తున్నానని అన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో పురపాలక సంఘాలలో భారీ ఎత్తున జరిగిన అవినీతి గురించి శాసనసభలో చర్చించి ప్రజాభిప్రాయాన్ని సభకు తెలియజేశారని అభినందించారు. ప్రధాని నరేంద్ర మోడీ మొదటిసారి ప్రధానమంత్రి అయిన వెంటనే స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రారంభించి పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇచ్చారని, వేల కోట్ల నిధులు కేటాయించారని తెలిపారు. పరిశుభ్రత ప్రాధాన్యాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కన్వీనర్ ఈతకోట తాతాజీ, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, అడపా ప్రసాద్, పుల్లా బాబి, పాలూరి వెంకటేశ్వరరావు, చాపల రమేష్,మద్దాల మణికుమార్, కేశవభట్ల విజయ్, ఘట్టం నాని, పసుమర్తి రామ లక్ష్మణ్, అడ్డగర్ల సురేష్, బైనిపాలపు ముఖేష్, నల్లగంచి రాంబాబు, మలపాక చిట్టి పాల్గొన్నారు.



# ఘనంగా మహిళా దినోత్సవం

**విజేత,రామసముద్రం :** రామసముద్రం మండల కేంద్రంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.రామసముద్రం ఉన్నత పాఠశాలలో శనివారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి హేమలత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని చెప్పారు. ఒకవైపు కుటుంబ భారాన్ని మరోవైపు ఉపాధ్యాయ వృత్తి భారాన్ని మోస్తూ మహిళలు ఎంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. రామసముద్రం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు ఎస్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడియాల మురళి మండల అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ప్రధాన కార్యదర్శి రమాదేవి , యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి హేమలత మాట్లాడుతూ రామసముద్రం మండలంలో అత్యధిక సంఖ్యలో మహిళా ఉపాధ్యాయుల పని చేస్తున్నట్లు తెలిపారు. మహిళా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తాము ఎప్పుడు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్వర్గీయ ఎస్టియు రాష్ట్ర నాయకుడు టివి రెడ్డి సతీమణి రజిని మండల విద్యాశాఖ మరియు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అలాగే మండలంలో మంచి సర్వీస్ అందజేస్తున్న ఎంఈఓ హేమలత సీనియర్ ఉపాధ్యాయులు తూర్పు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమలత తిరుమల్ రెడ్డి పల్లి ప్రధానోపాధ్యాయురాలు రుక్మిణి దేవి గొల్లపల్లి మోడల్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు షాహిర ను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకులు నరసింహులు,సురేష్ జిల్లా మహిళా కన్వీనర్ కుసుమ మండల కన్వీనర్ రాధమ్మ అధిక సంఖ్యలో మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి ప్రభుత్వ బాలికల వసతి గృహంపై ఆకస్మిక తనిఖీ చేసిన మట్టా





**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి పట్టణంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలు, ఆహార నాణ్యతను ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్టల్ వంటగదిని పరిశీలించి బాలికలకు వడ్డిస్తున్న ఆహారాన్ని స్వయంగా ఆయన రుచి చూశారు. అనంతరం బాలికలు నివసించే గదులను తనిఖీ చేసి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలపై వార్డెన్తో మాట్లాడి పలు సూచనలు చేశారు. బాలికలకు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, వసతి గృహాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని వార్డెన్కు సూచించారు. విద్యార్థినుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు సక్రమంగా అమలు కావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# అలరించిన విద్యార్థుల నృత్యాలు





**విజేత, బాల్కొండ :** బాల్కొండ మండల కేంద్రంలోని మదర్ తెరిసా హైస్కూల్లో శనివారం జరిగిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు మరియు వార్షికోత్సవ సభలో విద్యార్థులు చేసిన నృత్యాలు ఆహుతులను అలరించాయి. ట్రెండింగ్ లో ఉన్న జానపద పాటలకు మదర్ తెరిసా శ్రీ వేంకటేశ్వర హై స్కూల్ విద్యార్థులు చేసిన నృత్యాల సందడి తల్లిదండ్రులను విశేషంగా అలరించాయి.వివిధ విభాగాల్లో విద్యార్థుల ప్రతిభ ను గుర్తిస్తూ ప్రశంసా పత్రాలను పాఠశాల కరస్పాండెంట్ కే. రామలక్ష్మి విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో అందించారు.ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు తమ జ్ఞాపకాలను పాఠశాలల్లో గడిపిన మధుర క్షణాలను నెమరు వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ లు కే.సుబ్బారెడ్డి , కె.నరసింహారెడ్డి లు పాల్గొన్నారు.ం

# క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో నేషనల్ ఉమెన్స్ డే సెలబ్రేషన్స్



**విజేత, ఆర్మూర్ :** క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, చెపూర్,ఆర్మూర్ లో నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. మహిళల సాధికారత, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర మరియు మహిళా విద్య ప్రాముఖ్యతపై ప్రసంగాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళల ప్రతిభను గుర్తిస్తూ పలువురు మహిళా అధ్యాపకులను సన్మానించారు. విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మహిళల ప్రాధాన్యతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కట్కం శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలని, విద్య ద్వారా సమాజ అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషించాలని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, అసోసియేట్ ప్రొఫెసర్ పండిట్ వినీత మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ యశస్విని మాట్లాడుతూ,మహిళలు విద్య, సాంకేతికత,సామాజిక రంగాలలో సమానంగా ముందుకు సాగుతూ దేశ అభివృద్ధికి ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని, విద్య ద్వారా మహిళలు మరింత సాధికారత సాధించగలరని పేర్కొన్నారు.అలాగే మహిళల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మహిళలు ధైర్యంగా తమ లక్ష్యాలను సాధిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో హాస్టల్ నిర్మాణానికి స్థలం పరిశీలించిన మట్టా





**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాల మరియు ఉర్దూ పాఠశాల పరిధిలో నిర్మించనున్న హాస్టల్కు సంబంధించి స్థలాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ స్థానిక ఎమ్మార్వోతో కలిసి పరిశీలించారు. సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చొరవతో ఈ హాస్టల్ మంజూరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా హాస్టల్ నిర్మాణానికి అనుకూలమైన స్థలాన్ని పరిశీలిస్తూ అధికారులతో మాట్లాడారు. విద్యార్థినులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ హాస్టల్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# హాస్టలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల విద్యాశాఖ అధికారి



**విజేత, బాల్కొండ :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలోని పలు హాస్టల్లో ఆకస్మాత్తుగా తనిఖీ చేసిన మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ బాల్కొండ మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల హాస్టల్,కస్తూరిబా విద్యాలయాన్ని,సమీకృత బాలుర సంక్షేమ వసతి గృహాన్ని,మహాత్మ జ్యోతిబాపూలే హాస్టల్ ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.మోడల్ స్కూల్ బాలికల హాస్టల్లో మెనుకు సరిపడా సరుకులు అందుబాటులో లేవని పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని,నీటి వసతి కటకట ఉందని విద్యార్థినిలు వాపోయారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కేర్ టేకర్ని వెంటనే తొలగించాలన్నారు.కేర్ టేకర్ ఏమాత్రం మెనూ పాటించడం లేదని,విద్యార్థులకు అందించే కూరగాయలు,బూస్ట్, బిస్కెట్లు తదితర వస్తువులన్నీ అమ్ముకున్నారని విద్యార్థినిలు తెలిపారు.ఆ తర్వాత కస్తూరిబా పాఠశాలను సందర్శించడం జరిగింది.అక్కడ విద్యార్థులకు మెనూ ప్రకారం అల్పాహారాన్ని అందించడం గమనించడం జరిగింది,తదుపరి సమీకృత బాలుర వసతి గృహం,మహాత్మ జ్యోతిబాపూలే బాలికల వసతి గృహాన్ని సందర్శించడం జరిగింది.సూచి సుబ్రత పాటించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని లేనిచో క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



# ఇండిపెండెంట్ కౌన్సిలర్ అభ్యర్థి కాంగ్రెస్ పార్టీలో చేరిక



**విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ పట్టణ 19వ వార్డ్ కౌన్సిలర్ విజయ్ అగర్వాల్, నాథన్ పాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి అన్న సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విజయ్ అగర్వాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనకు ఇంటి పార్టీ అని అనివార్య కారణాల వల్ల తాను ఇండిపెండెంట్ గా పోటీ చేసి గెలవడం జరిగిందని ఈ విషయంలో ఎవరినైనా నొప్పించి ఉంటే క్షమించాలని,తనకి కచ్చితంగా 19వ వార్డ్ నుండి గెలుస్తానని నమ్మకం ఉండడంతోనే పోటీ చేశానని ఇదే విషయాన్ని గతంలోనే బోధన్ శాసనసభ్యులు ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి ఆర్మూర్ 19వ వార్డ్ నుండి కచ్చితంగా గెలిచి కాంగ్రెస్ పార్టీ కి గిఫ్ట్ గా తీసుకొస్తానని చెప్పినట్టు తెలిపారు.తాను చెప్పినట్టు గానే 19వ వార్డ్ నుండి గెలిచి వచ్చానని తనను గెలిపించిన వార్డ్ ప్రజలకి ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఏబీ చిన్నా,ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ గోనె లహరి,వైస్ చైర్మన్ కాటిపల్లి వెంకటరెడ్డి,మెడిసిటీ దామోదర్ తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు






**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం కళాశాల ప్రాంగణంలో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ ఆధ్వర్యంలో గ్రంథాలయం, తరగతి గదులు, ప్రయోగశాలలు, ఇతర విభాగాలను సమగ్రంగా శుభ్రం చేయించారు. వివిధ విభాగాల్లో పేరుకుపోయిన వ్యర్థ పదార్థాలు, తుక్కును తొలగించి కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కౌన్సిలర్లు నీలి హారిక, శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దావ రమేష్ బాబు, శ్రీను లడ్డు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ స్వాతి మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా శుభ్రత పాటించాలని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కళాశాల అభివృద్ధి, సంస్థాగత బలోపేతానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. విద్యార్థులు, బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, గ్రంథాలయ ఇన్చార్జి మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, సూపరింటెండెంట్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని చిన్నప్పటి నుంచే అలవర్చుకోవాలి

## ప్రముఖ వైద్యులు ప్రవీణ్ కుమార్






**విజేత,పాపన్నపేట :** ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని చిన్నప్పటినుండే అలవర్చుకోవాలని బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు ప్రవీణ్ కుమార్ అన్నారు. పాపన్నపేట ఉన్నత పాఠశాలలో శనివారం విషయ నిపుణులతో సంభాషణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య వక్త గా విచ్చేసి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మంచి అలవాట్లు మంచి జీవితాన్ని నిర్మిస్తాయని అన్నారు. అదే విధంగా కెరీర్ గైడెన్స్ పై చార్టెడ్ అకౌంటెంట్ వంశిధర్ విద్యార్థులకు ఏ కోర్సు ఏ విధంగా ఎన్నుకోవాలో, కోర్సులో రాణించాలంటే ఏవిధమైన నైపుణ్యాలు ఉండాలో తెలిపారు. రోల్ మోడల్ గా విచ్చేసిన ప్రియాంక బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని, దైర్యం గా ఉండాలని, చదువుతోనే అన్ని సాధ్యమని అన్నారు.అనంతరం కెరీర్ గైడెన్స్ కరపత్రాలను ఆవిష్కరించారు. వారిని ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి , ఉపాధ్యాయులు వెంకటేశం, అంజాగౌడ్, నాగరాజు, యాదయ్య, రియాజ్, కృష్ణ కాంత్ ,మోహన్ రావు, నర్సింలు, రమేష్, విశ్వనాథ్, ఇందిర, పద్మ, అన్నపూర్ణ, రజిత , లక్ష్మి, సుభాష్ ,శ్రీను పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు 'సేవా నారీ' నాంది








**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల వేదికగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వింగ్స్ ఆఫ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'సేవా నారీ మహిళా విభాగం' ప్రారంభోత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. మహిళల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా శక్తి, శిక్షణ, ఆరోగ్యం, ప్రతిభ అనే నాలుగు ప్రధాన విభాగాలను ఈ సందర్భంగా లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి కే. మాధవి, జూనియర్ సివిల్ జడ్జి కే. లలిత జ్యోతి ప్రజ్వలన చేశారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమని, ప్రతి మహిళా తన హక్కులపై అవగాహన పెంచుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ వేడుకలో సమాజ సేవలో నిరంతరం శ్రమిస్తున్న మున్సిపల్ కార్మికులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, కోలాటం శిక్షకులు, మహిళా ఆటో డ్రైవర్లను సేవా నారీ బృందం శాలువాలు, స్మారక చిహ్నాలతో ఘనంగా సత్కరించింది. సమాజానికి వెన్నెముకగా నిలుస్తున్న ఈ శ్రమజీవుల సేవలను గుర్తించి గౌరవించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమైం ది. ?కార్యక్రమంలో ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శోభా రాణి, లోటస్ హై స్కూల్ ప్రిన్సిపాల్ బొలిశెట్టి దేవి ప్రియ, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పైడికొండల సింధు, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్. ప్రశాంతి, మాజీ కౌన్సిలర్ గొర్రెల సునీత, మున్సిపల్ ఏపిఓ రజిని పాల్గొని మహిళా విద్య, ఆరోగ్యం సామాజిక మార్పు ప్రాముఖ్యతను వివరించారు. భవిష్యత్తులో సేవా నారీ విభాగం ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి మహిళా లోకానికి అండగా నిలుస్తామని నిర్వాహకులు ప్రకటించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు, అధ్యాపకులు మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని సేవ నారి కోఆర్డినేషన్ మేనేజర్ వి. భాగ్య శ్రీ, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు సి హెచ్ కావ్య, బి. ప్రియాంక, స్టూడెంట్ కోఆర్డినేటర్లు పి. అనూష, ఆర్. నవ్య శ్రీ, జె. ఉమా, పి. పావని సమర్థవం తంగా నిర్వహించారు.

# పసుమర్రు గ్రామాభివృద్ధిపై దృష్టి పెట్టండి. ఆటోనగర్ అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి : ప్రత్తిపాటి







**విజేత పసుమర్రు :** పసుమర్రు ప్రజల తాగునీటి అవసరాలకు బొప్పూడి లిఫ్ట్ నుంచి స్థానిక చెరువును నీటితో నింపండి. ఆటోనగర్ కార్మికులు లేవనెత్తిన సమస్యలు రోజుల వ్యవధిలో పరిష్కారం కావాలి. సంకురాత్రి పాడు గ్రామాభివృద్ధి పనులపై ప్రతిపాదనలు సిద్ధం చేయండి. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో మాజీమంత్రి ప్రత్తిపాటి. పసుమర్రు ప్రజల తాగునీటి అవసరాల నిమిత్తం, వేసవిలో ఎదురయ్యే నీటిఎద్దడి దృష్ట్యా ఇప్పుడే గ్రామంలోని చెరువును నీటితో నింపాలని, బొప్పూడి లిఫ్ట్ నుంచి నీటిని తరలించేలా చూడాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆర్ డబ్ల్యూఎస్, పంచాయతీ అధికారులకు సూచించారు. శనివారం ఆయన తన నివాసంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహించి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పసుమర్రు గ్రామస్తులు ప్రత్తిపాటిని కలిసి గ్రామాభివృద్ధి, ఇతర సమస్యలు తెలియచేస్తూ వినతిపత్రం అందించారు. వారి వినతిని పరిశీలించిన ప్రత్తిపాటి.. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారుల్ని ఆదేశించారు. తాగునీటి సమస్య లేకుండా గ్రామంలోని చెరువును వెంటనే నీటితో నింపాలని పంచాయతీ, ఆర్ డబ్ల్యూఎస్ సిబ్బందికి సూచించారు. సీఎస్సార్ నిధులతో ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతామని ఈ సందర్భంగా ప్రత్తిపాటి గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

**ఆటోనగర్ సమస్యల్ని రోజుల వ్యవధిలో పరిష్కరించండి..**

ఆటోనగర్ కార్మికులకు స్థానికంగా కేటాయించిన ప్లాట్లలో కొలతలు తేడాలున్నాయని, హద్దులు సరిగా లేనందున సమస్యలు వస్తున్నాయని, రెండో ఫేజ్ లో రోడ్లు , కాలువలు నిర్మించాల్సి ఉందని, నీటి అవసరాలకోసం బోర్లు వేయించాలని, ఆటోనగర్ ప్రవేశంలో ప్రత్యేక స్వాగతద్వారం (అర్చీ) నిర్మించాలని స్థానిక కార్మికులు ప్రత్తిపాటిని కోరారు. తాము ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలియచేస్తూ వారు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. వారి విజ్ఞప్తిపై స్పందించిన ప్రత్తిపాటి ప్లాట్ల హద్దుల సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టాలని మండల సర్వేయర్ ప్రసాద్ కు సూచించారు, ఆటోనగర్ లో బోర్లు వేయాలని ఆసిస్ట్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధుల్ని కోరాకు. ప్రత్తిపాటి విజ్ఞప్తిపై వారు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే బోర్లు వేస్తామని చెప్పారు. ఆర్చీ నిర్మాణం.. రోడ్లు, కాలువల ఏర్పాటుపై దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి, స్థానిక మున్సిపాలిటీ, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నరసింహారావులకు సూచించారు. ఆటోనగర్ కార్మికులు చెప్పిన సమస్యలన్నీ రోజుల వ్యవధిలోనే పరిష్కారం కావాలన్నారు.

**గతేడాది తలెత్తిన తాగునీటి సమస్యలు ఈ ఏడాది పునరావృతం కాకూడదు..**

పట్టణ ప్రజల నుంచి వచ్చిన వినతులు పరిశీలించిన ప్రత్తిపాటి.. చిన్నచిన్న సమస్యలను యంత్రాంగం అశ్రద్ధ చేయడం తగదని, మంచినీరు, రోడ్లు, పారిశుధ్య నిర్వహణా లోపాలు వంటి వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని స్పష్టంచేశారు. మున్సిపల్ సిబ్బంది పట్టణ ప్రజల తాగునీటి సమస్యపై వెంటనే దృష్టి సారించాలని, గతేడాది తలెత్తిన నీటిసరఫరాలో ఏర్పడిన లోపాలు మరలా ఈ ఏడాది ఎక్కడా పునరావృతం కాకూడదని ప్రత్తిపాటి ఆదేశించారు. నాదెండ్ల మండలం సంకురాత్రి పాడు గ్రామంలో సీసీరోడ్లు, ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని, శ్మశానికి వెళ్లే దారిలో వాగుపైన రూ.22 లక్షలతో నిర్మించే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు ప్రత్తిపాటికి వినతిపత్రం అందించారు. గ్రామస్తులు చెప్పిన అభివృద్ధి అంశాలపై వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.

# కిడ్నీ బాధితుడికి అండగా నిలిచిన మాజీమంత్రి





**విజేత చిలకలూరిపేట :** 20 రోజుల క్రితం తన దృష్టికి వచ్చిన సమస్యను సీఎంవో కార్యాలయ వర్గాల దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం సాయం అందేలా చేసిన ప్రత్తిపాటి ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.9 లక్షల ఎల్.వో.సీని కిడ్నీ వ్యాధిగ్రస్తుడు సాయి తల్లికి అందచేసిన ఎమ్మెల్యే వైద్యచికిత్స అందిస్తున్న ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి, బాధితుడు కోలుకునేవరకు మెరుగైన వైద్యం అందించాలని సూచించిన ప్రత్తిపాటి పట్టణంలోని 6 వార్డు (ఎన్టీఆర్ కాలనీ)కి చెందిన కిడ్నీ బాధితుడు గుంటూరు సాయి అనారోగ్య సమస్యను అతని తల్లి, ఇతర కుటుంబసభ్యులు తన దృష్టికి తీసుకొచ్చిన వెంటనే ప్రభుత్వాన్ని సంప్రదించి, సీఎంవో కార్యాలయ సిబ్బందితో మాట్లాడటం జరిగిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బాధితుడి ఆరోగ్య సంరక్షణకోసం, నాణ్యమైన వైద్యసేవల నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.9 లక్షల ఎల్. వో.సీని ప్రత్తిపాటి శనివారం సాయి తల్లి శ్రీమతి గుంటూరు రమాదేవికి అందించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ, చిన్న వయసులోనే సాయి రెండు కిడ్నీలు దెబ్బతిని, మంచానికే పరిమితం కావడం బాధాకరమన్నారు. బాధితుడికి తండ్రి లేరని, తల్లి రెక్కల కష్టమే ఆ కుటుంబానికి ఆధారమని, ఈ పరిస్థితుల్లో వారికి అండగా నిలుస్తామని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. అలానే పురుషోత్తమపట్నం కు చెందిన కాటేరు లక్ష్మీ కు 2లక్షల రూపాయల ఎల్.వో.సి. నీ అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బత్తినేని శ్రీనివాసరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అందరి భాగస్వామ్యంతో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక




జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ

2కే రన్ లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే, మేయర్



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** అందరి భాగస్వామ్యంతో జిల్లాలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేస్తామని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం నగరంలో 2కే రన్ నిర్వహించారు. కంటేశ్వర్ బైపాస్ రోడ్డు నుంచి చేపట్టిన ఈ పరుగును కలెక్టర్ ఇలా త్రిపాఠి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, నగర మేయర్ ఉమారాణి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. కంటేశ్వర్ బైపాస్ నుండి ప్రధాన మార్గాల మీదుగా పాత ఆర్డీఓ కార్యాలయం వరకు 2కే రన్ కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో సరికొత్త ఆలోచనలతో సృజనాత్మకతను చాటేలా కార్యక్రమాలు అమలు చేయాలని అధికారులకు సూచించారు. అంకిత భావం, చిత్తశుద్ధితో ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో పాల్గొనే అధికారులు, సిబ్బందిని గుర్తించి ఉత్తమ అవార్డులు అందజేస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. వివిధ వర్గాల ప్రజలకు పెద్ద ఎత్తున మేలు చేకూరేలా సమర్థవంతంగా కార్యక్రమాలు అమలు చేయాలని, అందరినీ భాగస్వాములు చేయాలని సూచించారు. నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ది నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు మంచి పేరు తేవాలన్నారు. వైద్య శాఖతో సమన్వయం చేసుకుని మహిళలు అందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన బాలికలకు సర్వైకల్ క్యాన్సర్ నిరోధం కోసం హెచ్.పీ.వీ వ్యాక్సిన్ తప్పక ఇప్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మున్సిపల్ కార్మికులకు ప్రయోజనం చేకూరేలా, వారి న్యాయమైన కోరికలు పరిష్కారం అయ్యేలా తనవంతు కృషి చేస్తానని కలెక్టర్ అన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఆయా శాఖల వారీగా విస్తృత స్థాయిలో అమలు చేస్తూ నగర అభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సదుపాయాలు మెరుగుపర్చేందుకు ప్రగతి ప్రణాళిక ఎంతో చక్కటి కార్యక్రమమని, అధికారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించి చక్కటి పేరు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డిప్యూటీ కమిషనర్ రవి బాబు, తహసీల్దార్ విజయ్ కాంత్ రావు, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా నిరోధానికి సాలూర వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు

## కలెక్టర్ తో కలిసి ప్రారంభించిన టీ.జి.ఎం.డీ.సీ మేనేజింగ్ డైరెక్టర్ భవేష్ మిశ్రా



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పొరుగు రాష్ట్రాల నుండి ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో అడ్డుకునేందుకు వీలుగా తెలంగాణ రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ పకడ్బందీ చర్యలు చేపట్టింది. నిజామాబాద్ జిల్లా సరిహద్దులోని సాలూర వద్ద టీ.జీ.ఎం.డీ.సీ ఆధ్వర్యంలో ఇంటర్ స్టేట్ చెక్ పోస్ట్ ను నెలకొల్పారు. కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ భవేష్ మిశ్రా చెక్ పోస్ట్ ను శనివారం లాంచనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ చెక్ పోస్ట్ వద్ద వేయింగ్ మెషిన్ తో ఇసుక వాహనాల తనిఖీలు నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. తద్వారా అక్రమ ఇసుక రవాణాతో పాటు, ఓవర్ లోడింగ్ ను సైతం నిరోధించేందుకు ఆస్కారం కలిగిందని ఎం.డీ భవేష్ మిశ్రా ఈ సందర్భంగా వెల్లడించారు. ఆన్లైన్ లో బుకింగ్ చేసుకుని మహారాష్ట్ర నుండి నిర్ణీత పరిమాణంలో నిబంధనలకు అనుగుణంగా ఇసుకను తరలించవచ్చని, అయితే సాలూర చెక్ పోస్ట్ వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు. ఇదివరకు చెక్ పోస్ట్ లేకపోవడం వల్ల ఇసుక రవాణా విషయంలో పలు అక్రమాలు జరిగేవని, ఈసారి అలాంటి వాటికి ఆస్కారం లేకుండా రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన సాలూర వద్ద జిల్లా యంత్రాంగం సహకారంతో ప్రత్యేకంగా చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనివల్ల అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవడంతో పాటు తెలంగాణ ప్రభుత్వానికి ఆదాయం సమకూరనుందని తెలిపారు. అంతేకాకుండా ఓవర్ లోడ్ సమస్యను నిరోధించడం ద్వారా రోడ్లు చెడిపోకుండా, రోడ్డు ప్రమాద సంఘటనలు జరుగకుండా నిలువరించవచ్చని అన్నారు. అదేవిధంగా నిజామాబాద్ కు సమీపంలోనే మహారాష్ట్ర ఇసుక క్వారీలు ఉన్నందున ఇసుక అవసరమైన వారికి తక్కువ ధరకే ఇసుక లభ్యం అయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. మంజీరాలో ఇసుక తవ్వకాలకు సంబంధించి సరిహద్దు సమస్య తలెత్తకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో పకడ్బందీ చర్యలు తీసుకున్నామని తెలిపారు. తెలంగాణ భూభాగాన్ని గుర్తిస్తూ స్పష్టంగా సరిహద్దులు ఏర్పాటు చేశామని అన్నారు. ఇసుక అక్రమ రవాణా విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తోందని, ఇటీవల కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలోనూ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలని ఆదేశించడం జరిగిందని గుర్తు చేశారు. ఇసుక తవ్వకం, రవాణాలో పారదర్శకత కోసం ప్రభుత్వం ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టిందని, ఇప్పటికే నిజామాబాద్ సహా రాష్ట్రంలోని నాలుగు జిల్లాలలో ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నామని ఎం.డీ భవేష్ మిశ్రా గుర్తు చేశారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చెక్ పోస్ట్ నిర్వహణ సజావుగా జరగాలని, గట్టి నిఘాను కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ ఏ.డీ సంజయ్, ల్యాండ్ అండ్ సర్వే ఏ.డీ అశోక్, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకే రాజకీయం



ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయడానికి రాజకీయాల్లో ఉండాలని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం 25వ వార్డుకు చెందిన గొల్ల నాగ వెంకట మల్లేశ్వరరావు (మార్కెట్ పండు) సామాజిక వర్గానికి చెందిన మిత్రబృందం 100 మంది ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాల నాయకులు, కార్యకర్తలు వైసీపీ నుంచి జనసేన లో చేరారు. వారికి జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాల సాధనకు జనసైనికులు కృషి చేయాలన్నారు. స్వచ్ఛమైన రాజకీయాల కోసం, ఒక మంచి మార్పు కోసం జనసేన పార్టీ ఆవిర్భవించిందని, జనసేన సిద్ధాంతాల పట్ల రాష్ట్రవ్యాప్తం గా ప్రజాదరణ పెరుగుతోంది అన్నారు. యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పవన్ నిస్వార్థ రాజకీయాలకు, పరిపాలన దక్షతకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని చెప్పారు. మరో 25 ఏళ్లు ఉన్నతమైన,ఆదర్శవంతమైన రాజకీయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పవన్ రాజకీయం చేస్తున్నారన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకునే విధంగా జనసేన కృషి చేస్తున్నదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా పనిచేస్తుందన్నారు. తాడేపల్లిగూడెంలో పూర్తిస్థాయిలో మౌలిక సౌకర్యాల అభివృద్ధికి పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టామని,ప్రజలందరూ సహకరించాలని కోరారు. జనసేన సిద్ధాంతాలకు కట్టుబడి,స్థిరంగా పనిచేయాలని ఈరోజు జనసేన,రేపు మరో పార్టీ అంటూ నిలకడలేని విధంగా వ్యవహరించొద్దని హితవ్ తెలిపారు. స్థిరంగా పనిచేసే వారికి ప్రజల్లో మంచి గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పాలూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూడి సురేంద్ర, మద్దాల మణికుమార్,పుల్లా బాబి, పాలూరి వెంకటేశ్వరరావు, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్, చాపల రమేష్, అడ్డగర్ల సూరి, బైని పాలెపు ముఖేష్, గట్టెం నాని, మలపాక చిట్టి, నల్లగంచి రాంబాబు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి



ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

వివిధ శాఖల పనితీరుపై సమీక్షా సమావేశం

**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** కూటమి ప్రభుత్వం చేపట్టిన అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ఫలితాలను ప్రజలకు సకాలంలో అందించే విధంగా ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేయాలని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అధికారులకు సూచించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల పనితీరుపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు కోసం బృహత్తర ప్రణాళికలను రూపొందించా రని తెలిపారు. కూటమి ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చే విధంగా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేయాలని ఆయన కోరారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం లోని పట్టణం, గ్రామాలలో వేసవి దృష్ట్యా తాగునీటికి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు. విద్యుత్ శాఖ అధికారులు వేసవిలో విద్యుత్ అధిక వినియోగం దృష్ట్యా మైన చర్యలు చేపట్టాలన్నారు. వేసవి తాపం నుంచి ప్రజలకు వీలైనంత ఉపశమనం కలిగే విధంగా అధికారులు పనిచేయాలన్నా రు. రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు అందుతున్న వివిధ పథకాలను నిరంతర సమీక్షించి ఎలాంటి అవాంతరాలు లేకుండా లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు చేరే విధంగా కృషి చేయాలన్నారు. టిడ్ కో గృహాల లబ్ధిదారులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నా రు. ఇల్లు లేని పేదలకు పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు ఇచ్చే విధంగా ప్రభుత్వం పథక రచన చేసిందని, అర్హులైన పేదలకు ఇల్లు ఇచ్చే విధంగా కృషి చేయాలన్నారు. వృద్ధాప్య పెన్షన్లు తదితర సామాజిక పింఛన్ల విషయంలో పూర్తిస్థాయి అవగాహనతో పని చేయాలన్నారు. ప్రజారోగ్య విషయంలో పారిశుద్ధ్య శాఖ యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేయాలి అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన ఔషధాలు అందుబాటులో ఉంచి, ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించాలని కోరారు. విద్యాశాఖ అధికారులు ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల అమలు ను పర్యవేక్షించాలన్నారు. మధ్యాహ్న భోజన నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలన్నారు. విద్యా ప్రమాణాలు మెరుగయ్యే విధంగా, ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నియోజకవర్గం లో చేపట్టిన వివిధ రహదారుల నిర్మాణం, డ్రైనేజీలు, అభివృద్ధి కార్యక్రమాల లో నాణ్యత లోపాలు లేకుండా అధికారులు అప్రమత్తం గా ఉండాలని ఎమ్మెల్యే కోరారు. శాసనసభ సమావేశాలలో తాడేపల్లిగూ డెం పట్టణానికి సంబంధించి అనేక అంశాలను సభలో చర్చించి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. త్వరలోనే పట్టణానికి సంబంధించి అభివృద్ధి పథకాలకు నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉందని, అందుకు తగిన ప్రణాళికలు అధికారుల సిద్ధం చేయాలని కోరారు. మార్చి 12 నుంచి 22 వరకు నిర్వహించే శ్రీశ్రీశ్రీ బలుసులమ్మ వారి జాతర మహోత్సవానికి తాడేపల్లిగూడెం ప్రజలతోపాటు,రాష్ట్రం నలుమూలల నుంచి,విదేశాల నుంచి భక్తులు వస్తారన్నారు. జాతరకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు,సిబ్బంది అంకితభావంతో ప్రజలకు సేవలు అందించాలని ఎమ్మెల్యే కోరారు. సమీక్ష సమావేశంలో రెవెన్యూ, పురపాలన, విద్యుత్తుశాఖ, రోడ్లు, భవనాలు,రవాణా శాఖ పోలీసు, విద్యాశాఖ,ఆరోగ్య శాఖ తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల మహా ధర్నాను విజయవంతం చేయాలి

ఉమ్మడి మెదక్ జిల్లా టీవీఎఈ జేఏసీ జాయింట్ సెక్రెటరీ చంద్రబానప్ప



**విజేత,పాపన్నపేట :** తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్, అన్మ్యాండ్ వర్కర్స్,పీస్ రేట్ కార్మికుల కోసం ఈనెల10న హైదరాబాద్ టీజీ ఎస్పీడీసీఎల్ మింట్ కాంపౌండ్ ఆఫీస్ ముందు తెలంగాణ రాష్ట్ర టీవీఎస్ జేఏసీ ఆధ్వర్యంలో జరపతలపెట్టిన ఆర్టిజన్ కార్మికుల మహాధర్నాను విజయవంతం చేయాలని టీవిఏఈ జేఏసి ఉమ్మడి మెదక్ జిల్లా జాయింట్ సెక్రటరీ బి.చంద్రబానప్ప పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విద్యుత్ సంస్థలోని యాజమాన్యాలకు ఎలాంటి ఆర్థిక భారం పడని ఆర్టిజన్ కార్మికులందరికీ కన్వర్షన్ ఇచ్చి ఏపిఎస్ఈబి రూల్స్ వర్తింపజేయాలన్నారు. సంస్థను నమ్ముకుని పనిచేస్తున్న అనూమాండ్ వర్కర్స్ నీ ఆర్టిజన్లుగా గుర్తించాలన్నారు. విద్యుత్ సంస్థలో పని చేస్తున్న మీటర్ రీడర్స్,ఎస్ పి ఎం వర్కర్స్,సెక్యూరిటీ గార్డు అందరినీ 30రోజుల పని దినాలను వర్తింపచేస్తూ జీ.ఓ నెంబర్ 11ప్రకారం వేతన చట్టాలను అమలు చేయాలని కోరారు.ఇటు యాజమాన్యం, అటు రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలపై నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోందన్నారు.భారత రాజ్యాంగం ప్రకారం బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించినటువంటి సమ్మె చివరి అస్త్రంగా పేర్కొంటూ కార్మికులందరూ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నిత్యం రాష్ట్రంలో అందరికీ వెలుగులు పంచుతూ కార్మికుల కుటుంబాలు మాత్రం చీకట్లో మగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.సమ్మెకు పూర్తి బాధ్యత యాజమాన్యం,రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

# లంకాసాగర్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం

స్వయంగా వైద్యం అందించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.



**విజేత, సత్తుపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ప్రజాపాలన -- ప్రగతి పదం కార్యక్రమం 90 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఖమ్మం జిల్లా వైద్య శాఖ ధ్వర్యంలో పెనుబల్లి మండలం లంకాసాగర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించి గ్రామ ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఒక వైద్యురాలిగా స్వయంగా ప్రజలకు, విద్యార్థులకు వైద్యం అందించి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు. గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మరింత మెరుగుపర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ సి డాక్టర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, పెనుబల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, పెనుబల్లి మండలం మరియు లంకాసాగర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామ పరిశుభ్రత అందరి బాధ్యత..

ముల్కల పల్లి గ్రామ సర్పంచ్ నాంపెల్లి శ్రీ వాణి - రమేష్..



**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ముల్కల పల్లి గ్రామంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో పాల్గొని డబల్ బెడ్ రూమ్ ఇళ్లను శుభ్రం చేయించిన సర్పంచ్ శ్రీవాణి రమేష్. వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఇక్కడ పడితే అక్కడ చెత్త వేయకూడదని రోడ్ల పైన చెత్త వేస్తే ఆరోగ్య సమస్యలు వస్తాయని ప్రజలు గ్రామాన్ని శుభ్రంగా ఉంచాలంటే గ్రామ ప్రజలు సహకరించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నీల రాజు, ఎంపీడీవో సురేందర్ గౌడ్, ఏఈ, హౌసింగ్ పీడీ, గ్రామపంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజులో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక భాగంగా ఆకస్మిత తనిఖీ స్పెషల్ డ్రైవ్ లో బొమ్మరం సర్పంచ్ మట్టెల రమేష్, ఎంపీడీవో విగ్నేశ్వర్





**విజేత , మాసాయిపేట్ :** మెదక్ జిల్లా మాసాయిపేట మండలం లోని బొమ్మారం గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా మాసాయిపేట మండల పరిషత్ అధికారి విగ్నేశ్వర్ , గ్రామ సర్పంచ్ మట్టెల రమేష్ ఆధ్వర్యంలో గ్రామంలో పర్యటించడం జరిగింది. అంగన్వాడి స్కూల్ , పాఠశాల పరిసర ప్రాంతాలు శుభ్రత గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది అందులో భాగంగా అంగన్వాడీ కేంద్రం సందర్శించి బోజన నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. పోషకాహారం అందించాలని చిన్నపిల్లల ఆరోగ్యం బాగుండాలని నాణ్యలతో ఎక్కడ రాజీ పడొద్దు అని తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మరియు సర్పంచ్ మట్టెల రమేష్ మరియు పంచాయతీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కూచిపూడి నాట్య సంబరాల్లో పాల్గొన్న చిన్నారి సమీక్ష





**విజేత రామకృష్ణాపూర్ :** కూచిపూడి అగ్రహారం శ్రీ బాల త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆంధ్రప్రదేశ్ కూచిపూడి నాట్య క్షేత్రంలో బుధవారం నాలుగో తారీఖు కూచిపూడి నాట్య మహోత్సవాల్లో రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన సమీక్ష ఆర్ట్స్ అకాడమీ హార్ట్స్ ఆఫ్ లైఫ్ కి చెందిన సాధారణ ప్రైవేటు ఉద్యోగస్తులైన తల్లిదండ్రులు ఎర్రవెల్లి శ్రీనివాస్ మెర్సీ రాణి ల కుమార్తె (11) సంవత్సరాల సమీక్ష తనకి మూడు సంవత్సరాల నుంచే కూచిపూడి శిక్షణ ప్రారంభించి నేర్చుకున్న చిన్నారి అతి చిన్న వయసులోనే కూచిపూడి గ్రామంలో ఎందరో మహానుభావులు నాట్యం చేసి గౌరవం పొందిన వేదిక పైన నాట్యం చేసి తన యొక్క ప్రతిభను చాటుకుంది. ఇంత చిన్న వయసులోనే కూచిపూడి ఎక్కడైతే పుట్టిందో ఆ గ్రామంలో తన యొక్క నాట్య ప్రదర్శనను 11 సంవత్సరాల్లోనే ఇవ్వడం జరిగింది. అనంతరం పలువురు వేదాంత వేంపాటి చేతుల మీదుగా నాట్యాచార్యులు డాక్టర్ వేదాంత రాధేశం పలువురు గురువులు చేతుల మీదుగా సన్మానం సత్కారాలు సర్టిఫికెట్ మెడల్స్ అందుకోవడం జరిగినది.ఒక సాధారణ కుటుంబం నుండి ఇంత స్థాయికి తీర్చిదిద్దినందుకు . మెర్సీ రాణి,గురువు డాక్టర్ ఎండి మోహినుద్దీన్,ఇంత మంచి అవకాశం ఇచ్చినందుకు వేంపటి వేదాంతం గురువులకు, డాక్టర్ వేదంతా రాదే శ్యామ్, కూచిపూడి గ్రామ కళాక్షేత్రం గురువులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది.

# సాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

నీటిపారుదల శాఖ అధికారులతో వనపర్తి ఎమ్మెల్యే ప్రత్యేక సమీక్ష



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** వనపర్తి నియోజకవర్గ పరిధిలోని సాగునీటి ప్రాజెక్టులు, కెనాల్‌లు, పంట కాలువలు, చెక్‌డ్యాంలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని వనపర్తి శాసనసభ్యులు శ్రీ తూడి మేఘారెడ్డి గారు జిల్లా నీటిపారుదల అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న పనుల గురించి ఆయన అధికారులతో వివరంగా చర్చించారు. గట్ల ఖానాపూర్ రిజర్వాయర్ ఏర్పాటులో ముంపుకు గురయ్యే పాఠశాలల అంశం, బుద్ధారం స్టేజ్ 2 పనులు, గణపసముద్రం రిజర్వాయర్ నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలపై లోతుగా సమీక్షించారు. రిజర్వాయర్‌ల కోసం భూములు కోల్పోయే రైతులందరికీ న్యాయమైన నష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా, ఖాన్ చెరువు, ఎం జె9 కెనాల్, బుద్ధారం ఎడమ కాలువ-ప్యాకేజీ 27లో నిలిచిపోయిన పనుల పురోగతిపై కూడా చర్చ జరిగింది. నల్ల చెరువు నుంచి అమ్మ చెరువు వరకు ఉన్న కాలువల బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వాటిని తక్షణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఇరిగేషన్‌కు సంబంధించి నియోజకవర్గంలో చేపట్టిన ప్రతి పని వేగంగా పూర్తి అయ్యేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో సి ఈ నాగేంద్రరావు, ఎస్ ఈ చంద్రశేఖర్, ఈఈ జబేర్ అహ్మద్, డి ఈ ఈ వెంకట్ రెడ్డి, డిఈ, ఏఈలు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టేది



**విజేత కృష్ణ :** కృష్ణ మండలంలో సహజ వనరుల దోపిడీకి అడ్డుకట్ట పడటం లేదు. కృష్ణానది నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తూ కొందరు యథేచ్ఛగా వ్యాపారం సాగిస్తున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ముందే ట్రాక్టర్లతో ఇసుక రవాణా జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా నిఘా పెంచి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని, సహజ వనరులను కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# సమాజంలో మహిళల పాత్ర కీలకం





**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** సమాజంలో మహిళ పాత్ర చాలా కీలకమని ఆడవారి రక్షణకు అనేక చట్టాలు ఉన్నాయనీ వాటిని న్యాయబద్ధంగా వినియోగించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి కే మాధవి , జూనియర్ సివిల్ జడ్జి ఎస్ సూర్య కిరణ్. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సు లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మార్వో రాజరాజేశ్వరి, ఎండిఓ చంద్రశేఖర్, అంగన్వాడి టీచర్లు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

నగర మేయర్ ఉమారాణి






**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మగుట్టలోని మెడికవర్ ఆసుపత్రిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ మేయర్ ఉమారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు కుటుంబం, సమాజానికి బలమైన ఆధారమని పేర్కొన్నారు. కుటుంబ ఆరోగ్యం, పిల్లల భవిష్యత్తు, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ఆమె అన్నారు. మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే ఆధునిక వైద్య సదుపాయాలతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న మెడికవర్ ఆసుపత్రి సేవలను మహిళలు, ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడంతో పాటు వైద్యులు మహిళలు ఎదుర్కొనే వివిధ ఆరోగ్య సమస్యలపై సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు మహిళ సిబ్బంది ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎదిగిన వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలి

డాక్టర్ బి మన్మోహన్



**విజేత,గణపురం :** గణపురం మండల కేంద్రంలోని పీఎంశ్రీ ఆదర్శ మోడల్ పాఠశాలలో పీఎం శ్రీ పథకంలో భాగంగా డాక్టర్ బి మన్మోహన్ ముఖ్య వక్త గా మెంటరింగ్ బై ఏమినేంట్ ఎక్స్పర్ట్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.చదువు యొక్క ప్రాముఖ్యతను తెలుపుచూ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎదిగిన ఉన్నతమైన స్థానంలో ఉన్న వ్యక్తులను ఆదర్శంగా చూపుతూ విద్యార్థులందరూ ఎలాంటి భయం లేకుండా పరీక్షలకు సంసిద్ధులు కావాలని, మనిషి ఎదుగుదలకు విద్యే అతి ముఖ్యమైన విషయం అని, మొబైల్, ఆల్కహాల్, సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని అవిరళ కృషితో ప్రిపేర్ కావాలని,ఉన్నత విద్యావకాశాలు పొంది ఉద్యోగం సాధించి తల్లిదండ్రులను మంచి పేరున తీసుకురావాలని అన్నారు.

# కేంద్రీయ విద్యాలయాల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో ఉపాధ్యాయుల భర్తీ

సోమవారం వాక్-ఇన్ ఇంటర్వ్యూలు

ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయం నిజామాబాద్, కేంద్రీయ విద్యాలయం బోధన్ టౌన్‌లలో కాంట్రాక్ట్ ఆధారంగా ఉపాధ్యాయుల నియామకానికి వాక్-ఇన్ ఇంటర్వ్యూలు 9 మార్చి 2026 సోమవారం నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ ఇంటర్వ్యూలు పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయం నిజామాబాద్ ప్రాంగణంలో జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రైమరీ టీచర్ (పీఆర్టీ), టీజీటీ (ఇంగ్లీష్, హిందీ, సంస్కృతం, గణితం,సైన్స్, సోషల్ సైన్స్),?తెలుగు లాంగ్వేజ్ ఇన్‌స్ట్రక్టర్, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్, ఏటీఎల్ ఇన్‌స్ట్రక్టర్, వొకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, ఎడ్యుకేషనల్ కౌన్సిలర్,స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఈ నియామకాలు పూర్తి పారదర్శకంగా జరుగుతాయని, సీటీఈటీ ఉత్తీర్ణులకు ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. అభ్యర్థులు ఉదయం 9 గంటల నుంచి ఒరిజినల్ విద్యార్హతల సర్టిఫికేట్లు, అనుభవ పత్రాలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో హాజరుకావాలని సూచించారు. పూర్తి వివరాలు పాఠశాల వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# బుద్దారం ఆర్.దామోదర్ రెడ్డి మెమోరియల్ స్కూల్‌లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా గోపాలపేట మండల పరిధిలోని బుద్దారం గ్రామంలో ఆర్.దామోదర్ రెడ్డి మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా, నిర్వాహకులుగా బాధ్యతలు తీసుకున్నారు: ఎంఈఓ గా పి.సుజాత, హెచ్ఎంగా సి.కిషోర్, ఉపాధ్యాయులుగా దీక్షిత, శ్రీవర్షిణి, అక్షిత, సామ్రాట్, భవిష్, అఖిల్, కౌశిక్, ఎశ్వంత్; పి ఈ టి లుగా డేనియల్, అటెండర్‌గా పి.ధనుష్ వ్యవహరించారు. ప్రధానోపాధ్యాయులు సురేంద్రతో ఉపాధ్యాయులు సుమలత, శోభ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

# రేవల్లి కొత్త తహసీల్దార్‌గా ఎన్. సరస్వతి బాధ్యతలు స్వీకరణ



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రేవల్లి మండల తహసీల్దార్‌గా ఎన్. సరస్వతి శనివారం బాధ్యతలు చేపట్టారు. కలెక్టరేట్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఆమె బదిలీపై ఇక్కడకు వచ్చారు; ఆమె స్థానంలో ఇప్పటివరకు రేవల్లి తహసీల్దార్‌గా ఉన్న కె. లక్ష్మిదేవి కలెక్టరేట్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది కొత్త తహసీల్దార్ సరస్వతిని సాదరనంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు.

# దివ్యాంగ విద్యార్థికి లాప్‌టాప్ అందజేత



**విజేత ఇల్లంతకుంట :** మండలంలోని దాచారం గ్రామానికి చెందిన మరవేణి చంద్రశేఖర్ యాదవ్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఏ ఆర్కియాలజీ రెండో సంవత్సరం చదువుతున్నాడు. దివ్యాంగుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉపకార పరికరాల పథకం కింద చంద్రశేఖర్ యాదవ్‌కు లాప్‌టాప్ మంజూరు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోర్టు నూతన భవన నిర్మాణ పూజా కార్యక్రమం సందర్భంగా హైకోర్టు జడ్జి నందికొండ నర్సింగరావు చేతుల మీదుగా లాప్‌టాప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసిన లాప్‌టాప్ తన ఉన్నత విద్యాభ్యాసంతో పాటు ప్రభుత్వ పోటీ పరీక్షలకు సిద్ధమవ్వడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే దివ్యాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీడబ్ల్యూఓ లక్ష్మీరాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

# ఈదమ్మగడ్డలో కొత్త విద్యుత్ పోల్ ఏర్పాటు



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా గోపాల్పేట మండల కేంద్రంలోని మాస్టర్ సురేందర్ ఇంటి లైనులో కొత్త విద్యుత్ స్తంభం ఏర్పాటు చేశారు. కర్రోళ్ల స్వప్న భాస్కర్ సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పనిలో వార్డు సభ్యులు వెంకన్న, మన్యం నాయక్, లక్ష్మీపతి పాల్గొన్నారు. స్థానిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని వెంటనే స్తంభం ఏర్పాటు చేశారు; గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీవాణి పాఠశాలలో ఘనంగా ముందుస్తూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**విజేత ఇల్లంతకుంట :** మండలంలోని శ్రీవాణి పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ గణగోని శ్రీకాంత్, ప్రిన్సిపాల్ కొయ్యడ సత్యనారాయణ మాట్లాడుతూ మహిళా శక్తికి, వారి త్యాగలకు,విజయాలకు ప్రతికగా నిలిచే రోజు,మహిళల గౌరవానికి భద్రతకు సమాన అవకాశాలు ప్రాధాన్యత గుర్తు చేస్తున్నది ఈ మహిళ దినోత్సవం, మహిళలు విద్యా, వైద్యం, వ్యాపారశీ రాజకీయ రంగాలలో దూసుకుపోతున్నారని, కుటుంబం కోసం సమాజం కొరకు వారు అనేక రంగాలలో పురుషులతో సమానంగా అన్నీ రంగాలలో రానిస్తున్నారని కొనియాడాడం జరిగింది. ఈ కార్యక్రమం పురస్కరించుకొని పాఠశాలలో అనేక ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నిర్వహించడం జరిగింది. తదానంతరం పాలొగొన్న మహిళందరికి బహుమతి ప్రధానము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గణగోని శ్రీకాంత్, ప్రిన్సిపాల్ కొయ్యడ సత్యనారాయణ, శిల్ప, సుష్మ, మౌనిక, స్వర్ణ, తిరుమల,రేష్మ లావణ్య, రాజు, బాబు, శ్రీను,స్వప్న రవళి, కరుణ, రజిత, అనిత, తదితరులు,పాల్గొన్నారు.

# సి పి ఎం పార్టీ ఖమ్మం 2 టౌన్ కమిటీ ఆధ్వర్యంలో నెలా నెలా ఉచిత మెడికల్ క్యాంపు







## ఊపిరితిత్తుల సంరక్షణే ఆరోగ్యం - డాక్టర్ కాట్రగడ్డ యమున

## సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహకారం అందిస్తాం - బ్యాంక్ ఎంప్లాయ్ కె.రమేష్

## వచ్చే బడ్జెట్లో ఆరోగ్య రంగానికి ఎక్కువ నిధులు కేటాయించాలి - నున్నా నాగేశ్వరరావు

**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ఆరోగ్య సంరక్షణ కోసం డాక్టర్లు ఇచ్చే సలహాలను పాటించి ఆచరణలో పెడితేనే మనిషి జీవనశైలి దృఢంగా వుంటుంది అని నగర ప్రముఖులు డాక్టర్ కాట్రగడ్డ యమున, నున్నా నాగేశ్వరరావు, కె.రమేష్ పేర్కొన్నారు. శనివారం నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపులో భాగంగా మంచికంటి పంక్షన్ హల్ లో ఉచిత మెడికల్ క్యాంపు విజయవంతంగా జరిగింది. బివికె మరియు సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెల శనివారం జరుగుతున్న నేపథ్యంలో శనివారం నాలుగు వందల పేషెంట్లకు బిపి, షుగర్, మూర్ఛ పేషెంట్లకు నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. ప్రముఖ ఛాతీ వైద్య నిపుణులు కాంట్రగడ్డ యమున పలువురు పేషెంట్లకు ఈసీజీ , పి ఎఫ్ టి టెస్ట్ లు ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఊపిరితిత్తుల సంరక్షణే ఆరోగ్యానికి నిలువుటద్దం అని తెలిపారు. రెగ్యులర్ గా సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా మనిషి తన జీవిత కాలం ఎక్కువగా కొనసాగించే అవకాశం ఉంది అని తెలిపారు. సిగరెట్లు, మద్యం తదితర వ్యసనాలకు దూరంగా ఉండాలి అని కోరారు. ప్రముఖ బ్యాంక్ ఎంప్లాయ్ కె.రమేష్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ప్రతి నెలా పేదలకు ఉపయోగపడే విధంగా మెడికల్ క్యాంపు నిర్వహించడం గొప్ప విషయం అని కొనియాడారు. తమ కుటుంబ నుంచి ఒక నెలకు సరిపడా మందులకు అయి ఖర్చును అందజేస్తామని హామీ ఇచ్చారు. సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమ చూపుతున్నారు అని ఆరోపించారు. వచ్చే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ఆరోగ్య రంగానికి నిధులు ఎక్కువ కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీ గా వున్న పోస్ట్ లు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పేద, మధ్య తరగతి ప్రజలు ప్రయివేట్ ఆస్పత్రిలో జాయిన్ అయితే వాళ్ల ఆర్థికంగా చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రముఖ డాక్టర్లు సి భారవి, పి సుబ్బారావు, జెట్ల రంగారావు, అడపా జయశ్రీ, వినుషా ఆధ్వర్యంలో ఉచితంగా టెస్ట్ లు అనంతరం మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు వై శ్రీనివాసరావు, పి ఝాన్సీ, ఎమ్ సుబ్బారావు , బోడపట్ల సుదర్శన్, జె వెంకన్న బాబు, సి ఎచ్ భద్రం, వాసిరెడ్డి వీరభద్రం, పి శివనారాయణ, ఏస్ కె అఫ్జల్, ప్రమీల, విజయలక్ష్మి, సీతా రామశేఖరం తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవనీ విజయవంతం చేయాలని పిలుపు





~**విజేత, ఆదిలాబాద్ జిల్లా బ్యూరో :** అదిలాబాద్ జిల్లా మావల మండలం లోని కొమురం భీం కాలనీలో మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గోడం రేణుక జిల్లా అధ్యక్షురాలు, ఉయిక ఇందిర, జిల్లా ఉపాధ్యక్షురాలు మాట్లాడుతూ, మహిళలకు పూర్తిస్థాయిలో స్వేచ్ఛ, సమానత్వం, మరియు స్వయం పరిపాలన హక్కులు, కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, అయితే నేటికీ మహిళలపై అణచివేత, వరకట్నపూ హత్యలు, భ్రూణ హత్యలు, మరియు గృహహింస, రాజ్య హింస, కిరోసిన్, యాసిడ్, దాడులు అనేక సంఘటనలు నిత్యం ఎక్కడో ఒకచోట జరుగుతూనే ఉండటం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్భయ దిశ లాంటి చట్టాలు ఎన్ని ఉన్నా మహిళలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయి. ఈ అన్యాయాలకు వ్యతిరేకంగా గళమెత్తడానికి మరియు మహిళా సాధికారతను చాటిచెప్పడానికి ఏర్పాటు చేసిన ఈ సభకు అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా మహిళలు, ప్రజలు ప్రజాస్వామికవాదులు, మేధావులు, బుద్ధిజీవులు, కార్మిక కర్షక వర్గాలు, విద్యార్థిని విద్యార్థులు, ఆదివాసీలు, మహిళలు, పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గోడం రేణుక జిల్లా అధ్యక్షురాలు,ఉయిక ఇందిర జిల్లా ఉపాధ్యక్షురాలు, వేడామ మనుకుబయి మండల ఉపాధ్యక్షులు, మడావి అనసూయ సంయుక్త కార్యదర్శి, చాహకటి అనసూయా ప్రచార కార్యదర్శి,మడవి కమల బాయి,ఆత్రం పారుబాయి, ఉయిక తూర్పు బాయి,సోయం సావిత్ర భాయి,కుముర చంపు బాయి,తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి



**విజేత బెల్లంపల్లి :** ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. శనివారం బెల్లంపల్లి పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌ను కలెక్టర్ కుమార్ దీపక్ ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, శుభ్రత పరిస్థితులు, రోగులకు అందిస్తున్న చికిత్సపై స్వయంగా పరిశీలించి అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ ప్రజలకు అంకితభావంతో సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన అన్ని రకాల మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచి రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యంపై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలను మరింత మెరుగుపరచడానికి తీసుకుంటున్న ˇర్యలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయి. ఆయన ఆకస్మిక పర్యటనతో ఆసుపత్రి సిబ్బంది అప్రమత్తమై మరింత బాధ్యతతో విధులు నిర్వహించాలని సంకల్పించారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి: కలెక్టర్



**విజేత బెల్లంపల్లి :** ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమారు దీపక్ అన్నారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రెండవ రోజు బెల్లంపల్లి మున్సిపాలిటీలో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరేలా ప్రతి విభాగం బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. మున్సిపాలిటీలో చేపడుతున్న పనులు, ప్రజలకు అందుతున్న సేవలపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# నీతి నిజాయితీకి,అభివృద్ధికి మారుపేరు తుమ్మల

## జిల్లా కాంగ్రెస్ కమిటీ ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి.



**విజేత ఖమ్మం ప్రతినిధి :** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జరిగిన సమావేశంలో నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అవాకులు చెవాకులు మానుకోవాలని హితవు పలికారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, పువ్వాడ అజయ్ కుమార్ భూదాన్ పేదలను కల్లబొల్లి కబుర్లతో మభ్యపెడుతున్నారని ఈ భూములపై గత ప్రభుత్వ హయాంలో కోర్ట్ లో వేశారని అట్టి తీర్పు ఈనాటికి వెలువడిందని, మాజి మంత్రి పువ్వాడ పది సంవత్సరాలు కళ్ళు మూకొన్నావా,భూదాన్ పేదల దగ్గర గద్దలలగా మారి వారిని మభ్యపెట్టి వారి దగ్గర డబ్బులు పోగుచేసుకొన్నారని,ఇకనైనా అనవసర ఆరోపణలు మాని అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అదే విధంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాలుగు దశాబ్దాల చరిత్ర గల నీతి నిజాయితీకి జిల్లా అభివృద్ధికి ఏ విధంగా పాటుపడ్డారో జిల్లా ప్రజలందరికీ తెలుసని, తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నియోజక వర్గంలో గెలిచినప్పటి నుండి నియోజకవర్గం దినదినాభివృద్ధికి అహర్నిశలు పాటు పడుతున్నారన్నారు. అటువంటి వారిపై నిందలు వేయటం ఆకాశంపై ఉమ్మి వేసిన చందంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర ఐ యన్ టి యు సి అధ్యక్షులు నరాల నరేష్ నాయుడు, నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కల్వకుంట్ల గోపాల్, కన్నం వైష్ణవిప్రసన్న కృష్ణ పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు





**విజేత రామకృష్ణాపూర్ :** రామకృష్ణంపూర్ పట్టణంలోని క్యాతనపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల) కార్యక్రమములో భాగంగా శనివారం రోజున "అంతర్జాతీయ మహిళా దినోత్సవము" ను పురస్కరించుకొని క్యాతనపల్లి పురపాలక సంఘ కార్యాలయము నందు కౌన్సిల్ సభ్యులకు, మెప్మా సిబ్బందికి, కార్యాలయ మహిళా సిబ్బందికి శాలువా తో సత్కరించి మహిళలతో కేక్ కటింగ్ చేశారు. మహిళా దినోత్సవమును ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది.

# ఆసుపత్రికి వెళ్తే తేలిన మైనర్ బాలిక గర్భం.. ఫోక్సో కేసు నమోదు

**విజేత,పాపన్నపేట :** అనారోగ్యంతో దవాఖానకు వెళ్లిన మైనర్ బాలిక గర్భవతిగా తేలడంతో.. వైద్య సిబ్బంది ఫిర్యాదు మేరకు బాధ్యుడైన యువకునిపై ఫోక్సో కేసు నమోదు అయిన సంఘటన మండల పరిధిలోని ఓ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఓ మైనర్ బాలిక తమ స్వంత ఊళ్ళోని పాఠశాలలోచదువుకుంటుండగా, అదే గ్రామానికి వారి కులానికే చెందిన ఓ యువకుడు ప్రేమ పేరుతో లోబరుచుకున్నాడు. ఇది నచ్చని బాలిక తల్లిదండ్రులు, ఆమెను జిల్లాలోని ఓ రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పించారు. యేడాది క్రితం సదరు యువకుడు బాలికను 'హస్టల్ నుండి , హైద్రాబాద్ తీసుకెళ్ళి, అక్కడ కొంత కాలం గడిపాడు. ఆర్వాత మూడు నెలల క్రితం బాలికతో కలసి స్వగ్రామానికి వచ్చాడు. అతని తల్లి దండ్రులు ఇంట్లోకి రానివ్వక పోవడంతో గ్రామంలో గుడిసె వేసుకొని, బాలికతో కలసి సహజీవనం చేశాడు. ఇటీవల బాలిక అస్వస్థతకు గురి కాగా, ఆమెను మెదక్ లోని ఓ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళాడు. అక్కడ జరిగిన వైద్య పరీక్షల్లో ఆమె గర్భవతిగా తేలడంతో, ఆసుపత్రి వర్గాలు, బాలికను మైనర్ గా గుర్తించి పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ మేరకు యువకునిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.

# పోలీసు కమిషనరేట్ పరిధిలో రెండు వారాల్లో 246 డ్రంకన్ డ్రైవ్ కేసులు

## 20,30,000 రూపాయల జరిమానా విధించిన కోర్టులు

## 16 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష

## పోలీసు కమిషనర్ సాయిచైతన్య



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పోలీసు కమిషనరేట్ పరిధిలో గత నెల 23 నుంచి మార్చి 7వ తేది వరకు 246 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదైనట్లు పోలీసు కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సమీపాలలో వారి వారి పోలీస్ స్టేషన్ సరిహద్దులలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగముగా తేది:23-2-2026 నుండి తేది: 07-3-2026 వరకు వాహన తనిఖీలు నిర్వహించగా ఇందులో మొత్తం 246 కేసుల నమోదు చేశారు. వీరికి సంబంధిత కోర్టులలో హాజరుపరచగా 246 మందికి కోర్టులో హాజరుపరచగా వీరికి రూ: 20,30,000 జరిమానా విధించగా, 16 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు సీపీ తెలిపారు. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనాదారులు వాహనానికి సంబంధించినటువంటి పత్రములు సక్రమముగా తమ వద్ద ఉంచుకోవాలని సూచించారు.

# మహిళల గౌరవం, సమాన హక్కులే మా ప్రభుత్వ లక్ష్యం

ఇబ్రహీంపట్నంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.





**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిచారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మహిళలకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళల సంక్షేమం, సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పలు కార్యక్రమాలను ఆయన వివరించారు. మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసి వారిని సన్మానించారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ప్రభుత్వం ఎల్లప్పుడూ మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పిఠ వేస్తుంది, మహిళ సంఘాల ద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నాం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం మహిళా సంఘాల ద్వారా రుణాలను అందిస్తున్నాం, మహిళల గౌరవం, సమాన హక్కులే మా ప్రభుత్వ లక్ష్యం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో 561 సంఘాలలో 5653 మంది సభ్యులు ఉన్నారు. మున్సిపాలిటీలో 87 సంఘాలకు 19,81,776 వడ్డీ లేని రుణాలు అందిచ్చాము. 98 సంఘాలకు మార్చి 2026 నాటికి 15,58,00,000 రూపాయల రుణాలను ఇచ్చాము, 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఆడబిడ్డ కు ఇందిరమ్మ చీరాలను అందిస్తున్నాం, మహిళలను కోటీశ్వర్లను చేయడమే మా లక్ష్యంగా అభివృద్ధి పథంలో మహిళలు ముందుకు వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు మరియు స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో ఘనంగా ప్రారంభమైన బీజేపీ మండల ప్రశిక్షణ శిబిరాలు

పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్-2026:

దిశానిర్దేశం చేసిన రాష్ట్ర నాయకులు

సమర్థులైన కార్యకర్తలే లక్ష్యంగా..

బీజేపీ శిక్షణా తరగతులకు విశేష స్పందన

పంచ పరివర్తనలు,

వికసిత్ భారత్ అజెండాతో క్షేత్రస్థాయికి బీజేపీ

కొణిజర్ల, నేలకొండపల్లి, ఖమ్మంలలో ఉత్సాహంగా బీజేపీ శిక్షణా కార్యక్రమాలు.





**విజేత ఖమ్మంప్రతినిధి :** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ - 2026' మండల స్థాయి ప్రశిక్షణ శిబిరాలు శనివారం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఖమ్మం రెండో పట్టణం, కొణిజర్ల, నేలకొండపల్లి మండలాల్లో ఈ శిక్షణా తరగతులకు శ్రీకారం చుట్టారు. సమర్థులైన కార్యకర్తలను తీర్చిదిద్ది, శక్తివంతమైన సంఘటనను నిర్మించడమే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర శాఖ ఈ మహాభియాన్ ను ముందుకు తీసుకువెళుతోంది. ఈ నెల చివరి వరకు నిరంతరాయంగా కొనసాగనున్న ఈ శిక్షణా కార్యక్రమాలకు ఆయా మండలాల పరిధిలోని నాయకులు, ముఖ్య కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపుతూ రాష్ట్ర స్థాయి నాయకులు ఈ కార్యక్రమాలకు హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ ప్రశిక్షణ తరగతులు అత్యంత పవిత్రంగా, పార్టీ సంప్రదాయాల ప్రకారం ప్రారంభమయ్యాయి. శిక్షణా తరగతులకు ముందుగా నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం అందరూ సమిష్టిగా వందేమాతరం గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కొణిజర్లలో జరిగిన శిక్షణ తరగతులకు బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు హాజరయ్యారు. ఆయనతో పాటు బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, రాష్ట్ర నాయకులు గోంగూర వెంకటేశ్వర్లు, గల్లా సత్యనారాయణ, మేకల నాగేందర్, మందడపు సుబ్బారావు , కొండపల్లి శ్రీధర్ రెడ్డి, గుత్తా వెంకటేశ్వర్లు, నాయుడు రాఘవరావు, నున్నా రవికుమార్, వీరెల్లి రాజేష్, రవి రాథోడ్, విజయ రెడ్డి, శ్యామ్ రాథోడ్ , వేల్పుల సుధాకర్ తదితర ప్రముఖులు ఈ శిబిరాల్లో పాల్గొన్నారు. వీరంతా తమకు కేటాయించిన ప్రత్యేక అంశాలపై లోతైన విశ్లేషణలతో కూడిన శిక్షణను కార్యకర్తలకు అందించారు. ఈ శిక్షణా శిబిరాల్లో కార్యకర్తలకు రాజకీయ, సామాజిక, సైద్ధాంతిక అంశాలపై పూర్తి అవగాహన కల్పించేలా ప్రత్యేకంగా రూపొందించిన పాఠ్యాంశాలను బోధిస్తున్నారు. ప్రధానంగా సమాజంలో తీసుకురావాల్సిన 'పంచ పరివర్తనలు' అనే అంశంపై ఈ తరగతుల్లో ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ అవగాహన, కుటుంబ చైతన్యం, పౌరుల విధులు వంటి కీలక విషయాల ఆవశ్యకతను వివరిస్తున్నారు. వీటితో పాటు బీజేపీ చరిత్ర-వికాసం, పార్టీ సైద్ధాంతిక భూమిక, కార్యపద్ధతి, భవిష్యత్తులో దృష్టి సారించాల్సిన కార్యవిస్తరణ, బూత్ స్థాయిలో చేయాల్సిన కార్యక్రమాలపై స్పష్టమైన మార్గనిర్దేశం చేస్తున్నారు. ఆధునిక కాలానికి అనుగుణంగా డిజిటల్ రంగంలో రాణించేందుకు సోషల్ మీడియా, ఐటీ సేవలు, నమో యాప్, సరళ్ యాప్ ల వినియోగంపై సాంకేతిక మెళకువలను సైతం ఈ మహాభియాన్ లో భాగంగా అందిస్తున్నారు. అంత్యోదయ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి చేరేలా చూడటంలో కార్యకర్తల పాత్రను ఈ శిబిరాల్లో ప్రధానంగా వివరిస్తున్నారు. తద్వారా సమాజంలో అంత్యోదయ ద్వారా సంతుష్టతను ఎలా సాధించవచ్చో నాయకులు సోదాహరణంగా బోధించారు. అలాగే వికసిత్ భారత్ సాధనలో మన ముందున్న సవాళ్లు, ఆ దిశగా బీజేపీ పోషించాల్సిన కీలక పాత్ర, మీడియా సంబంధాలు తదితర సమకాలీన అంశాలపై విస్తృతమైన చర్చలు జరుపుతున్నారు. జాతీయవాద భావజాలాన్ని అట్టడుగు స్థాయికి తీసుకువెళ్లి, రాబోయే సవాళ్లను ధీటుగా ఎదుర్కొనేలా ప్రతి కార్యకర్తను ఒక సైనికుడిలా తీర్చిదిద్దేందుకు ఈ ప్రశిక్షణ శిబిరం ఒక బలమైన వేదికగా నిలుస్తోందని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. కార్యకర్తల వికాసమే పార్టీ వికాసమని నమ్ముతూ, ఈ నెలాఖరు వరకు జరిగే ఈ తరగతుల ద్వారా క్షేత్ర స్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేసే దిశగా నాయకత్వం అడుగులు వేస్తోంది.

# వెంకటేశ్వర్లపల్లి లో ఉద్యాన పంటలపై రైతులకు అవగాహనశిక్షణకార్యక్రమం



జిల్లా ఉద్యాన శాఖ అధికారి సునీల్ కుమార్





**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లాలోని కొత్తపల్లి గోరి మండలంలోనివెంకటేశ్వర్ల పల్లి గ్రామ శివారులో జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో శనివారం రైతులకు ఉద్యాన పంటలపై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏ. సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.అలాగే డ్రిప్ పరికరాల పనితీరుపై ఫినోలెక్స్ డ్రిప్ కంపెనీ ద్వారా ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏ. సునీల్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఉద్యాన పంటల సాగులో రైతులు పంటల వారీగా అనుసరించాల్సిన మెలకువలు మరియు యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. అలాగే ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు.అదేవిధంగా ఉద్యాన పంటల సాగు ద్వారా రైతులు తక్కువ భూమిలో ఎక్కువ ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు. కూరగాయలు, పండ్ల తోటలు, ఆయిల్ పామ్ వంటి ఉద్యాన పంటల సాగు ద్వారా మార్కెట్లో మంచి ధర లభించి రైతుల ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. అలాగే డ్రిప్ సాగు విధానాన్ని అనుసరించడం ద్వారా నీటి పొదుపు జరిగి పంటల ఉత్పత్తి పెరుగుతుందనివివరించారు.ప్రత్యేకంగా సమీకృత ఉద్యాన అభివృద్ధి పథకం ఎంఐడిహెచ్) తెలంగాణ సూక్ష్మ నీటి పారుదల పథకం (టీజీఎమ్ఐపి), నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్ పామ్ (ఎన్ఎంఈఓ-ఓపి) వంటి పథకాల ప్రాముఖ్యత మరియు వాటి ద్వారా రైతులకు లభించే ప్రయోజనాలను రైతులకు వివరించారు. అదేవిధంగా రైతులు పంట మార్పిడి విధానాన్ని అనుసరించడం ద్వారా అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని సూచించారు.అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీ జాడి బాబురావు కార్యక్రమానికి హాజరై రైతులు తమ పొలాల్లో మట్టిపరీక్షలునిర్వహించుకోవాలనిసూచించారు.అలాగేయూరియా యాప్ వినియోగంపై అవగాహన కల్పిస్తూ, అధికంగా వినియోగిస్తున్న పురుగుమందులు మరియు కలుపు మందుల వాడకాన్ని తగ్గించే విధంగా వివిధ యాజమాన్య పద్ధతులను అనుసరించాలని రైతులకు సూచించారు.కార్యక్రమం అనంతరం ఫినోలెక్స్ డ్రిప్ కంపెనీ ప్రతినిధి రైతులకు డ్రిప్ వ్యవస్థ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వహణ పద్ధతులు మరియు నీటి పొదుపు ద్వారా పంటల ఉత్పత్తి పెంపు గురించి వివరించారు.అలాగే కార్యక్రమం అనంతరం తెలంగాణ ఉద్యాన మిషన్ పథకం కింద రైతులకు కూరగాయల మినీ కిట్లను ఉచితంగా అందజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్, మండల వ్యవసాయ శాఖ అధికారి సారయ్య,వ్యవసాయ విస్తరణ అధికారి దివ్య వెంకటేశ్వర్లపల్లి సర్పంచ్, సుల్తాన్పూర్ సర్పంచ్, ఆయిల్ పామ్ ఇన్చార్జ్ వాసు, ఉద్యాన విస్తరణ అధికారి సురేష్, ఫినోలెక్స్ కంపెనీ ప్రతినిధి రజనీకాంత్, రైతులు వడ్డే తిరుపతి, శ్రీనివాస్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లలో ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

ముల్కలపల్లి గ్రామ సర్పంచ్ నాంపెల్లి శ్రీవాణి..



**విజేత:మొగుళ్ళపల్లి :** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ముల్కల పల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం లో బాలామృతాన్ని గర్భిణీలకు బాలింతలకు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ శ్రీ పెల్లి శ్రీవాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో గర్భిణీలకు బాలింతలకు చిన్నపిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పాలు గుడ్లు బాలామృతం వంటి పౌష్టిక ఆహారాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బాలింతలు గర్భిణీలు చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు : కలెక్టర్



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లాలోని మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని ఆమె పేర్కొన్నారు. మహిళలు ప్రతి రంగంలోనూ తమ ప్రతిభను చాటుకుంటూ, దేశ అభివృద్ధికి కీలకంగా మారుతున్నారని కలెక్టర్ అన్నారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి, సామాజిక సేవ, రాజకీయ రంగాల్లో మహిళలు ముందుండి నాయకత్వం వహిస్తున్నారని చెప్పారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరింత అభివృద్ధి సాధించాలని ఆమె ఆకాంక్షించారు. మహిళలకు భద్రత, గౌరవం, సమాన అవకాశాలు కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ గుర్తు చేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని మహిళలందరికీ మరోసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు ప్రకటిస్తూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో మహిళలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..!





**విజేత, మామడ:** మండలంలోని పొన్కల్ ప్రాథమిక పాఠశాలలో శనివారం ముందస్తు మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన సర్పంచ్ చిట్యాల లక్ష్మి రాజారెడ్డి మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. పిల్లల తల్లులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.అనంతరం మహిళా ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లులు సన్మానించారు.కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు శారదా, ఉపాధ్యాయులు ఉన్నారు.

# త్రాగునీటి సమస్యలు ఉత్పనం కాకుండా చూడాలి



**విజేత బయ్యారం :** బయ్యారం గ్రామపంచాయతీలో డీపీఓ హరిప్రసాద్ తాగునీరు,పారశుధ్యం,పనులను ఆకస్మికంగా తనిఖీ చేసి వీధుల్లో చెత్త చెదారం,పాలతీన్ కవర్లు వేయకూడదని సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ కి దిశ నిర్దేశం చేస్తూ గతంలో చేసిన పనులకి సంతృప్తి చెందుతూ రాబోయే వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని గ్రామంలో తాగునీరు సమస్యలు ఉత్పన్నం కాకుండా చూసుకోవాలని ప్రతి రోజు శానిటేషన్ చేసి ప్రజల్లో అవగాహన పెపొందించాలని వాటికి కావాల్సిన నిధులని ప్రభుత్వం మంజూరు చేస్తారు అని సర్పంచ్ శాంతి సెక్రెటరీ శ్రీధర్ కు దిశ నిర్దశం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎనుగుల ఉమా,రంజిత్,ఎంపీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజిలో అంతర్జాతీ మహిళా దినోత్సవ వేడుకలు





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని వైద్యులు, సిబ్బంది, కార్మికులను ఘనంగా సన్మానించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్. కృష్ణ మోహన్ మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.బి.వి.నాగమోహన్, కిషోర్ కుమార్, ఎడి రమాదేవి, కళాశాల సూపరింటెండెంట్ పెద్దోళ్ళ నాగరాజు, అసోసియేట్ ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్, ట్యూటర్స్, పీజీ విద్యార్థులు, ఎంబిబిఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనరేట్ లో మౌఖిక విచారణ కేసుల పెండింగ్ మేళా

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య






**విజేత, నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్లో మౌఖిక విచారణల కేసుల పెండింగ్ మేళా (ఓఈ) నిర్వహిస్తున్నట్టు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలిపారు. శనివారం మున్సిపల్ కమిషనరేట్ లోని డీసీఆర్ బిలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 17 మౌఖిక విచారణ దర్యాప్తును ముమ్మరం చేయాలని పకడ్బందీగా విచారించి రిపోర్టు అందజేయాలని అధికారులకు సూచించారు. ఈ మేళా లో మూడు మౌఖిక దర్యాప్తులు ముగిసినందున వెంటనే దర్యాప్తు సారాంశాన్ని పంపించవలసిందిగా ఆదేశించారు. అదే విధంగా మిగతా వాటిని కూడా తొందరగా విచారించి వాటి సారాంశాన్ని పంపాల్సిందిగా అధికారులను ఆదేశించినారు. ఈ మౌఖిక దర్యాప్తు మేళాలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) బస్వా రెడ్డి, ఆర్మూర్,బోధన్,ట్రాఫిక్, సి.టి. సి ఎ.సి.పి లు వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, మస్తాన్ అలీ, రాజశేఖర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, దర్యాప్తు అధికారులు అదేవిధంగా కక్షిదారులు హాజరయ్యారు.

# మాల మహానాడు జేఏసీ ఆద్వర్యంలో ఏదులపురం మున్సిపాలిటీ చైర్పర్సన్ అనితమ్మకు ఘన సన్మానం





**విజేత ఖమ్మం ప్రతినిధి :** పార్టీలకు అతీతంగా మహిళా దినోత్సవ సందర్భంగాఏదులపురం మున్సిపాలిటీ చైర్పర్సన్ కి ఘనసన్మానం,చైర్పర్సన్ రాబోయే భవిష్యత్తు కాలంలో రాజకీయంగా అత్యున్నతమైన పదవులు అలంకరించాలని మాల మహానాడు జేఏసీ తరపున మనస్ఫూర్తిగా కోరుకుంటూ మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం మహిళల ప్రాధాన్యత భారతదేశానికి దిక్సూచి ప్రాయంగా నిలవాలని మహిళలు ఇంకా అభివృద్ధి చెందాలని వారిలో పూర్తి చైతన్యం రావాలని హక్కుల కోసం అంబేద్కర్ రాజ్యాంగం మార్గదర్శకమని కొనియాడుతూ, ఈకార్యక్రమంలో మాలమహానాడు జేఏసీ నాయకులు మరియు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాసరావు ఎస్సీ, ఎస్టీ బీసీ,డా.బి ఆర్ అంబేద్కర్ సేవా సంఘం వ్యవస్థాపకులు, జై భీమ్ నారమళ్ళ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు చింతపల్లి వెంకటేశ్వర్లు వెంకటగిరి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నాగటి దుర్గా ప్రసాద్ 9 వార్డు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిందె రమేష్, పాలపటి మిన్ను, డా.జమ్మి వీరబాబు(కాంగ్రెస్ పార్టీ నాయకులు) మాల మహానాడు జిల్లా సీనియర్ నాయకులు తురక నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.మీ..... జై భీమ్ నారమళ్ళ

# నిజాంపేట యూత్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

## ముఖ్య అతిథిగా బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్.



**విజేత ఖమ్మం ప్రతినిధి :-** రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని, ముస్లింలు ఎంతో నిష్టతో నెలంతా ఉపవాస దీక్షలు చేస్తారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. నిజాంపేట్ యూత్ నాయకులు అజీమ్(చోటు), నిజాంపేట్ యూత్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును నిజాంపేట సెంటర్ నందు ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి పువ్వాడా ఉపవాస ప్రార్థన చేశారు. అనంతరం ఉపవాసం ఉన్న వారికీ ఖర్జూరా తినిపించారు. భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకోవాలనిసూచించారు. ఖమ్మం లో హిందూ, ముస్లిం కలిసి పండుగలు జరుపుకుంటూ మతసామరస్యానికి ప్రతీకగా నిలిచారని తెలిపారు. సమాజంలో అందరూ కలిసిమెలిసి జీవించినప్పుడే మత సామరస్యం వెల్లివిరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ మాసం సోదరభావానికి ప్రతీక : కేటీఆర్




**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 129వ డివిజన్ సూరారం టీఎస్ఐఐసీ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథులుగా హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని మతాల పండుగలకు సముచిత గౌరవం కల్పించామని పేర్కొన్నారు. రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు, క్రిస్మస్ గిఫ్ట్‌ల వంటి కార్యక్రమాలతో ప్రజలకు చేరువైన పాలన అందించామని అన్నారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో పండుగలకు తగిన ప్రాధాన్యం తగ్గిపోయిందని, బడ్జెట్‌లో సరైన కేటాయింపులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.రంజాన్ మాసం ఆత్మపరిశుద్ధి, సహనం, దానం మరియు సోదరభావానికి ప్రతీక అని కేటీఆర్ తెలిపారు. ఉపవాస దీక్ష ద్వారా మనిషి తనలోని మంచితనాన్ని పెంపొందించుకుంటాడని, సమాజంలో ప్రేమ, ఐక్యత పెరగాలని ఈ పవిత్ర మాసం సందేశం ఇస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అందరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. అనంతరం కేటీఆర్ మరియు ఇతర నాయకులు ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ సోదరులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచల రామయ్య గోటి తలంబ్రాల అప్పగింతకు ముహూర్తం ఖరారు



**విజేత, గణపురం:** శ్రీ రామదాసు సేవ సమితి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలనుండి గోటి తలంబ్రాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.07-03-2026శనివారం నాడు భద్రాచలం వెళ్లి ఆలయ కార్యనిర్వాహకులను సంప్రదించి ఈ సంవత్సరం స్వామి వారికీ గోటి తలంబ్రాలు అందిచడానికి ముహూర్తం ఆలయ ఏఈఓని శ్రీ సీతారాములా దేవస్థానం భద్రాచలం ఆలయ సన్నిధిలో కలసి 14-03-2026 శనివారం నిర్ణయించడం జరిగిందని శ్రీ రామదాసు సేవ సమితి ఉమ్మడి జిల్లా బాద్యులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మారావుపేట సేవ సమితి ఉపాధ్యక్షులు పనికేలా శివకృష్ణ పాల్గొన్నారు.

# పరిశ్రమలు స్థాపించడానికి అవసరమైన మార్గదర్శకాలు ఎంచుకోవాలి

## జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు



**విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** పరిశ్రమలు స్థాపించడానికి అవసరమైన మార్గదర్శకాలు, వ్యాపార ప్రణాళిక తయారీ, బ్యాంకు రుణాలు పొందే విధానం మరియు ప్రభుత్వ సబ్సిడీల గురించి జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు,కెవిఐబి రిటైర్డ్ డైరెక్టర్ అశోక్ కుమార్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు వివరించారు.శనివారం జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో గ్రీన్ ఎం ఎస్ ఎం ఈ కార్యక్రమంలో భాగంగా రేగొండ మండలంలోని రైతు వేదికలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రీన్ టెక్నాలజీ ఆధారంగా పరిశ్రమలు ప్రారంభించడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు ఆర్థిక అభివృద్ధికూడాసాధ్యమవు తుందని తెలిపారు.ఈ సందర్భంగా యువత ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలను ప్రోత్సహించడం మరియు యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండిపరిశ్రమలుప్రారంభించాలనే ఆసక్తి గల నిరుద్యోగ యువతి-యువకులు పాల్గొన్నారు.కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు, డిఆర్డిఏ ఏపీఎం ప్రేమ్ రాజు,ఈ డిసి మేనేజర్ వెన్నెల, ఎంఎస్ ఎం ఈ అసిస్టెంట్ మేనేజర్ నరేందర్, పరిశ్రమల నమోదు, రుణాలు మరియు శిక్షణ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. వ్యాపారవేత్త మరియు ఆవిష్కర్త రాజశేఖర్ యువతకు ప్రేరణాత్మక సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో రేగొండ సర్పంచ్ వారణాసి మౌనిక గారు మరియు వాఎ+ అధ్యక్షురాలు మేకల సుమలత పాల్గొన్నారు.ద

# కాకతీయ కాలనీ అంగన్వాడీ సెంటర్ లో మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ కు ఘన సన్మానం



**విజేత,జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ ను శనివారం జంగేడు కాకతీయ కాలనీలోని అంగన్వాడి సెంటర్ అంగన్వాడీ కార్యకర్త ఉమా ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. అనంతరం వైస్ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ లో గుడ్లు, పాలు, ఆహారం,అక్షరాభ్యాసం, సరి అయిన వేలకు అందజేయడం జరుగుతుందా అని అడిగి తెలుసుకున్నారు.గర్భిణీలు, బాలింతలు,బాలబాలికల కు కావలసిన వసతులను పరిశీలించారు.అనంతరం అక్షరాభ్యాసం, భోజన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆయా, ఆశ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# మీ జీతం, పొదుపు, ఎఫ్‌డీలు అన్నీ ఒకే చోట ఉంటే.. మీరు రిస్క్‌లో ఉన్నట్లే! నిపుణుల డెడ్లీ వార్నింగ్!




నెలవారీ జీతం, పిల్లల ఫీజులు, ఎమర్జెన్సీ ఫండ్, ఫిక్స్‌డ్ డిపాజిట్లు.. ఇలా అన్నీ ఒకే బ్యాంకు ఖాతాలో ఉంటే మేనేజ్ చేయడం సులభం అని మీరు అనుకుంటున్నారా? అయితే మీరు ప్రమాదంలో ఉన్నట్లే! బ్యాంకులు దివాలా తీయడం అరుదు కావచ్చు, కానీ సాంకేతిక లోపాలు, సర్వర్ సమస్యలు మీ ఆర్థిక జీవితాన్ని క్షణాల్లో స్తంభింపజేయగలవు. అన్నింటికీ మించి, మన దేశంలో మీ డిపాజిట్లకు ప్రభుత్వం ఇచ్చే భీమా పరిమితి ఎంతో తెలిస్తే మీరు షాక్ అవుతారు. బ్యాంకింగ్ సౌలభ్యం కోసం మనం తీసుకుంటున్న రిస్క్ ఎంత? ఒకే బ్యాంకులో లక్షలాది రూపాయలు దాచుకోవడం సురక్షితమేనా? భారతీయ చట్టాల ప్రకారం మీ డిపాజిట్లకు కేవలం రూ. 5 లక్షల వరకు మాత్రమే గ్యారెంటీ ఉంటుంది. మరి అంతకంటే ఎక్కువ మొత్తం ఉన్నవారు ఏం చేయాలి? సర్వర్ డౌన్ అయినప్పుడు మీ క్రెడిట్ స్కోరు దెబ్బతినకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? మీ డబ్బు కరిగిపోకుండా ఉండటానికి ఖాతాలను ఎలా విభజించాలో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

1. రూ. 5 లక్షల భీమా పరిమితి -- చేదు నిజం

భారతదేశంలో డిపాజిట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (DICGC) నియమాల ప్రకారం, ఒక బ్యాంకు దివాలా తీస్తే మీ సేవింగ్స్, ఖీణ, R D అన్నీ కలిపి ప్రభుత్వం గరిష్టంగా రూ. 5 లక్షల వరకు మాత్రమే గ్యారెంటీ ఇస్తుంది. మీరు ఆ బ్యాంకులో రూ. 30 లక్షలు దాచుకున్నా, చట్టబద్ధంగా మీకు దక్కేది కేవలం 5 లక్షలే! అందుకే మీ పొదుపును రెండు లేదా మూడు వేర్వేరు బ్యాంకుల్లో ఉంచడం వల్ల మీ భీమా రక్షణ ఆటోమేటిక్‌గా పెరుగుతుంది.

2. సర్వర్ డౌన్ -- మీ సిబిల్ (CIBIL)కు ముప్పు

బ్యాంకు మునిగిపోకపోయినా, తరచుగా వచ్చే సాంకేతిక సమస్యలు మీ జువీ× చెల్లింపులను అడ్డుకోవచ్చు. సరైన సమయంలో సర్వర్ పనిచేయక EMI బౌన్స్ అయితే, మీ జ×దీ×ూ స్కోరు దెబ్బతింటుంది. ఈ ఉద్రిక్తతను నివారించడానికి ఎల్లప్పుడూ మరొక బ్యాంకులో 'ప్లాన్ బి' ఖాతా ఉండటం ఉత్తమం.

3. 'ప్లాన్ బి' బ్యాంకింగ్ అవసరం

ఒక బ్యాంకు సర్వర్ మొరాయించినప్పుడు లేదా ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు, మరో బ్యాంకు ఖాతా మీ చేయి పట్టుకుంటుంది. మీ అత్యవసర నిధిని వేరే బ్యాంకులో ఉంచడం వల్ల అనవసరమైన ఖర్చులకు బ్రేక్ వేయడంతో పాటు భద్రత కూడా లభిస్తుంది.

ఖాతాలను ఇలా విభజించండి :

మొదటి ఖాతా: జీతం మరియు రోజువారీ లావాదేవీల (EMI, బిల్లులు) కోసం వాడండి.

రెండవ ఖాతా: అత్యవసర నిధి, ఫిక్స్‌డ్ డిపాజిట్ల కోసం కేటాయించండి.

వ్యాపార ఖాతా: మీరు ఏదైనా బిజినెస్ చేస్తుంటే, దానికి పూర్తిగా ప్రత్యేక కరెంట్ ఖాతాను మెయింటైన్ చేయండి.

ఇది కేవలం సమాచారం మాత్రమే. సంస్థ దీనికి బాధ్యత వహించదు. మీ ఆర్థిక నిర్ణయాలు తీసుకునే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం శ్రేయస్కరం. డిపాజిట్ భీమా నియమాలను ఎప్పటికప్పుడు RBI వెబ్‌సైట్‌లో తనిఖీ చేసుకోండి.

# వార్ ఎఫెక్ట్.. భారత్‌కు తప్పని ఇబ్బందులు! గిడ్డంగుల్లో మూలుగుతున్న బియ్యం



ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ పరిస్థితులు భారత బాస్మతి బియ్యం ఎగుమతులను తీవ్రంగా దెబ్బతీశాయి. ఢిల్లీ గిడ్డంగుల్లో 4 లక్షల టన్నుల బియ్యం నిలిచిపోగా, కొన్ని సముద్రం లో చిక్కుకున్నాయి. గల్ఫ్ దేశాలకు ఎగుమతులు ఆగిపోవడం తో బాస్మతి ధరలు 10 శాతం పడిపోయాయి. మధ్యప్రాచ్యంలో ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులు భారత మార్కెట్లపై ప్రత్యక్ష ప్రభావం చూపిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందిన సుగంధ బాస్మతి బియ్యం ఇప్పుడు ఢిల్లీలోని నయా బజార్ గిడ్డంగుల్లో నిలిచిపోతోంది. ఎగుమతులు దాదాపు పూర్తిగా ఆగిపోయాయి. వ్యాపారులు, రైతులు, ఎగుమతిదారులు, దేశ ఆర్థిక వ్యవస్థపై దీని భారం పడుతోంది. ఎగుమతిదారుల ప్రకారం సుమారు 4 లక్షల టన్నుల బాస్మతి వివిధ ప్రదేశాల్లో నిలిచిపోయింది. కొన్ని సరుకులు సముద్రంలోనే నిలిచిపోయాయి. మరికొన్ని ఓడరేవుల్లో నిలిచాయి. గిడ్డంగుల్లో భారీ నిల్వలు పేరుకుపోతున్నాయి. ఈ సమస్య కేవలం ఇరాన్‌కే పరిమితం కాదని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. ఇరాక్, బెహ్రెయిన్, కూవైట్, ఖతర్ వంటి గల్ఫ్ దేశాల మార్కెట్లు కూడా ప్రభావితమయ్యాయి.

### ధరల్లో క్షీణత

ఫిబ్రవరిలో బలమైన డిమాండ్ కారణంగా బాస్మతి ధరలు 5--10 శాతం పెరిగాయి. కానీ యుద్ధం ప్రారంభమైన తరువాత మార్కెట్ క్షీణించింది. గత నాలుగు రోజుల్లోనే అంతర్జాతీయ మార్కెట్లో ధరలు దాదాపు 10 శాతం పడిపోయినట్లు వ్యాపారులు చెబుతున్నారు. దేశీయ మార్కెట్లో కూడా 5--6 శాతం వరకు ధరలు తగ్గాయి. యుద్ధ పరిస్థితులతో పాటు అమెరికా ఆంక్షల ముప్పు కూడా ఇరానియన్ కొనుగోలుదారుల నుండి చెల్లింపులు స్వీకరించడంపై అనిశ్చితిని పెంచింది. వాణిజ్య నౌకలకు బీమా కవరేజ్ పొందడం కష్టమవడంతో సరుకు రవాణా నిలిచిపోయింది.

### గల్ఫ్ మార్కెట్ ప్రాధాన్యం

భారత బాస్మతి ప్రధానంగా పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో పండుతుంది. దేశం మొత్తం బాస్మతి ఎగుమతుల్లో దాదాపు 70 శాతం గల్ఫ్ దేశాలకు వెళ్తుంది. ఇందులో ఇరాన్ ఒక్కటే సుమారు 25 శాతం వాటా కలిగి ఉంది. 2024--25లో భారత్ ఇరాన్‌కు సుమారు రూ.6,374 కోట్ల విలువైన బాస్మతి బియ్యం ఎగుమతి చేసినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. ఈ ప్రధాన మార్కెట్ అకస్మాత్తుగా మూసుకుపోవడం వల్ల రైతుల ఆదాయంపై, ఎగుమతిదారుల లాభాలపై, దేశ వ్యవసాయ వాణిజ్య సమతుల్యతపై గణనీయమైన ప్రభావం పడే అవకాశముంది. పరిస్థితి త్వరగా సాధారణ స్థితికి రాకపోతే, బాస్మతి రంగం దీర్ఘకాలిక సవాళ్లను ఎదుర్కొనాల్సి రావచ్చు.

# కార్పొరేట్ కంపెనీల్లో ప్రమోషన్లు ఎవరికి ఎక్కువ? ఆడవారికా? మగవారికా? సంచలన నిజాలు



భారత కంపెనీల్లో ఉన్నత నాయకత్వ స్థానాలకు చేరుకునే సమయంలో పురుషులు, మహిళల ప్రయాణం భిన్నంగా ఉంటోంది. మహిళలు తరచుగా ఎక్కువ కెరీర్ మార్పులు చేస్తూ, సహాయక పాత్రలకే పరిమితమవుతున్నారు. దీనికి కారణం ప్రతిభ కొరత కాదు, సంస్థల నిర్మాణపరమైన విధానాల్లోని లోపాలు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించేలా కంపెనీలు తమ ప్రమోషన్ విధానాలను, పాత్రల కేటాయింపులను పునఃపరిశీలించాలి. ఇండియాలోని కంపెనీలు సమాన అవకాశాల గురించి ఎన్నో సంవత్సరాలుగా మాట్లాడుతున్నాయి. అయితే ఉన్నత నాయకత్వ స్థాయికి చేరుకునే సమయంలో పురుషులు, మహిళల ప్రయాణం ఇంకా భిన్నంగా ఉంటోందని తాజా అధ్యయనం స్పష్టం చేసింది. సమస్య ఆశయంలో లేదని, సంస్థల నిర్మాణాత్మక విధానాల్లోనే ఉందని నిపుణులు చెబుతున్నారు. 'జెండర్ అండ్ లీడర్‌షిప్ ఎట్ ఇండియా ఇంక్' పేరుతో నిర్వహించిన ఈ అధ్యయనంలో పురుషులు, మహిళలు రెండూ కెరీర్ వృద్ధి, ఉద్దేశ్యపూర్వక పని, బలమైన నాయకత్వ సంస్కృతిని సమానంగా కోరుకుంటున్నట్లు తేలింది. అయితే 50 ఏళ్ల వయస్సుకు చేరుకునే సమయానికి దాదాపు 49 శాతం మంది పురుషులు ఒకే సంస్థలో సీనియర్ నాయకత్వ స్థానాలకు ఎదగగా, మహిళల్లో ఆ సంఖ్య కేవలం 20 శాతం మాత్రమే. అంటే మహిళలు నాయకత్వ స్థాయికి చేరడానికి తరచుగా కంపెనీలు మార్చాల్సి వస్తోంది.

### మహిళలకు ఎక్కువ కెరీర్ మార్పులు

సగటున మహిళలు 4.13 కెరీర్ మార్పులు చేస్తుండగా, పురుషులు 3.17 మార్పులు మాత్రమే చేస్తున్నారు. సంస్థలలో స్పష్టమైన ప్రమోషన్ మార్గాలు లేకపోవడం వల్ల మహిళలు సహాయక మేనేజర్లు, మంచి పని సంస్కృతి లేదా కొత్త అవకాశాల కోసం ఇతర కంపెనీలను ఆశ్రయించాల్సి వస్తోంది. మహిళా నాయకులలో సగం మంది మానవ వనరులు (HR), కమ్యూనికేషన్లు వంటి సహాయక పాత్రల్లో ప్రారంభం అవుతున్నారు. అయితే పురుషులు ఎక్కువగా ఆదాయాన్ని నేరుగా ప్రభావితం చేసే 'కోర్ బిజినెస్' పాత్రల్లో ఉంటున్నారు. ఈ కోర్ పాత్రలే సాధారణంగా సీనియర్ నాయకత్వానికి సోపానాలు. 35 ఏళ్లలోపు వయసున్న నాయకుల్లో 38 శాతం మహిళలు సహాయక పాత్రల్లో ఉండగా, పురుషుల్లో అది 22 శాతం మాత్రమే. లాభనష్టాల (ఫ్రూఎ) బాధ్యత నిర్వహణలో 91 శాతం పురుషులకు అనుభవం ఉండగా, మహిళల్లో అది 68 శాతం మాత్రమే. అమ్మకాల అనుభవం విషయంలో అంతరం ఇంకా ఎక్కువ 90 శాతం పురుషులు, 45 శాతం మహిళలు మాత్రమే ఈ అనుభవాన్ని పొందారు. ఈ అనుభవాలు ఉన్నత పదవులకు కీలకంగా పరిగణించబడతాయి. 84 శాతం పురుషులు నాయకత్వ నిర్ణయాలు నిష్పాక్షికంగా ఉంటాయని నమ్ముతుండగా, మహిళల్లో 65 శాతం మాత్రమే అలా భావిస్తున్నారు. వ్యవస్థ న్యాయంగా లేదనే భావన ఉన్నప్పుడు, అధిక బాధ్యత లేదా రిస్క్ తీసుకునే పాత్రలను చేపట్టడంలో మహిళలు వెనుకడుగు వేయవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం సమస్య ప్రతిభ కొరతలో లేదు. అది వ్యవస్థల రూపకల్పనలో ఉంది. కంపెనీలు అధిక ప్రభావశీల పాత్రలను ఎలా కేటాయిస్తున్నాయి? ప్రమోషన్లు ఎలా నిర్ణయిస్తున్నాయి? కెరీర్ మార్గాలు ఎంత పారదర్శకంగా ఉన్నాయి? అనే అంశాలను పునఃపరిశీలించాల్సిన అవసరం ఉంది. కార్పొరేట్ భారతదేశంలోని మహిళలకు ఆశయం ఇప్పటికే ఉంది. ఇప్పుడు అవసరమైంది. ఆ ఆశయాన్ని సాకారం చేసుకునే సమాన అవకాశాల వేదిక.

# హెయిర్ కట్ వివాదంలో రూ.2 కోట్ల పరిహారం..! సుప్రీం కోర్టు సంచలన తీర్పు



బ్యాడ్ హెయిర్‌కట్‌కు కోటి రూపాయల పరిహారం కోరిన మహిళ కేసులో సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. వినియోగదారుల కమిషన్ రూ.2 కోట్లు విధించినా, సుప్రీంకోర్టు దానిని రూ.25 లక్షలకు తగ్గించింది. భావోద్వేగాల ఆధారంగా కాకుండా, పక్కా ఆధారాలు, వంటివి సమర్పించకపోతే భారీ పరిహారం ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. మనమందరం అప్పుడప్పుడు సెలూన్లకు వెళ్లి హెయిర్ కట్ చేయించుకుంటాం. కానీ హెయిర్ కట్ సరిగా రాకపోతే కోపం రావడం సహజం. అయితే అదే కారణంగా కోట్ల రూపాయల పరిహారం డిమాండ్ చేయవచ్చా? ఈ ప్రశ్నకు సంబంధించి దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక తీర్పు ఇచ్చింది. ఈ ఘటన 2018 ఏప్రిల్‌లో జరిగింది. ××వీ కలకత్తా నుండి మేనేజ్‌మెంట్ డిగ్రీ పొందిన ఒక మహిళ ఢిల్లీలోని ఫైవ్ స్టార్ హోటల్‌లోని బ్యూటీ సెలూన్‌కు వెళ్లి హెయిర్ కట్ చేయించుకుంది. అయితే సెలూన్ సిబ్బంది తన జుట్టును చాలా చిన్నగా కత్తిరించారని ఆమె ఆరోపించింది. కార్పొరేట్ మేనేజర్‌గా, అలాగే మోడలింగ్ అసైన్‌మెంట్‌లలో పాల్గొంటున్న తనకు ఈ హెయిర్ కట్ వల్ల ఆత్మవిశ్వాసం దెబ్బతిన్నదని పేర్కొంది. దీనివల్ల జూన్ 2018లో ఉద్యోగాన్ని కూడా వదులుకోవాల్సి వచ్చిందని ఆమె వాదించింది. జూలై 2018లో ఆమె వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించింది. 2021 సెప్టెంబర్‌లో కమిషన్ సెలూన్ సేవలో లోపం ఉందని తేల్చి రూ.2 కోట్ల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. హోటల్ యాజమాన్యం దీనిపై అప్పీల్ చేయగా కేసు మళ్లీ కమిషన్‌కు వెళ్లింది. ఈసారి మహిళ తన క్లెయిమ్‌ను రూ.5.2 కోట్లకు పెంచింది. కమిషన్ మళ్లీ రూ.2 కోట్లు 9 శాతం వడ్డీతో ఇవ్వాలని తీర్పునిచ్చింది. అయితే 2026 ఫిబ్రవరి 6న సుప్రీం కోర్టు తుది తీర్పు వెలువరించింది. కోర్టు పరిహారం మొత్తాన్ని రూ.2 కోట్ల నుండి రూ.25 లక్షలకు తగ్గించింది. కోట్ల రూపాయల నష్టాన్ని నిరూపించడానికి సరైన ఆధారాలు అవసరమని స్పష్టం చేసింది. ఆ మహిళ సమర్పించిన పత్రాలు కేవలం ఫోటోకాపీలు మాత్రమేనని, ఆదాయపు పన్ను రిటర్నులు (ITR\T) లేదా వాస్తవ ఆదాయ తగ్గుదలను చూపించే పక్కా ఆధారాలు సమర్పించలేదని కోర్టు గమనించింది. మోడలింగ్ అవకాశాలు కోల్పోయినట్టు చెప్పిన కంపెనీల ప్రతినిధులను కూడా సాక్ష్యంగా పిలవలేదని వెల్లడైంది. భావోద్వేగం, ఊహాగానాలు లేదా సెంటిమెంట్ ఆధారంగా కోట్ల రూపాయల పరిహారం ఇవ్వలేం. బలమైన, విశ్వసనీయమైన ఆధారాలు తప్పనిసరి అని కోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పు వినియోగదారుల హక్కుల కేసుల్లో ఒక ముఖ్యమైన మార్గదర్శకంగా నిలిచింది.

## 40 ఏళ్ల వయసులోనూ 20 ఏళ్ల ఫిట్‌నెస్.. దీపికా పదుకొనే అందం వెనుక ఉన్న ‘5 నిమిషాల’ మ్యాజిక్



ఆమె ఒక అంతర్జాతీయ ఐకాన్.. అందం, అభినయం కలబోసిన రూపం. సాధారణంగా గ్లామర్ ప్రపంచంలో ఉండేవారు కేవలం చూడటానికి బాగుండాలి అనే లక్ష్యంతో కఠినమైన డైట్లు చేస్తుంటారు. కానీ, ఈమె ఆలోచనా విధానం వేరు. తాను వర్కవుట్లు చేసేది అందంగా కనిపించడం కోసం కాదు, ‘ఫిట్‌గా అనిపించడం’ కోసం అని ఆమె చెబుతారు. ఉదయం 6 గంటలకే జిమ్‌లో చెమటలు చిందించడం మొదలుపెట్టి, అత్యంత క్లిష్టమైన యోగాసనాలను కూడా సులభంగా వేసే ఆమె పట్టుదల వెనుక ఉన్న అసలు కారణాలు ఏంటో తెలుసుకుందాం. వెండితెరపై తనకంటూ ఒక ప్రత్యేక సామ్రాజ్యాన్ని సృష్టించుకున్న గ్లామర్ క్వీన్ దీపికా పదుకొనే. వయసు నాలుగు పదులకు చేరువైనా, ఇప్పటికీ ఆకట్టుకునే అందం, అంతకంటే మెరుగైన ఫిట్‌నెస్‌తో కనిపిస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. సినిమాల్లో ఆమె చేసే సాహసాలు, ఇంటర్వ్యూలలో ఆమె వెలిగిపోయే చర్మం వెనుక ఉన్న రహస్యాలను తెలుసుకోవాలని ప్రతి ఒక్కరికీ ఉంటుంది. మనశ్శాంతికి పునాది. దీపికా ఇన్ స్టాగ్రామ్ ఫాలో అయ్యేవారికి ఆమె యోగా పట్ల చూపే ఆసక్తి గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆమె నిత్యం చేసే ఆసనాల్లో ‘విపరీత కరణి’ అత్యంత ముఖ్యమైనది. బిజీ షెడ్యూల్స్ మరియు ట్రావెలింగ్ లో ఉన్నప్పుడు కూడా కేవలం 5 నిమిషాల పాటు ఈ ఆసనాన్ని ఆమె తప్పక వేస్తారు. ఇది నాడీ వ్యవస్థను ప్రశాంతంగా ఉంచడమే కాకుండా, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వీటితో పాటు చక్రసనం, శీర్షాసనం, మాలాసనం వంటి అడ్వాన్స్‌డ్ ఆసనాలను కూడా ఆమె క్రమం తప్పకుండా ప్రాక్టీస్ చేస్తారు. యోగాతో పాటు దీపికా స్ట్రెంగ్త్ ట్రైనింగ్‌కు సమాన ప్రాధాన్యత ఇస్తారు. ఉదయం 6 గంటలకే నిద్రలేచి ఫిట్‌నెస్ కోచ్ యాస్మిన్ కరాచీవాలా పర్యవేక్షణలో కఠినమైన వర్కవుట్లు చేస్తారు. ఇది ఆమె శరీరానికి ఫ్లెక్సిబిలిటీని, స్టామినా, కోర్ స్ట్రెంత్‌ను అందిస్తుంది. డైట్ అంటే తక్కువ తినడం లేదా నచ్చినవి మానేసి ఆకలితో ఉండటం కాదని దీపికా అంటారు. ‘డైట్’ అనే పదం గ్రీకు పదం ‘సఖుఖు’ నుండి వచ్చిందని, దాని అర్థం ‘జీవన విధానం’ అని ఆమె వివరిస్తారు. ఆమె ఎప్పుడూ ఒక క్రమబద్ధమైన సమతుల్య ఆహారాన్ని అనుసరిస్తారు. ఆమె ఆహారంలో రోటీ, గ్రిల్డ్ ఫిష్, కూరగాయలు మరియు సలాడ్లు ప్రధానంగా ఉంటాయి. అయితే, అప్పుడప్పుడు సమోసాలు, బ్రౌనీలు, పాన్‌కేక్‌లను కూడా ఆస్వాదిస్తారు. కాకపోతే, ‘బాలెన్స్, కన్సిస్టెన్సీ, మరియు మన శరీరానికి ఏది కావాలో అది వినడం’ అనే మూడు సూత్రాలను ఆమె ఎప్పుడూ విస్మరించరు. వయసు అనేది కేవలం ఒక సంఖ్య మాత్రమేనని దీపికా నిరూపిస్తున్నారు. యోగా ఆమెను మానసికంగా ప్రశాంతంగా ఉంచితే, జిమ్ ఆమెను శారీరకంగా దృఢంగా మారుస్తోంది. ఆరోగ్యంగా ఉండాలనుకునే ప్రతి ఒక్కరూ దీపికా చెప్పినట్లుగా.. అందం కంటే ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత ఇస్తే అద్భుతమైన ఫలితాలను సాధించవచ్చు.

## శ్రద్ధా కపూర్ అందం వెనుక ‘వీగన్’ రహస్యం ఇదే! మాంసాహారం వదిలేసి ఏం తింటోందో తెలుసా?



ఆమె ఒక స్టార్ హీరో కూతురు.. బాలీవుడ్ లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్న ప్రతిభావంతురాలు. వయసు నాలుగు పదులకు చేరువవుతున్నా, ఇప్పటికీ కాలేజీ అమ్మాయిలాగే కనిపిస్తుంది. ఆమె అందం వెనుక ఖరీదైన మేకప్ ఉంది అనుకుంటే మీరు పొరబడినట్లే. లోపలి నుండి ఆరోగ్యంగా ఉంటేనే ముఖంలో ఆ మెరుపు వస్తుందని ఆమె నమ్ముతుంది. అందుకే రెండేళ్ల క్రితం ఆమె తన డైట్ లో ఒక విప్లవాత్మక మార్పు చేసుకుంది. తనకెంతో ఇష్టమైన ఆహారాలను పక్కన పెట్టి ఒక కొత్త బాట పట్టింది. బాలీవుడ్ గర్ల్ నెక్స్ట్ డోర్ శ్రద్ధా కపూర్ తన సహజమైన నటనతోనే కాకుండా, తన ఫిట్‌నెస్ మరియు వెలిగిపోయే చర్మంతో ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది. ప్రస్తుతం ఆమె జీవనశైలిలో వచ్చిన ఒక ముఖ్యమైన మార్పు ఇప్పుడు నెట్టింట చర్చనీయాంశమైంది. అదే ఆమె వీగన్ ప్రయాణం.వీగన్ ప్రయోగానికి శ్రీకారం.. ఒక ఇంటర్వ్యూలో శ్రద్ధా కపూర్ తాను వీగన్‌గా మారినట్లు వెల్లడించారు. జంతువుల పట్ల ప్రేమ లేదా అథ్లెటిక్ అవసరాల కోసం కాకుండా, కేవలం శారీరకంగా మరింత మెరుగ్గా అనిపించడం కోసమే ఆమె ఈ మార్పును ఎంచుకుంది. “మొక్కల ఆధారిత ఆహారం తీసుకోవడం వల్ల నాలో చాలా ఆసక్తికరమైన మార్పు వచ్చింది, ఇది నాకు చాలా మంచి అనుభూతిని ఇస్తోంది” అని ఆమె తన అనుభవాన్ని పంచుకున్నారు. వీగన్ అంటే కేవలం మాంసం మానేయడం మాత్రమే కాదు, పాలు, గుడ్లు, తేనె వంటి జంతువుల నుండి లభించే ఏ పదార్థాన్ని తీసుకోకపోవడం. సింపుల్ డైట్ ప్లాన్ ఇంత పెద్ద నటి అయినప్పటికీ, శ్రద్ధా కపూర్ ఆహారం చాలా సాదాసీదాగా ఉంటుంది. ఆమెకు మన భారతీయ సాంప్రదాయ వంటకాలైన పప్పు, అన్నం మరియు కూరలు అంటే చాలా ఇష్టం. విశేషమేమిటంటే, ఆమెకు చపాతీలు తినడం అస్సలు నచ్చదు. అప్పుడప్పుడు వెరైటీ కోసం కాంటినెంటల్ లేదా ఏషియన్ వంటకాలను రుచి చూస్తుంటారు. వేయించిన పదార్థాలు, చిప్స్, కూల్ డ్రింక్స్‌కు ఆమె సాధ్యమైనంత వరకు దూరంగా ఉంటారు. ఒకవేళ ఆకలిగా అనిపిస్తే డ్రై ఫ్రూట్స్ ను స్నాక్స్ లా తీసుకుంటారు. శ్రద్ధా కపూర్ అందం వెనుక ఉన్న మరో పెద్ద సీక్రెట్ ఆమె ‘డిన్నర్’ టైమింగ్స్. సాయంత్రం 6:30 నుండి 7:30 గంటల లోపే ఆమె తన రాత్రి భోజనాన్ని ముగించేస్తారు. దీనివల్ల జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా, మంచి నిద్ర పడుతుందని ఆమె చెబుతారు. అలాగే సాయంత్రం 6 గంటల లోపే వర్కవుట్లు పూర్తి చేయడం ఆమె దినచర్యలో భాగం. క్రమశిక్షణతో కూడిన ఈ అలవాట్లే ఆమెను 39 ఏళ్ల వయసులో కూడా ఎంతో ఉత్సాహంగా, యవ్వనంగా ఉంచుతున్నాయి. జీవనశైలిలో చిన్న చిన్న మార్పులు చేసుకుంటే అద్భుతమైన ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని శ్రద్ధా నిరూపిస్తోంది. అయితే ఇటువంటి పెద్ద మార్పులు చేసే ముందు నిపుణుల సలహా తీసుకోవడం ముఖ్యం.

## కపూర్ గాళ్ ఇలాగే ఉంటే కెరీర్ ఖతమ్

శ్రీదేవి చిన్న కుమార్తె ఖుషీ కపూర్ సోషల్ మీడియాలో తనదైన రెబలిజం ప్రదర్శిస్తూ వార్తల్లో నిలుస్తోంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోషూట్ నెట్టింట సెగలు పుట్టిస్తోంది. ముఖ్యంగా తన ఇన్నర్ అందాలను ఎలివేట్ చేస్తూ, బోల్డ్ కట్స్ ఉన్న దుస్తుల్లో ఖుషీ ఇచ్చిన ఫోజులు తనలోని గ్లామర్ యాంగిల్‌ను కొత్తగా ఆవిష్కరించాయి. -ది ఆర్చీస్- సినిమాతో నటిగా పరిచయమైన ఈ బ్యూటీ ఇప్పుడు తనను తాను ఒక పూర్తిస్థాయి కమర్షియల్ హీరోయిన్‌గా ప్రొజెక్ట్ చేసుకోవడానికి ఈ రేంజ్ ఫోటోషూట్లను ఆశ్రయిస్తున్నట్లు కనిపిస్తోంది. ూాశ్రీంశీ =ముం - శంకర్ ట్రెండ్ సెట్టర్ మిస్సయాడట!ూాంజవతీఅంవఎవత్ అయితే ఖుషీకి ఎన్ని అవకాశాలు వస్తున్నా, ఇప్పటివరకూ సరైన -లక్- కలిసి రాలేదనే చెప్పాలి. మొదటి సినిమా ఓటిటి (ూు) కే పరిమితం అవ్వడం.. అందులో తన నటనకు మిశ్రమ స్పందన రావడం ఖుషీ కెరీర్‌పై ప్రభావం చూపింది. అక్క జాన్వీ కపూర్ ఇప్పటికే బాలీవుడ్‌లో నిలదొక్కుకోగా.. ఖుషీ మాత్రం ఇంకా తనకంటూ ఒక బలమైన ముద్ర వేయడానికి స్ట్రగుల్ అవుతోంది. కేవలం ఇన్‌స్టాగ్రామ్ ఫాలోయింగ్‌ను నమ్ముకుంటే కెరీర్ ముందుకు సాగదని విశ్లేషకులు భావిస్తున్నారు. చైతూ ఇప్పటికి మెయిన్ గేమ్‌లోకి వచ్చాడా? ఈ క్రమంలో ఈ గ్లామరస్ ఫోటోషూట్లు ఖుషీ కెరీర్‌ను ఎలా కాపాడగలవు? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ప్రస్తుతం ఉన్న ట్రెండ్ ప్రకారం.. మేకర్స్ దృష్టిలో పడటానికి గ్లామర్ షో ఒక సులువైన మార్గంగా మారింది. ముఖ్యంగా యూత్ ఆడియన్స్‌ను ఆకట్టుకోవడానికి.. పెద్ద హీరోల సరసన అవకాశాల కోసం ఇలాంటి ఫోటోషూట్లు ఒక రకమైన విజిటింగ్ కార్డ్ లా పనిచేస్తాయి. ఖుషీ తన రెబలిజం ద్వారా తను కేవలం సాఫ్ట్ రోల్స్ మాత్రమే కాదు.. బోల్డ్ క్యారెక్టర్లు కూడా చేయగలనని దర్శక నిర్మాతలకు సంకేతాలు పంపుతోంది. ప్రీమియర్ సక్సెస్.. శ్రీవిష్ణు ‘మృత్యుంజయ్’ టీమ్ ఏమందంటే? కానీ.. చివరగా నటిగా నిలబడాలంటే కేవలం అందచందాలు మాత్రమే సరిపోవు. సరైన కథలను ఎంచుకోవడం, తన నటనను మెరుగుపరుచుకోవడం ఖుషీకి అత్యంత కీలకం. ఈ గ్లామర్ జిమ్మిక్కులు ఒక స్థాయి వరకు క్రేజ్ తెచ్చిపెట్టగలవు కానీ.. బాక్సాఫీస్ వద్ద విజయం సాధించాలంటే పెర్ఫార్మెన్స్ మాత్రమే తనను కాపాడగలదు. మరి ఈ రెబలిజం ఖుషీకి నెక్స్ట్ లెవల్ ఆఫర్స్ తెచ్చిపెడుతుందో లేదో వేచి చూడాలి. కెరీర్ మ్యాటర్ కి వస్తే, నాదనియాన్, లవ్ టుడే చిత్రాలు ఫ్లాపులుగా మిగిలాయి. ప్రస్తుతం శ్రీదేవి నటించిన మామ్ మూవీ సీక్వెల్ లో నటిస్తోందని కథనాలొస్తున్నాయి. కరణ్ జోహార్‌కు చెందిన ధర్మ ప్రొడక్షన్స్ తో మరికొన్ని చిత్రాలకు ఒప్పందాలు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఒక ఫిమేల్ ఓరియెంటెడ్ కథపై కూడా చర్చలు జరుగుతున్నాయి.





## ఇది అనధికార ప్రకటనా..? పెళ్లి వేడుకకు జంటగా వచ్చిన హీరో, హీరోయిన్



తమిళ సినీ నటుడు విజయ్, ప్రముఖ నటి త్రిష కృష్ణన్ మళ్లీ కలిసి కనిపించడంతో సోషల్ మీడియాలో పెద్ద చర్చ మొదలైంది. ఇటీవల జరిగిన ఓ వివాహ వేడుకకు ఇద్దరూ కలిసి హాజరయ్యారు. ఒకే కారులో కార్యక్రమ స్థలానికి చేరుకున్న వీరిద్దరూ లోపలికి కూడా కలిసి నడుచుకుంటూ వెళ్లడం అక్కడున్న వారి దృష్టిని ఆకర్షించింది. సంప్రదాయ దుస్తుల్లో కనిపించిన వీరిద్దరూ పర్‌ఫెక్ట్ జంటలా ఉన్నారంటూ అక్కడి దృశ్యాలు నెట్టింట వేగంగా వైరల్ అవుతున్నాయి. ఇప్పటికే వీరిద్దరి స్నేహం గురించి చాలా కాలంగా చర్చ జరుగుతోంది. గతంలో కూడా పలు సందర్భాల్లో కలిసి కనిపించినప్పటికీ, తాజాగా మళ్లీ ఒకే కార్యక్రమానికి కలిసి రావడం ఆసక్తిని రేకెత్తించింది. ముఖ్యంగా విజయ్ వెంటే త్రిష నడుచుకుంటూ వెళ్లిన దృశ్యాలు అభిమానుల్లో చర్చనీయాంశంగా మారాయి. సోషల్ మీడియాలో వీరి వీడియో తెగ ట్రెండ్ అవుతోంది. ప్రజంట్ విజయ్ వ్యక్తిగత జీవితం కూడా వార్తల్లో నిలుస్తోంది. ఒక హీరోయిన్‌తో విజయ్‌కు సన్నిహిత సంబంధం ఉందంటూ ఆయన భార్య సంగీత విడాకుల కోసం ప్రయత్నిస్తున్నారనే ప్రచారం కొంతకాలంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో త్రిషతో కలిసి విజయ్ పబ్లిక్‌గా కనిపించడం మరింత చర్చకు దారి తీసింది. ఇంకోవైపు రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విజయ్‌పై ప్రత్యర్థులు కూడా విమర్శలు గుప్పిస్తున్నారు. త్రిష పేరు ప్రస్తావిస్తూ రాజకీయంగా దాడులు చేస్తున్నా, విజయ్ మాత్రం ఈ అంశంపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. రాజకీయ విమర్శలు, వ్యక్తిగత జీవితం చుట్టూ తిరుగుతున్న వార్తలు, భార్య విడాకుల పిటిషన్ వంటి అంశాల మధ్య కూడా విజయ్ త్రిషతో కలిసి కార్యక్రమాల్లో కనిపించడం ఆసక్తిని కలిగిస్తోంది. ఈ పరిస్థితుల్లో విజయ్ నిజంగా ఏం చెప్పాలనుకుంటున్నారు? ఆయన మౌనం వెనుక సందేశమేంటన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. అయితే ఈ ప్రశ్నకు సమాధానం మాత్రం ఇంకా ఓపెన్ సీక్రెట్‌లాగానే మిగిలింది.

## ‘మృత్యుంజయ్’ మూవీ రివ్యూ.. శ్రీవిష్ణు ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఎలా ఉందంటే?

కంటెంట్ ఉన్న కథలని ఎంచుకోవడంలో టాలీవుడ్‌లో శ్రీవిష్ణుది ఎప్పుడూ ఒక ప్రత్యేకమైన శైలి. ఈ మధ్య కాలంలో వరుసగా ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్టైనర్స్‌తో నవ్వించిన శ్రీవిష్ణు.. ఈసారి ట్రాక్ మార్చి ‘మృత్యుంజయ్’ అనే ఒక సీరియస్ ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. ‘సామజవరగమన’ లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత రెబా మోనికా జాన్‌తో శ్రీవిష్ణు జతకట్టిన ఈ చిత్రంపై ముందు నుంచే మంచి అంచనాలు ఉన్నాయి. మరి ఈ మర్డర్ మిస్టరీ ప్రేక్షకులను ఏ మేరకు మెప్పించిందో ఈ రివ్యూలో చూద్దాం.నటీనటులు: శ్రీవిష్ణు, రెబా మోనికా జాన్, బాల ఆదిత్య, సుదర్శన్, రచ్చ రవి, అయ్యప్ప పి. శర్మ తదితరులు..

సంగీతం: కాల భైరవ

సినిమాటోగ్రఫీ: విద్యా సాగర్ చింత

ఎడిటింగ్: శ్రీకర్ ప్రసాద్

దర్శకుడు: హుస్సేన్ షా కిరణ్

నిర్మాతలు: సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి

కథ: జై (శ్రీవిష్ణు) ఓ దినపత్రికలో అడ్వర్టైజ్‌మెంట్స్ తీసుకొచ్చే ఉద్యోగం చేస్తుంటాడు. ఎప్పటికైనా మంచి క్రైమ్ రిపోర్టర్ అవ్వాలన్నది అతని కల. అయితే తనకున్న టార్గెట్స్ కోసం చనిపోయిన వారి ఇళ్లకు వెళ్లి వాళ్ళ చేత పేపర్‌లో శ్రద్ధాంజలి యాడ్స్ వేయిస్తుంటాడు. ఆ క్రమంలో ఒకసారి అచ్యుత్ రావ్ (బాల ఆదిత్య) అనే వ్యక్తి కరెంట్ షాక్ కొట్టి చనిపోతే ఆ ఇంటికి వెళ్తాడు. అక్కడ అచ్యుత్ కూతురు అంజలి ఏడవకుండా దీనంగా ఉండటం జైని కదిలిస్తుంది. నీ తండ్రి మరణానికి గల కారణం కనుక్కుంటానని ఆ పాపకు మాటిస్తాడు. సరిగ్గా అదే సమయంలో మరో వ్యక్తి కూడా అనుమానాస్పదంగా చనిపోతాడు. ఈ రెండు కేవలం ప్రమాదాలు కావని, పక్కా ప్లాన్‌తో జరిగిన హత్యలని జైకి అనుమానం వస్తుంది. ఈ రెండు కేసులను డీల్ చేస్తున్న ఏసీపీ సీత పరశురాం (రెబా మోనికా జాన్)కి హీరో తన ఇన్వెస్టిగేషన్‌తో ఎలా సాయపడ్డాడు? అసలు ఎలాంటి క్లూ వదలకుండా ఆ హత్యలు చేస్తున్న ఆ కనిపించని హంతకుడు ఎవరు? అతని వెనుక ఉన్న అదృశ్య శక్తులు ఎవరు? అనేది మిగతా కథ.

కథనం: థ్రిల్లర్ సినిమాలకు స్క్రీన్ ప్లే అత్యంత కీలకం. నెక్స్ట్ ఏం జరుగుతుందనే ఉత్కంఠను రేకెత్తించడంలో దర్శకుడు హుస్సేన్ షా కిరణ్ సక్సెస్ అయ్యాడు. సినిమా మొదలైన పది నిమిషాలకే అసలు కథలోకి తీసుకెళ్లిపోవడం, అనవసరమైన కామెడీ ట్రాక్స్, పాటలు ఇరికించకుండా కంటెంట్‌కి కట్టుబడి సినిమాను నడపడం అతిపెద్ద ప్లస్ పాయింట్. ముఖ్యంగా సెకండాఫ్‌లో హీరో, విలన్ మధ్య నడిచే మైండ్ గేమ్ ఆడియన్స్‌ను సీట్ ఎడ్జ్‌లో కూర్చోబెడుతుంది. విలన్ ఎవరు అనేది ప్రేక్షకులకు ముందే తెలిసినా, హీరో అతన్ని ఎలా ట్రాక్ చేసి పట్టుకుంటాడనే ప్రాసెస్ చాలా గ్రిప్పింగ్‌గా ఉంటుంది. అయితే క్లైమాక్స్‌లో హంతకుడికి డీల్ ఇచ్చిన అసలు వ్యక్తులు ఎవరు, ఎందుకు ఈ హత్యలు చేయించారు అనే మోటివ్‌ను ఇంకాస్త బలంగా, క్లియర్‌గా వివరించి ఉంటే బాగుండేది అనిపిస్తుంది. క్లైమాక్స్ డీటెయిలింగ్‌లో కాస్త క్లారిటీ మిస్ అవ్వడం, రెగ్యులర్ కమర్షియల్ ఎలిమెంట్స్ ఆశించే వారికి ఈ సినిమా నచ్చకపోవచ్చు. వరుస కామెడీ సినిమాలతో కొంచెం గ్యాప్ తీసుకున్న శ్రీవిష్ణు, మళ్లీ తన స్ట్రాంగ్ జోన్ అయిన ‘కంటెంట్ ఓరియెంటెడ్’ సినిమాతో కంబ్యాక్ ఇచ్చాడు. ఎలాంటి డీవియేషన్స్ లేకుండా, ఆద్యంతం ఆసక్తికరమైన మైండ్ గేమ్‌తో సాగే ‘మృత్యుంజయ్’.. థ్రిల్లర్ జానర్‌ను ఇష్టపడే వారికి ఒక పర్ఫెక్ట్ వాచ్.

నటీనటులు: శ్రీవిష్ణు తన రెగ్యులర్ కామెడీ ఇమేజ్‌ను పక్కనపెట్టి ‘జై’ పాత్రలో చాలా సెటిల్డ్‌గా నటించాడు. ఒక సిన్సియర్ అండ్ సీరియస్ రోల్‌ను అతను క్యారీ చేసిన విధానం మెప్పిస్తుంది. ఏసీపీ సీత పాత్రలో రెబా మోనికా జాన్ నీట్‌గా సరిపోయింది. పోలీస్ ఆఫీసర్‌గా ఆమె బాడీ లాంగ్వేజ్ బాగుంది. బాల ఆదిత్య, సుదర్శన్ తమ పాత్రల పరిధి మేర చక్కగా నటించారు. మిగిలిన వాళ్ళు ఓకే.

టెక్నికల్ టీం: ఈ తరహా మర్డర్ మిస్టరీలకు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ప్రాణం పోస్తుంది. కాల భైరవ తన బీజీఎమ్‌తో ప్రతి సీన్‌లోనూ టెన్షన్ క్రియేట్ చేస్తూ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాడు. విద్యా సాగర్ చింత సినిమాటోగ్రఫీ మూడ్‌కి తగ్గట్టుగా డార్క్ అండ్ ఇంటెన్స్‌గా ఉంది. శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ షార్ప్‌గా ఉండటం వల్ల ఎక్కడా బోరింగ్ మూమెంట్స్ రావు. సందీప్ గుణ్ణం నిర్మాణ విలువలు కథకు తగ్గట్టుగా చాలా రిచ్‌గా ఉన్నాయి.

పంచ్ లైన్: ఓవరాల్ గా మృత్యుంజయ్.. డీసెంట్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్..!




## చైతూ ఇప్పటికి మెయిన్ గేమ్‌లోకి వచ్చాడా?



టాలీవుడ్‌లో హీరోలకు కొదవలేదు. ఇతర ఇండస్ట్రీలతో పోలిస్తే మన దగ్గర హీరోలు చాలా మందే ఉన్నారు. ఇందులో స్టార్స్ కుటుంబాల వారసులు కూడా ఎక్కువే. అయితే చాలా వరకు స్టార్స్ ఫ్యామిలీ వారసుల్లో కొంత మంది ఇప్పటి వరకు వారికున్న యాక్టింగ్ ప్రొటెన్షియాలిటీకి తగ్గ సక్సెస్‌లని, ఆ స్థాయి కథలని..క్యారెక్టర్లని ఇంత వరకు చేయలేకపోతున్నావారు ఇద్దరు ముగ్గరున్నారు. వారిలో ముందు వరుసలో నిలుస్తున్నహీరో అక్కినేని నాగచైతన్య. అక్కినేని నాగార్జున వారసుడిగా అరంగేట్రం చేసినా ఇంత వరకు తన సత్తాకు తగ్గ క్యారెక్టర్, సినిమా చేయలేకపోతున్నాడు. ూాశ్రీంశీ =ముం - శంకర్ ట్రెండ్ సెట్టర్ మిస్సయాడట! ూాంజవతీఅంవఎవత్ అలాంటి కథల్ని ఎంచుకుని రేస్‌లో ముందుకు రాలేకపోతున్నాడు అనే భావన అక్కినేని అభిమానుల్లో గత కొంత కాలంగా వినిపిస్తూనే ఉంది. చైతూ ఫస్ట్ మూవీ -జోష్-. ఇందులో తను ప్రదర్శించిన నటన, చూపించిన హావభావాలు, ప్రదర్శించిన యాటిట్యూడ్ మరే సినిమాలో చూపించలేదు. ఫస్ట్ మూవీలోనే అనుభవం ఉన్న ఆర్టిస్ట్‌లా అన్ని వేరియేషన్స్ చూపించిన నాగచైతన్యలో మంచి నటుడు ఉన్నాడని ఫస్ట్ మూవీతో అందరికి అర్థమైంది. కానీ తనకు తగ్గ కథలని ఇప్పటి వరకు చేయలేదు నాగాచైతన్య. ప్రీమియర్ సక్సెస్.. శ్రీవిష్ణు ‘మృత్యుంజయ్’ టీమ్ ఏమందంటే? నటుడిగా, హీరోగా అతనికున్న ప్రొటెన్షియలిటీకి తగ్గ సినిమా చేస్తే చూడాలని గత కొన్నేళ్లుగా అక్కినేని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అది ఇప్పటికి నెరవేరబోతున్నట్టుగా తెలుస్తోంది. నాగచైతన్య నటిస్తున్న తాజా మూవీ -వృశకర్మ-. చైతూ నటిస్తున్న 24వ సినిమా ఇది. మీనాక్షీ చౌదరి కథానియికగా నటిస్తోంది. ఇదొక మిస్టికల్ యాక్షన్ థ్రిల్లర్. -విరూపాక్ష- ఫేమ్ కార్తిక్ దండు దర్శకుడు. ట్రెజర్ హంటర్‌గా నాగచైతన్య నటిస్తున్నాడు. ఈ మూవీ బడ్జెట్ రూ.120 కోట్లు. చైతూ కెరీర్‌లో ఈ స్థాయి భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఫస్ట్ మూవీ ఇది. ూాశ్రీంశీ =ముం - 8 వారాల ఓటీటీ విండో చిన్న నిర్మాతలకు వరమా? శాపమా? తాజాగా ఈ మూవీ గ్లింప్స్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు. గత చిత్రాలకు భిన్నంగా చైతూ ఇందులో కనిపిస్తున్నాడు. కంటెంట్, క్యారెక్టర్ చాలా ఇంటెన్సిటీతో పవర్ ఫుల్‌గా సాగుతుదని తెలుస్తోంది. తన కెరీర్‌ని మలుపు తిప్పే సినిమా ఇదని బాహాటంగానే చెబుతున్నాడు. ఈ మూవ్‌మెంట్ కోసం ఎదురు చూస్తున్నా.. నా కెరీర్‌లోనే ఇదొక బెస్ట్ మూవీ అవుతుందని గట్ ఫీలింగ్‌తో చెబుతుండగం గమనార్హం. కంటెంట్ సినిమాలు.. బాక్సాఫీస్ ఫేట్ మారుస్తాయా? గతంలో దేవ కట్టతో చేసిన -ఆటోనగర్ సూర్య- సినిమాతో నాగచైతన్య స్టార్ లీగ్‌లోకి ఎంటరవుతాడని అంతా భావించారు. దానికి సంబంధించిన డైలాగ్ టీజర్, ట్రైలర్ సినిమాపై అంచనాల్ని పెంచేయడంతో అభిమానులు కూడా ఖుషీ అయ్యారు. కంటెంట్ మిస్‌ఫైర్ కావడం, రిలీజ్ డిలే కావడంతో ఆశించిన స్థాయి విజయాన్ని సొంతం చేసుకోలేకపోయింది. మళ్లీ ఇన్నాళ్లకు -వృశకర్మ-తో అక్కినేని అభిమానులు ఎదురుచూస్తున్న కమర్షియల్ బ్లాక్ బస్టర్ చైతూకు రాబోతోందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. చైతూ కూడా చాలా స్ట్రాంగ్‌గా చెబుతున్నాడు. ఈ సారి ఫ్యాన్స్ ఎదురు చూస్తున్న కమర్షియల్ సక్సెస్ కొట్టేస్తామని..అంతా ఆశిస్తున్నట్టే -వృశకర్మ- బ్లాక్‌బస్టర్ హిట్ అయితే చైతూ కెరీర్ మరో మలుపు తిరగడం ఖాయం.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com